ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 47 పేజీలు: 10+4 వెల: 6.50


ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మరో రెండు సమన్లు జారీ 3లో

నేను గెలవకపోతే అమెరికాలో రక్తపాతమే: ట్రంప్ 5లో



ఆదివారం హైదరాబాద్‌లో మీట్‌ది ప్రెస్‌లో సిఎం రేవంత్ 7లో

## అధికారం పోవడమే కెసిఆర్‌కు పెద్దశిక్ష

కాళేశ్వరంపై నిపుణుల సలహా మేరకే చర్యలు ఉంటాయి

ఆర్ఎస్ ప్రవీణ్‌కు టిఎస్‌పిఎస్సీ చైర్మన్ పోస్ట్ ఆఫర్ ఇచ్చా

కెసిఆర్ నయా నిజాం అయితే, ఖాసిం రిజ్వీ ప్రభాకర్‌రావు

మీట్ ది ప్రెస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# నా రాజకీయం చూపిస్తా

ప్రభుత్వాన్ని పడగొడతామంటే చూస్తూ ఊరుకుంటామా?

కెసిఆర్ నాటిన గంజాయి మొక్కల్ని పీకిపారేస్తా

గుట్టలు, లేఔట్లకు రైతు భరోసా రాదు

'తన్నీరు' ఇంటిపేరుంటే పన్నీరు కాదు..

పదవుల పంపకంలో సామాజిక న్యాయం

'మీట్ ది ప్రెస్'లో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి17:** తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఫిరాయింపులకు పాల్పడలేదని, రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగిందని, ఇక నుంచి పార్టీ అధ్యక్షుడిగా తన పని ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బిజెపి,బిఆర్ఎస్‌లు పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతాం అంటే చూస్తూ ఊరుకోవాలా? ఈ రోజు నుంచి నా రాజకీయం చూపిస్తా ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది మిడియా కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని బిఆర్ఎస్,బిజెపి నేతలు పదే పదే అంటున్నారని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల ప్రభుత్వాన్ని పడగొడుతుంటే చూస్తూ ఊరుకుంటామా? అని సిఎం హెచ్చరించారు. కుక్కకాటుకు చెప్పు దెబ్బ అని పెద్దలు చెప్పారని, కొట్టకుండా ఊరుకుంటామా? అని వ్యాఖ్యానించారు. ఈ >>7



ఆదివారం చిలకలూరిపేటలో జరిగిన 'ప్రజాగళం' బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్

# టార్గెట్ @400

## వికసిత్ భారత్ ఎన్డీఏ లక్ష్యం

ఏపిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిదే విజయం

డబుల్ ఇంజిన్‌తోనే అభివృద్ధి

చిలకలూరిపేట 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీఏ కూటమి లక్ష్యం వికసిత్ భారత్ అని, అభివృద్ధి చెందిన భారత్‌లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆ లక్ష్యంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు.. డబుల్ ఇంజిన్‌తో రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపించుకుందామని మోడీ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామంలో జరిగిన టిడిపి, బిజెపి, జనసేన ఉమనమడి చారిత్రాత్మక 'ప్రజాగళం' బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. హాజరైన అశేష ప్రజానీకం >>2

# అక్రమాస్తులు ఎక్కడ దాచారు?



ఆధారాలు చూపి వివరణ అడిగిన ఇడి అధికారులు

ఆప్‌కు ఇచ్చిన రూ.100 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్న

విచారణ అంతా విడియో చిత్రీకరణ

తరువాత కెటిఆర్, హరీష్ రావు, న్యాయవాదులతో ములాఖత్

నేడు కవిత భర్త సుప్రీంలో కంటెంప్ట్ పిటిషన్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మొదటి రోజు కస్టడీలో భాగంగా ఆదివారం ఆరు గంటలకు పైగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా కవితపై ఈడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించగా వీటికి ఆమె సరైన సమాధానాలు ఇవ్వలేక పోయారని తెలిసింది. లిక్కర్ స్కాంలో భాగంగా ఆప్ నేతలకు అందించిన వంద కోట్ల రూపాయలు ఎలా వచ్చాయి...? వీటిని ఎవరు స మకూర్చారు? తదితర అంశాలపై ఈడీ అధికారులు ఎక్కువగా దృష్టి సారించినట్లు సమాచారం. దీంతో పాటు లిక్కర్ స్కాం అనంతరం కవిత కొనుగోలు చేసిన ఆస్తు లకు సంబంధించిన పత్రాలను చూపుతూ వీటిని ఎలా కొనుగోలు చేశారని ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. విచారణ అంతీ వీడియో చిత్రీకరించిన అధికారులు దీనితరువాత సాయంత్రం 6గంటల సమయంలో కవితకు కుటుంబ సభ్యులు, న్యాయవాదులతో ములాఖత్‌కు అవకాశం ఇచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో శుక్రవారం నాడు అరెస్టయిన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల మేరకు ఈడీ అధికారులు ఆదివారం నాడు కస్టడీలోకి తీసుకుని విచారించారు. కవితను వారం రోజుల పాటు కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు శనివారం అనుమతించడం తెలిసిందే. విచారణ సందర్భంగా అంతా చట్టప్రకారం జరగాలని ఆదేశించడం విదితమే. కోర్టు ఆదేశాల ప్రకారం ఈడీ అధికారులు పలు బృందాలుగా ఏర్పడి తమ కస్డడీలో వున్న కవితను ఆరు గంటలకు పైగా ప్రశ్నించినట్లు తెలిసింది. మొదటిరోజు విచారణలో ఆప్ నేతలకు లిక్కర్ స్కాంలో >>2


## కాంగ్రెస్‌లోకి దానం, రంజిత్

గేట్లు ఓపెన్ చేశాం: సిఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 17,ప్రభాతవార్త:** "ఇవ్వాళ పొద్దున్నే గేట్లు ఓపెన్ చేశాం ఇక బిఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నట్లుగానే బిఆర్ఎస్‌లో పరిణామాలు చోటుల చేసుకుంటున్నాయి. ఇలా గేట్లు ఎత్తారో లేదో బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షి సమక్షంలో చేవెళ్ళ >>2



ఆదివారం కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్




## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

5 నిమిషాలు గ్రేస్ టైమ్

2676 పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వార్షిక పరీక్షలకు నిమిషం నిబంధన అమలు చేయడం లేదని, 5 నిమిషాల పాటు గ్రేస్ పిరియడ్‌ను అనుమతిస్తున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ఇప్పటికే తెలిపారు. 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యేపరీక్షలు ఏప్రిల్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. పరీక్షలకు 5,08,385 మంది ఫీజు చెల్లించారు.వారిలో 2,57,952 మంది బాలురు ఉండగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్‌కోర్సు పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఫిజికల్‌సైన్స్ పరీక్షను ఒక రోజు.. మరో రోజు బయలాజికల్ >>2



కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన ఆరూరి రమేష్

## దక్షిణ భారత్‌లో బిజెపికి అనూహ్య ఫలితాలు

ప్రధాని మోడీకి పెరుగుతున్న మద్దతు: కిషన్‌రెడ్డి

ఆరూరి రమేష్ బిజెపిలో చేరిక

**హైదరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని అన్ని రంగాలలో ముందకు తీసుకెళ్లున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన ప్రజల నుంచి అద్భుతమైన స్పందన, ఆదరణ లభిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మోడి పాలనపట్ల అభిమానంతోనే వేలాది మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారన్నారు. ఆదివారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మోడి పాలనకు ఆదరణ పెరుగుతుందన్నారు. వచ్చే సార్వత్రికెన్నికలలో బిజెపి సొంతంగా 370 సీట్లు, ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలతో కలిసి 400లకుపైగా సీట్లు గెలుచుకునే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అనూహ్య ఫలితాలు రాబోతున్నాయన్నారు. తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ పని అయిపోయిందని, పది సంవత్సరాలలో అవినీతి అక్రమాలకు పాల్పడటంతో పాటు నిరంకుశ, నియంతృత్వ పాలనతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కల్వకుంట్ల కుటుంబ రాజకీయాలను ప్రజలు ద్వేషించారన్నారు. కెసిఆర్ కవితను మనిలాండరింగ్ కేసులో అధికారులు అరెస్టు చేయడం, పూడిగా ఈడి దర్యాప్తులో లభించిన ఆధారాలు, ఆమె దగ్గర, ఆమెతో పాటు కలిసి పనిచేస్తున్న వారు ఇచ్చిన వాంగ్మూలాల కారణంగానే కోర్టులో హాజరు పరిచారన్నారు. బిజెపికి, ఈడికి సంబంధం లేదని, తప్పు చేసింది ఎంతటివారైనా, న్యాయబద్దంగా, చట్టబంద్దంగా చర్యలు ఉంటాయన్నారు. చివరకు బిజెపి కార్యకర్తలు తప్పు చేసినా వదిలిపెట్టబోమన్నారు. అడ్డగోలుగా ప్రజాధనాన్ని దోచుకోవడం, >>2

## సిక్కిం, అరుణాచల్‌లో జూన్ 2నే ఓట్ల లెక్కింపు 5లో





ఆదివారం చిలకలూరిపేటలో జరిగిన 'ప్రజాగళం' బహిరంగ సభ వేదికపై ప్రధాని మోడీ, చంద్రబాబు, పురందేశ్వరి. సభకు హాజరైన అశేష ప్రజానీకం

# టార్గెట్ @400

>> సుదీర్ఘంగా ఆయన మాట్లాడారు.. తెలుగు ప్రజలందరికీ నమస్కారం అని చెబుతూ, మీ అభిమానానికి కృతజ్ఞుడిని అని అన్నారు. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని, వెను వెంటనే ఎపికి రావటం సంతోషంగా ఉందని అన్నారు. కోటప్పకొండ వద్ద బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తున్నట్లు భావిస్తున్నానని అనానరు. ఈ ముగ్గురి ఆశీర్వాదం మనకే లభించి మనం అధికారంలోకి రావాలి అని అన్నారు. దృఢమైన నిర్ణయాలు తీసుకునేందుకు దైవబలం ఉండబోతోందని అన్నారు. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయని మోడీ తెలిపారు.. ఈ ఫలితాల్లో ఎన్డీఏ కూటమి 400కిపైగా సీట్లు సాధించుకోవాలని అన్నారు. అభివృద్ధి చెందే భారత్ సాకారం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి బాటలో ఎపిని నడిపించుకుందామని అన్నారు. మీరంతా నడుం బిగించి ఎన్డీఏకి 400 సీట్లు వచ్చేలా చూడాలని అన్నారు.. ప్రాంతీయ భావాలతో పాటు జాతీయ భావాలతో ఎన్డీఏ నడుచుకుంటుందని మోడీ వ్యాఖ్యానించారు.. ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్‌కు చేసిన కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి లక్ష్యం వికసిత భారత్ అని, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని అన్నారు.. ఆ లక్ష్యంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్‌ను కూడా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.. డబుల్ ఇంజిన్‌తో రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపించుకుందామని అన్నారు.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని ప్రజలందరికీ సేవ అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.. ప్రతి పేదవాని గురించి ఆలోచించే ప్రభుత్వం మాది అని అన్నారు. ఎన్డీఏ కూటమిలోని ప్రతి భాగస్వామిని కలుపుకుని ముందుకు వెళ్లామని అన్నారు.

ఒక్కసారి మనం తిరిగి చూసుకుంటే.. భవ్యమైన శ్రీరాముడి మందిరం నిర్మించుకున్నామని మోడీ తెలిపారు. మన కళ్ల ముందు సాక్షాత్కరించేది నందమూరి తారక రామారావు అని శ్రీరాముడిగా, శ్రీకృష్ణుడిగా నటించటం కాదు జీవించారని అన్నారు. తారక రామారావు ఆయన జీవితాన్ని పేదల కోసం, రైతుబిడ్డల కోసం చేసిన పోరాటాన్ని, వారికి అందించిన సేవను గుర్తుచేసుకోవాలని అన్నారు.

**ఎపి ప్రజలు రెండు సంకల్పాలను తీసుకున్నారని భావిస్తున్నా**

ఆంధ్రప్రదేశ్ ప్రజలు రెండు సంకల్పాలు తీసుకున్నారని భావిస్తున్నానని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం గురించి, రెండోది రాష్ట్రంలో అవినీతితో కూరుకున్న ప్రభుత్వాన్ని పెకిలించి తీసి వేయటానికి నిర్ణయించుకున్నట్లు అర్థమవుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే ఎన్డీఏ కూటమిని ఓటు వేయాలని కోరుతున్నానని ప్రధాని విజ్ఞప్తి చేశారు..

ఆంధ్రప్రదేశ్ ప్రజలు మీరు గమనించాల్సిన మరో విషయం ఏంటంటే.. కాంగ్రెస్, వైసిపి రెండు పార్టీలు కాదని, ఒకే వరలో ఉన్న పార్టీలు అని అనానరు. ఒకే కుటుంబం నుండే వచ్చిన వారు నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డిపై ఉన్న కోపాన్ని కాంగ్రెస్ వైపు మళ్లించటానికి చూస్తున్నారని ప్రధాని అన్నారు. కార్యకర్తలు, ప్రజలకు ఒకటే విన్నపం అని అంటూ.. మన ఓటు ఎన్డీఏకు వేసినపుడే అభివృద్ధి జరుగుతుందని, రాబోయే ఐదేళ్ల కాలం మనకుఎంతో కీలకం అని అన్నారు. ఎన్డీఏకుఓటు వేస్తే, ఇక్కడ అభ్యర్థికి పునాదులు వేసుకుంటామని అన్నారు. పేదల సంక్షేమాన్ని పునరుద్ధరించుకుంటామని అన్నారు.. రాష్ట్రంలోని యువత, మహిళలకు మరిన్ని అవకాశాలకు పునాదులు వేసుకుంటున్నాము. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పునాదులు వేసుకున్నట్లే.. పోర్టులు, నీలి విప్లవానికి పునాది వేసుకున్నట్లే , డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం, దేశం అభివృద్ధిచెందుతుందని అన్నారు. మీ ఓటు అభివృద్ధికి పడాలే తప్ప, అరాచకానికి కాదని అన్నారు.. పండుగ రూపంలో ఎన్నికలను ఎదుర్కొనబోతున్నామని, సెల్‌ఫోన్లు ఉన్నవారంతా ఫాష్‌లైట్లు వెలిగించి, ప్రజాస్వామ్యంలో వెలుగులు నింపేందుకు సంఘీభావం తెలపండి అని మోడీ పేర్కొన్నారు. ఈ రోజు నింపే వెలుగులు రాష్ట్రాభివృద్ధి, దేశ పురోభివృద్ధికి దారులు చూసేలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాని ప్రధాని మోడీ ప్రసంగించారు.

## ధర్మానిదే విజయం.. 'పొత్తు'దే గెలుపు

**నేను దేవదత్తం పూరించా.. ప్రధాని మోడీది పాంచజన్యం**

**'ప్రజాగళం' సభలో జనసేనాని పవన్‌కళ్యాణ్**

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగారంతో కట్టిన లంక, వజ్ర వైఢూర్యాలతో నిర్మించిన పుష్పక విమానం.. ధీరులు, శూరులు , మంది మార్బలంతో రెచ్చిపోయిన రావణాసురుడిని నారవస్త్రాలు ధరించిన శ్రీరాముడు నేలమీద నిలబడి బాణంతో సంహరించాడని, డబ్బు మదంతో అడ్డు అదుపులేకుండా ప్రవర్తిస్తూ, రాష్ట్రాన్ని రావణకాష్టంచేసిన ఈ చిలికవేలంత రావణాసురుడిని గద్దె దింపటం ఒక లెక్కా? అని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. ఎన్నికల కురుక్షేత్రానికి రంగం సిద్ధమైందని, అర్జునుడి స్థానంలో నేను నా దేవదత్తాన్ని పూరించానని, శ్రీకృష్ణుడు స్థానంలోనున్నట్లుగా ప్రధానిమోడీ పాంచజన్యం పూరిస్తారని పవన్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మానిదే విజయమని, పొత్తుదే గెలుపు, కూటమిదే పీఠం అని అన్నారు. ఆదివారం ప్రజాగళంపేరిట టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు ఉమ్మడిగా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భారీ బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. ప్రధాని మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్రబిజెపి అధ్యక్షురాలుపురందేశ్వరి పాల్గొన్నారు.

## ఎపి పునర్నిర్మాణానికే 3 పార్టీల పొత్తు

**ఎన్డీఏ అజెండా సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ: 'ప్రజాగళం' సభలో టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ ప్రగతివాది అని, మోడీకి 5కోట్ల తెలుగు ప్రజల తరఫున మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివారం సాయంత్రంచిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు అశేష ప్రజానీకం నుద్దేశించి మాట్లాడారు.. నేటి ఈ ప్రజాగళం సభ రాష్ట్ర పునర్నిర్మాణ భరోసా సభ అని అన్నారు. మీ అందరి ఉత్సాహం చూస్తే,.. అది నిరూపితం అయ్యిందన్నారు. పేదల ఆశలు, ఆకాంక్షలకనుగుణంగా చేసే సభ అన్నారు. ఐదేళ్లలో విధ్వంసం, అహంకారం, అవినీతి పాలనతో ప్రజలు జీవితాలు నాశం అయ్యాయని అన్నారు. అందుకే ప్రజల గుండె చప్పుడు బలంగా విన్పించటానికి మూడు పార్టీలు కలిశాయని అన్నారు.రేపు జరిగే ఎన్నికల్లో మీరు ఇచ్చేతీర్పే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు.. మీ జీవితాలు తీర్చిదిద్దే బాధ్యత మాది అని అన్నారు. మీ మద్దతు, ఆశీస్సులు మాకు ఇవ్వాలని కోరుకుంటున్నానని చంద్రబాబు అన్నారు. మూడు పార్టీల జెండాలువేరు కావచ్చు. మా అజెండా ఒక్కటే అని అన్నారు. అదే సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అని అన్నారు. ప్రజల కోసం కలిసిన పవన్‌ను అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. మన ప్రధాని మోడీ ఓ వ్యక్తి కాదని, భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న ఒక శక్తి అని అభివర్ణించారు. మోడీ అంటే సంక్షేమం, మోడీ అంటే అభివృద్ధి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# అక్రమాస్తులు ఎక్కడ దాచారు?

>> భాగంగా అందించిన వంద కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయి...? వీటి ని ఎవరు సమకూర్చారు...? అనంతరం ఈ డబ్బులను ఢిల్లీకి హవాలా రూపంలో ఎలా తరలించారు...? అక్కడ ఎవరికి ఎలా అందించారు...? ఇందులో ఆప్ నేతల్లో ఎవరికి ఎంతమేర అందాయి...? అనే వివరాలను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఇదే విషయమై ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పా టు ఆయన తనయుడు మాగుంట రాఘవ రెడ్డి, ఆప్ నేతలు, ఇతర నిందితులు అందించిన వాంగ్మూల వివరాలను కవిత ముందు వుంచి ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. లిక్కర్ స్కాం జరిగిన తరువాత కవిత సంపాదించిన 192 కోట్ల రూపాయల ఆస్తుల వివరాలను ఆమె ముందు వుంచి వీటిపై వివరాలు తెలపాలని కోరినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో మీ వాటాగా ఎంత సొమ్ము అందింది...? ఈ డబ్బులను ఎక్కడ దాచారు...? ఎందులో అయినా పెట్టుబడులుగా పెట్టి వుంటే వాటి వివ రాలు ఏమిటని కూడా ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఆప్ నేతలను ఎప్పటి నుంచి పరిచయం వుంది...? లిక్కర్ బిజినెస్‌లో ఎలా దిగారు...? ఈ ఆలోచన ఎలా వచ్చింది...? దీని వెనుక వున్న వారు ఎవరు...? ఇంతకు ముందు ఏమైనా లిక్కర్ వ్యాపారం చేశారా...? చేసే వుంటే ఎక్కడ చేశారు...? ఎవరితో కలి సి చేశారు...? ఎంతమేర సంపాదించారు...? లావాదేవీల వివరాలు ఏమిటీ...? అని కూడా ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా ఈడీ అధికారుల ప్రశ్నల కు కవిత సరైన సమాధానాలు చెప్పలేక పోయినట్లు తెలిసింది. కొన్నింటికి కొంతమేర సమాధానాలు చెప్పి చాలావాటికి మౌనం వహించినట్లు సమాచారం. ఇదిలావుండగా ఈడీ విచారణ తరువాత కవితకు కుటుంబ సభ్యులు, న్యాయవాదులతో ములాఖత్‌కు ఈడీ అధికారులు అవకాశం ఇచ్చారు. ములాఖత్‌లో భాగంగా కవిత భర్త అనిల్‌కుమార్, కెటిఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. గంట పాటు ఈ ములాఖత్ జరిగింది. ఈ సందర్భంగా కెటిఆర్, హరీష్ రావు, న్యాయవాదులతో కవిత విచారణకు సంబంధించిన వివరాలను చెప్పినట్లు సమాచారం. కాగా కవితను ఈడీ అరెస్టు చేయడంపై ఆమె భర్త అనిల్‌కుమార్ సోమవారం నాడు సుప్రీం కోర్టులో కంటెంప్ట్ పిటీషన్ దాఖలు చేయనున్నారు. తన భార్య దాఖలు చేసిన పిటీషన్‌పై ఓవైపు సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతుండగానే ఈడీ అధికారులు ఎ లా అరెస్టు చేస్తారని ఆయన తన పిటిషన్‌లో కోరనున్నట్లు సమాచారం. మరోవైపు ఈడీ అధికారుల తాఖీదుల నేపథ్యంలో కవిత భర్త అనిల్‌కుమార్‌తో పాటు పిఆర్‌ఓ రాజేష్ మరో ముగ్గురు అసిస్టంట్లు సోమవారం నాడు ఢిల్లీలో ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి వుంది. వీరు విచారణకు హాజరయ్యేది...? లేనిది..? ఇంకా తెలియరాలేదు.

# కాంగ్రెస్‌లోకి దానం, రంజిత్

>> ఎంపి రంజిత్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. దానం నాగేందర్‌కు కాంగ్రెస్ ఎంపి టికెట్ ఖరారు చేసింది. బిఆర్‌ఎస్‌ను ఖాళీచేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా ఆదివారం గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్, రంజిత్‌రెడ్డిలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం కూడా దానం నాగేందర్ తాను పార్టీ మారుతున్నట్లు జరుగతున్న ప్రచారంను ఖండిస్తూ అత్యంత గోప్యతను ప్రదర్శించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. నాగేందర్ రాకతో ఆ లోటు తీరింది. చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరే గంటముందు బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు రాజీనామా లేఖను పంపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నాను ఇప్పటి వరకు తనకు మద్దతుగా నిలిచిన వారందరికి కృతజ్ఞతలు ఇన్ని రోజులు చేవెళ్ళ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కెసిఆర్, కెటిఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని లేఖలో పేర్కొన్నారు. తన రాజీనామాను అమోదించాల్సిందిగా ఆయన కోరారు. రంజిత్‌రెడ్డికి చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసినట్లు సమాచారం.పట్నం సునితా మహేందర్‌రెడ్డిని చేవెళ్ళనుంచి కాకుండా మల్కాజిగిరి నుంచి బరిలో నిలిపే అవకాశం ఉంది. కాంగ్రెస్ సిఈసి సమావేశంలో ఆయన పేరు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారంజరుగుతోంది. దానం నాగేందర్‌కు సికిందరాబాద్ ఎంపి టికెట్ ఖరారు చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఆరుసార్లు దానం ఎమ్మెల్యేగా గెలిచారు. మరోవైపు ఆదివారం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్యలు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇటీవలే కర్నాటకలో ఉపముఖ్యమంత్రిని డికె శివకుమార్‌తో మల్కాజిగిరి మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి సమావేశమైనారు. బిఆర్‌ఎస్ శ్రేణులులో ఆందోళన మొదలైంది.




ఆదివారం ముంబయిలో నిర్వహించిన 'న్యాయ్ సంకల్ప్ పాదయాత్ర'లో రాహుల్, ప్రియాంక తదితరులు

# దక్షిణ భారత్‌లో బిజెపికి అనూహ్య ఫలితాలు

>> సిగ్గులేకుండా మద్యం కుంభకోణంలో భాగస్వామి కావడం పట్ల పశ్చాత్తాపం పడాల్సిందిపోయి, బిజెపి మీద, మోడి మీద విమర్శలు చేయడం హాస్యాస్పదం అన్నారు. కోర్టు బోనులో తప్పు చేశామని ఒకప్పుకుని, న్యాయపరమైన చర్యలకు సహకరించాల్సింది పోయి ఏదో సాధించినట్లు మాట్లాడటాన్ని, సెల్‌ఫోన్లు ధ్వంసం చేసి, ఆధారాలు లేకుండా చేసేందుకు ప్రయత్నించిన కవిత తీరును చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు కవిత లిక్కర్ కుంభకోణంలో దూరారా?దీని వల్ల తెలంగాణ ప్రజలకు ఏమైనా లాభం జరిగిందా అంటూ ప్రశ్నించారు.

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తాను పర్యటిస్తున్నప్పుడు ఒక ఊళ్లో 16 బెల్టు దుకాణాల ఉన్న విషయం చూసి ఆశ్చర్యపోయానని, తెలంగాణలో బెల్టు షాపులను ప్రోత్సహించి, ప్రజల రక్తం తాగిన కల్వకుంట్ల కుటుంబసభ్యులు బాటలోనే ఇవాళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బిజెపి తీరును ఇప్పుడు కాంగ్రెస్ కూడా విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక అవినీతి కేసుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వందల కోట్ల రూపాయల నల్లధనంలో పట్టుబడిన విషయాన్ని మరిచారా అంటూ ప్రశ్నించారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.

తెలంగాణలో బిజెపికి 17 సీట్లు గెలిచే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. బిజెపికి రోజురోజుకు గ్రామాల్లోనూ బలోపేతం అవుతుందన్నారు. ఇది ప్రత్యర్థి పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందన్నారు. పార్టీలో చేరిన ఆరూరి రమేష్ మాట్లాడుతూ దేశ ప్రజల ప్రయోజనాలు, అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్న మోడి నాయకత్వం పట్ల ఆకర్షితుడినై బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, మాజీ మంత్రి విజయరామారావు, సీనియనేతలు ధర్మారావు, కొండేటి శ్రీధర్, జైపాల్, పొన్నాల శ్రీరామ్‌లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 18-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
నవమి రా 10:50 , ఆరుద్ర సా 6:10
వ,ఉ 07:09 -8:53,
దు:మ 12:48 - 01:36, 2) మ 3:13-4:01
శుభసమయం-లేదు,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**సాంకేతిక విద్య పై ఆసక్తి కలుగును.నూతన వ్యాపారం ప్రారంభించి విజయం సాధిస్తారు.

**వృషభ:**పనుల్లో పురోగతి సాధిస్తారు.ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:**గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.రాజకీయ పైరవీలు లభిస్తాయి. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కన్య:** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించుకుంటారు.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు.ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలు చేపడతారు. కోపతాపాలకు దూరం. ప్రయాణాలలో అసౌకర్యం.

**మకరం :**పనులలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**కుంభం:**దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం, ఆనందం కలిగిస్తుంది.కార్య జయం.

**మీనం** వ్యవహారాలలో విజయం సాధిస్తారు.ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు కలిసి వచ్చే కాలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేం, హైదరాబాద్



జగిత్యాలలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో ఎంపి అరవింద్

# నేడు జగిత్యాలలో ప్రధాని మోడీ బహిరంగ సభ

**భారీగా ఏర్పాట్లు: ఎంపి అరవింద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాలలో సోమవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు గీత విద్యాలయం ఆవరణలోని గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి ధర్మపురి అరవింద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల,పెద్దపల్లి, కరీంనగర్ పార్లమెంట్‌లను కలిపి జగిత్యాల వేదికగా ప్రధాని మోడీ విజయ సంకల్ప బహిరంగ సభ ఈనెల 18 సోమవారం ఉదయం 10 గంటలకు జరగనుందని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సభకు సుమారు 50 వేల మంది రానున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాయకులు జగిత్యాల జిల్లాకు రావడం జిల్లా ప్రజల అదృష్టమని సభకు ప్రజలు,బిజెపి నాయకులు,మోడీ అభిమానులుతరలివచ్చి,విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఎంపి అరవింద్ వెంట జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పార్లమెంట్ నియోజకవర్గం తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

>> సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. విద్యార్థులకి సంబంధించిన మీడియం, సబ్జెక్టు కోడ్స్‌లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. పరీక్షలను పర్యవేక్షించడానికి పాఠశాల విద్య కమిషనరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి 040-23230942 ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:17/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 471513
2nd Prize Rs.7000/- 32398
3rd Prize Rs.3500/-
17005 29053 33735 37099 42669
53363 79143 86922 94738 99687
4th Prize Rs.200/-
0859 1001 1139 1368 3339 3997 4998
5005 7454 7694
5th Prize Rs.100/-
2622 3847 3985 4815 5016 7200 7798
8671 9278 9769
6th Prize Rs.50/-
0083 1834 3303 4594 6126 7562 9261
0215 1930 3438 4726 6348 7584 9347
0237 1968 3489 4742 6504 7619 9454
0248 2063 3709 5035 6515 7624 9499
0320 2379 3728 5228 6556 7698 9530
0382 2528 3731 5321 6652 7872 9549
0398 2570 3741 5360 6658 8123 9553
0578 2902 3887 5446 6829 8235 9802
0580 3027 3898 5447 6857 8320 9947
1016 3043 4075 5481 6954 8537 9976
1163 3141 4125 5566 6970 8665
1325 3145 4155 5745 7086 8673
1363 3156 4220 5930 7131 8687
1396 3173 4264 6053 7406 9094
1757 3291 4534 6108 7545 9260

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 287409
2nd Prize Rs.7000/- 04908
3rd Prize Rs.3500/-
14901 21286 31102 33817 49242
54280 64615 65545 74916 96914
4th Prize Rs.200/-
1197 5444 5637 5710 5878 6021 6770
7073 8610 9928
5th Prize Rs.100/-
0101 0553 2563 2978 3052 6084 7012
7197 9515 9700
6th Prize Rs.50/-
0033 1959 3702 5079 6487 7667 9055
0055 1988 3766 5124 6488 7691 9147
0057 2390 3783 5209 6495 7708 9164
0217 2483 4030 5259 6766 7717 9186
0439 2508 4092 5274 6768 7830 9298
0647 2864 4141 5315 6843 7890 9318
0766 3050 4307 5467 6948 7912 9587
1003 3111 4343 5480 7015 7943 9627
1084 3123 4516 5524 7016 8060 9723
1280 3214 4527 5537 7094 8123 9937
1365 3273 4645 5697 7132 8284
1566 3329 4699 6045 7456 8304
1781 3491 4750 6143 7501 8582
1873 3541 4991 6218 7534 8620
1900 3633 5025 6467 7583 8858

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:17/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 758798
2nd Prize Rs.7000/- 38108
3rd Prize Rs.3500/-
04309 10400 26184 26353 27867
54716 55049 66876 76828 91270
4th Prize Rs.200/-
0235 1489 1747 3216 3654 7021 7120
7616 9261 9641
5th Prize Rs.100/-
0385 0505 1341 2041 2485 3561 5897
5947 8717 9778
6th Prize Rs.50/-
0145 1864 2999 4566 5891 7025 8891
0274 2167 3050 4674 5902 7195 8924
0311 2312 3073 4676 5941 7213 9238
0335 2361 3112 4844 6014 7367 9434
0642 2379 3167 4883 6046 7407 9461
0660 2390 3185 4908 6176 7421 9465
0671 2466 3259 5052 6187 7453 9511
0853 2470 3264 5098 6191 7588 9518
0897 2471 3311 5139 6292 7627 9769
0995 2653 3339 5334 6316 7908 9836
1004 2692 3356 5371 6317 8088
1069 2866 3628 5592 6356 8329
1167 2926 4018 5626 6439 8474
1416 2941 4102 5678 6630 8505
1740 2955 4565 5839 7013 8749

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 934176
2nd Prize Rs.7000/- 41547
3rd Prize Rs.3500/-
07683 10210 39197 46023 47344
50744 57126 76239 85283 99140
4th Prize Rs.200/-
3906 4138 4236 5708 6261 6444 6471
6783 8043 8795
5th Prize Rs.100/-
0393 2103 3046 5625 5685 6031 6092
6816 7522 7993
6th Prize Rs.50/-
0218 2046 2994 4317 6040 7393 8856
0347 2143 3076 4484 6107 7416 8899
0387 2262 3119 4582 6417 7715 8925
0583 2264 3202 4741 6466 7926 9250
0682 2273 3213 4786 6472 8023 9319
0858 2554 3232 4847 6675 8064 9480
0911 2560 3248 4901 6858 8395 9485
0924 2662 3338 4965 6871 8396 9802
0952 2690 3747 5072 6935 8492 9835
1030 2741 3849 5108 7069 8521 9905
1158 2801 4122 5463 7083 8528
1402 2865 4157 5681 7132 8546
1519 2906 4214 5691 7173 8548
1838 2907 4232 5744 7248 8621
1839 2986 4311 5857 7334 8813

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:17/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 317215
2nd Prize Rs.7000/- 76007
3rd Prize Rs.3500/-
22675 31825 50483 55133 58397
62334 68201 84842 91133 97528
4th Prize Rs.200/-
0133 0279 1259 3111 3461 3684 4209
4224 6107 6167
5th Prize Rs.100/-
0663 2084 3095 3192 4089 4802 5241
6088 6153 7005
6th Prize Rs.50/-
0060 2080 3892 5404 6459 7879 9395
0172 2209 3895 5413 6480 7978 9463
0285 2374 4050 5497 6623 8110 9516
0460 2440 4069 5548 6641 8118 9671
0525 2478 4277 5671 6697 8407 9681
0627 2522 4336 5698 6872 8514 9684
0772 2651 4662 5734 6931 8550 9697
1108 2677 4731 5743 6938 8587 9793
1330 2976 4790 5892 7100 8728 9795
1399 3223 4884 5907 7148 8778 9940
1696 3360 4899 6048 7437 8902
1799 3410 4919 6093 7536 8921
1862 3452 4965 6296 7639 8951
1928 3582 5049 6402 7641 9105
1937 3811 5379 6449 7684 9114

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 843397
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
08555 09470 44809 48207 53226
55458 61618 68694 75302 90585
4th Prize Rs.200/-
1217 2599 3277 3858 4069 6145 6256
7615 7864 9688
5th Prize Rs.100/-
0458 1117 2216 2899 3788 4691 5393
7390 8370 8772
6th Prize Rs.50/-
0119 2316 3505 4538 6221 7448 9237
0603 2396 3547 4854 6287 7979 9262
0629 2486 3632 4889 6389 8099 9409
0808 2487 3637 4950 6425 8125 9482
0840 2491 3696 4989 6532 8167 9559
1061 2570 3705 5034 6544 8252 9562
1138 2612 3785 5154 6720 8316 9816
1327 2834 3888 5237 7048 8518 9879
1411 2865 4219 5286 7139 8550 9940
1550 2986 4240 5416 7231 8637 9993
1691 3317 4295 5531 7253 8759
2057 3326 4306 5690 7298 8837
2058 3337 4391 5769 7306 8934
2181 3456 4468 5819 7325 8962
2195 3463 4481 6130 7446 9133

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:17/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 629204
2nd Prize Rs.7000/- 70224
3rd Prize Rs.3500/-
05399 07529 09735 21664 38949
39423 44552 57828 66098 86182
4th Prize Rs.200/-
0157 0350 2394 5022 5237 5706 7138
8471 8647 9050
5th Prize Rs.100/-
0055 1383 1422 2657 3407 4273 8587
8992 9315 9623
6th Prize Rs.50/-
0086 1398 3575 5032 6244 8058 9221
0548 1424 3590 5223 6368 8111 9294
0655 1620 3652 5319 6646 8209 9312
0726 1716 3670 5337 6862 8278 9443
0869 1879 3780 5358 6921 8333 9495
0897 1946 4059 5517 7163 8405 9838
0908 1959 4087 5579 7189 8573 9901
0950 2081 4157 5659 7240 8588 9910
0983 2363 4372 5732 7299 8596 9968
1005 3064 4443 5877 7644 8660 9983
1014 3069 4562 6005 7671 8685
1086 3212 4716 6039 7819 8699
1147 3235 4814 6040 7844 8901
1200 3340 4951 6043 7974 9095
1313 3363 4966 6119 7976 9103

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 192652
2nd Prize Rs.7000/- 84089
3rd Prize Rs.3500/-
39319 58286 59794 63366 66762
75989 81016 83624 98734 98923
4th Prize Rs.200/-
1211 2597 2717 3150 3883 5603 6249
6794 7005 9723
5th Prize Rs.100/-
1813 4340 5569 6157 7204 7286 8354
8975 8986 9668
6th Prize Rs.50/-
0047 1452 3191 4561 6527 8297 9650
0334 1478 3289 4662 6560 8404 9742
0343 1888 3549 4694 6590 8529 9797
0561 1890 3612 4768 6597 8549 9806
0563 2028 3645 4867 6626 8574 9810
0642 2115 3653 5023 7071 8590 9812
0675 2293 3757 5295 7193 8738 9834
0789 2410 3818 5546 7258 8882 9940
0954 2480 4056 6061 7392 8885 9947
1005 2564 4150 6063 7400 8924 9992
1065 2622 4273 6172 7651 8978
1111 2702 4325 6180 7758 9161
1153 2759 4332 6270 7877 9235
1361 2888 4483 6342 8063 9277
1387 3170 4555 6495 8285 9346

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:17/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 532161
2nd Prize Rs.7000/- 62500
3rd Prize Rs.3500/-
00308 00634 21867 34446 43448
57933 61515 67478 74821 80222
4th Prize Rs.200/-
0462 0628 2399 4881 6237 6455 7714
8992 9094 9438
5th Prize Rs.100/-
0438 0525 1958 4569 6925 7604 7624
8016 8179 9192
6th Prize Rs.50/-
0156 2110 3661 4922 6502 7862 9078
0489 2301 3955 4958 6537 7989 9083
0550 2324 3970 4963 6555 8041 9160
0559 2464 3995 5043 6889 8089 9336
0574 2527 3998 5115 6957 8121 9340
0693 2599 4034 5249 6999 8218 9377
0992 2689 4106 5285 7099 8351 9389
1129 2928 4238 5304 7213 8354 9501
1162 2989 4250 5420 7241 8363 9526
1439 3166 4296 5558 7263 8612 9858
1665 3364 4366 5811 7374 8734
1721 3543 4545 5943 7405 8845
1844 3547 4589 6308 7551 8859
1992 3570 4593 6424 7656 9005
2107 3625 4617 6487 7718 9031

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 838226
2nd Prize Rs.7000/- 52836
3rd Prize Rs.3500/-
01278 05567 13106 19989 26370
33550 34778 50723 62093 93916
4th Prize Rs.200/-
0451 0584 1567 3663 4300 5057 7678
7732 8135 9968
5th Prize Rs.100/-
0327 1598 2702 5341 5550 7024 7984
8817 8845 8903
6th Prize Rs.50/-
0331 1808 2866 4529 5951 7566 8950
0333 1868 2930 4562 6439 7832 8969
0348 1958 3059 4607 6486 7914 8984
0370 2265 3238 4645 6594 7961 9063
0414 2295 3240 4650 6723 7972 9131
0638 2430 3335 4709 6742 8028 9265
0662 2483 3354 4950 6833 8240 9423
0716 2488 3502 5112 7116 8326 9611
0757 2532 3828 5223 7188 8589 9740
0761 2554 3839 5251 7360 8652 9872
0818 2623 4094 5318 7375 8711
0872 2740 4125 5339 7442 8712
0978 2808 4192 5374 7455 8788
0995 2816 4195 5522 7521 8829
1706 2856 4356 5834 7542 8870

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:17/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 468890
2nd Prize Rs.7000/- 92480
3rd Prize Rs.3500/-
13564 24542 35197 35804 46920
57645 68679 79591 79887 81575
4th Prize Rs.200/-
1128 3563 3948 4362 5038 5109 8323
8584 9271 9828
5th Prize Rs.100/-
1676 3699 3747 4380 5082 6057 6305
6329 8764 9528
6th Prize Rs.50/-
0015 1508 2914 4310 5780 7526 8936
0016 1581 2933 4345 5921 7560 9059
0227 1652 2989 4359 5988 7607 9177
0363 1906 3019 4900 6026 7835 9373
0423 2071 3096 5030 6136 7838 9392
0477 2297 3142 5247 6318 7930 9401
0495 2339 3233 5249 6326 7932 9407
0860 2431 3422 5282 6509 8115 9413
0940 2485 3926 5351 6603 8356 9550
1096 2605 4017 5357 6758 8507 9723
1130 2641 4036 5496 7122 8569
1180 2645 4088 5516 7126 8683
1183 2701 4143 5530 7176 8721
1191 2842 4217 5591 7349 8740
1213 2900 4288 5625 7384 8920

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 256834
2nd Prize Rs.7000/- 78881
3rd Prize Rs.3500/-
12459 23264 34269 45436 45739
56214 67708 78604 89324 91400
4th Prize Rs.200/-
1110 1474 1834 3478 3732 3845 4374
6403 9068 9534
5th Prize Rs.100/-
0342 1500 1851 1860 2279 2326 3080
3192 5890 6275
6th Prize Rs.50/-
0130 1708 3614 5299 6416 7968 9113
0451 1803 3640 5393 6451 8030 9164
0547 1927 3720 5527 6599 8039 9255
0649 1994 3799 5601 6670 8279 9319
0763 2000 4355 5619 6700 8308 9399
0780 2443 4575 5659 6730 8369 9444
0818 2467 4591 5689 6828 8489 9623
0867 2496 4621 5714 6902 8490 9748
0968 2561 4774 5738 6968 8508 9797
1035 2611 4877 5802 7105 8598 9896
1081 3060 4907 5968 7319 8669
1410 3284 4917 6086 7477 8791
1588 3295 4983 6153 7546 8811
1617 3512 5136 6332 7726 8928
1707 3536 5196 6347 7817 8929

# ఢిల్లీలో తెలంగాణ భవన్ డిజైన్‌కు ముఖ్యమంత్రి కసరత్తు

**ఆర్థిక క్రమశిక్షణ పునఃస్థాపితానికి రేవంత్ కృషి**

**సంక్షేమం అభివృద్ధికి దారులు వేసిన వందరోజుల పాలన**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి**

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశరాజధాని ఢిల్లీలో నిర్మించతలపెట్టిన తెలంగాణభవన్ డిజైన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారని, ఇది తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్మించబోతున్నామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. ఆదివారం ఢిల్లీలో మల్లురవి మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని ఆయన ప్రకటించారు. సకల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని ఆయన అన్నారు. కేంద్రం ఇరు రాష్ట్రాల అదికారులు కూర్చుని ఏపి భవన్ విభజనను కొలిక్కి తెచ్చారని ఆయన అన్నారు. ఏపి భవన్ విభజనకి కేంద్రం అంగీకరించిందని తెలిపారు. ఆదివారం నాగు ఢిల్లీలో వేదికగా ఆయన మాట్లాడతూ తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలనకి ప్రాముఖ్యత ఉందని చెప్పారు. వంద రోజుల్లో సెక్యులర్ డెమక్రటిక్ పాలన పునరుద్దరిస్తామని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామి ఇచ్చామని తెలిపారు. గత పదేళ్ళుగా బిఆర్ఎస పాలనలో సెక్యులర్ డెమొక్రటిక్ పాలన లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సెక్యులర్ డెమొక్రటిక్ పాలన పునరుద్ధరణ చేశామని తెలిపారు. ప్రజలు ము ఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రిని మం త్రులను కలవడానికి ప్రజాభవన్ సచివాలయం తలుపులు తెరిచామని చెప్పారు. ఆర్థిక క్రమ శిక్షణ గాడిన పెట్టా మని అన్నారు. 100 రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం చేసిన పనులు చూసి దేశంలో కేంద్రంలో తెలంగాణ మోడల్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అయోమయంలో ఉందని లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో మాజీ మంత్రులు కెటిఆర్ హరీష్‌రావు ఏం మాట్లాడుతున్నారో తెలియడంలేదని అన్నారు. వందరోజుల్లో ఒక్క తప్పుకూడా చేయలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్‌కు లోక్‌సభ అభ్యర్థులు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గెలకూడదని బిజెపి కవితను అరెస్టు చేసి డ్రామా ఆడుతోందని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు ప్రజస్వామ్యపాలనపై ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు సచివాలంయలో ఆరు ఫ్లోర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని కేటాయించిన సమయంలో ప్రజలు కలవడానికి అనుమతి ఉందని అన్నారు. రోజుకు ముఖ్యమంత్రి పద్దెనిమిదిన్నర గంటలు పనిచేస్తున్నారరని మల్లు రవి పేర్కొన్నారు.

# ఇసి వెబ్‌సైట్‌లో మళ్లీ ఎన్నికల బాండ్ల తాజా వివరాలు!

**న్యూఢిల్లీ, మార్చి 17:** కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా రాజకీయ పార్టీలనుంచి ఎలక్టోరల్ బాండ్లపై వచ్చిన వివరాలను అప్‌డేట్‌చేసింది. ఇదే డేటాను సుప్రీంకోర్టుకు సీల్డ్‌కవర్‌లలో ఇచ్చింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు సిద్ధంచేసిన వివరాలుగా ఉన్నాయని అనుమానాలు వస్తున్నా యి. గత వారమే ఈసీ ఎలక్టోరల్ బాండ్ల వివరాలను బహిరంగపరిచింది. సుప్రీం కోర్టు

## అత్యధికంగా బిజెపికే.. రూ.6,986.5 కోట్లు!

రిజిస్ట్రీ ఇందుకు సంబంధించి మొత్తం కాపీలు, డిజిటల్ రికార్డు, పెన్‌డ్రైవ్‌తో ఉన్న సీల్డ్‌కవర్‌ను తిప్పిపంపించేసింది. దీనితో ఎన్నికల కమిషన్ మొత్తం డిజిటల్‌విధానంలో అందిన వివరాలన్నింటినీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. సుప్రీంకోర్టు బ్యాంకునుంచి వచ్చిన డేటానే తమకు పంపించిందని, వాటన్నింటినీ కూడా మళ్లీ మేం వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించింది. ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలు తేదీలు ప్రకటించిన తర్వాత ఈ డేటాను అప్‌లోడ్‌చేసింది. తాజాగా అప్‌లోడ్‌చేసిన వాటిలో ఎన్నికల బాండ్ల తేదీలు, ఎంతమొత్తం అన్న డినామినేషన్లు, బాండ్ల సంఖ్య, జారీచేసిన ఎస్‌బిఐ శాఖ, జమ అయిన తేదీ వంటివి ఉన్నాయి. అయితే బాండ్లకు ఉన్న యూనిక్ నంబర్లను మాత్రం ఇవ్వలేదు. టిఎంసి ఇందుకు సంబంధించి ఎస్‌బిఐ యూనిక్ నంబర్లను ఇవ్వాలని లేనిపక్షంలో పారదర్శకత ఏముంటుందని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించడంలేదని వాదించింది. బిజెపి ఇలాంటి విజ్ఞప్తి ఏదీ చేయలేదని, అందుకే కేవలం పొడిపొడిగా వివరాలు ఇచ్చిందని టిఎంసి వ్యాఖ్యానించింది. బిఎస్‌పి మాయావతి మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల ద్వారా తనకు ఎలాంటి విరాళాలు అందలేదని సిపిఎం, సిపిఐ పార్టీలు కూడా ఈ బాండ్లద్వారా తమకు ఎలాంటి విరాళాలు అందలేదని తెలిపాయి. తమిళనాడులోని డిఎంకె పార్టీకి 656.5 కోట్ల విరాళాలు అందాయి. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్స్ ఫ్యూచర్‌గేమింగ్‌సంస్థ 509 కోట్ల రూపాయలిచ్చింది. కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ ఎస్‌బిఐ విడుదలచేసిన సంక్షిప్త డేటాను ఈసీకి అందిస్తామని చెప్పింది. కాంగ్రెస్ గోవా యూనిట్ అయితే తమకు విఎం సలగోంకార్‌నుంచి 30 లక్షల విరాళం అందిందని, వాస్కోడిగామాలో ఉన్న ఈ కంపెనీనుంచి మాత్రమే అందిందని తెలిపింది. బిజెపి త్రిపుర యూనిట్, పశ్చిమబెంగాల్ ఎన్సీపీ యూనిట్‌లు తమకు ఎలాంటి బాండ్ల విరాళాలు రాలేదని చెప్పాయి. టిఆర్ఎస్ ఇపుడు బిఆర్ఎస్‌గా మారింది. 230.65 కోట్లు బాండ్ల రూపంలో వచ్చినట్లు డేటాలో ఉంది. కర్ణాటకలోని జనతాదళ్‌ఎస్ ఎంబసీ గ్రూప్ ఇన్ఫోసిస్, బయోకాన్ వంటి పార్టీలు తమకు విరాళాలిచ్చాయని తెలిపింది.




రాజకీయంగా పార్టీలకు ఇచ్చే విరాళాలకు ఎలక్టోరల్ బాండ్లు కీలకంగా మారాయి. ఎస్‌బిఐనుంచి కొనుగోలు చేసిన వాటితో పార్టీల పేర్లు గోప్యంగా ఉంచుతూ వీటిని పార్టీలు సొమ్ము చేసుకుం టున్నాయి. గత నెలలోనే సుప్రీంకోర్టు ఈ స్కీం రాజ్యాంగ వ్యతిరేకమని రద్దుచేసింది.
పార్టీలకు ఎవరు ఆర్థికంగా సాయంచేస్తున్నారనే వివరాలు తెలుసుకునే హక్కును హరించివేస్తున్నదని వాదించింది. బిజెపి మొత్తం ఎన్నికల బాండ్లలో 48శాతం బాండ్లు రాబట్టింది. కాంగ్రెస్ పార్టీ కేవలం 11శాతం మాత్రమే ఎన్నికలబాండ్లద్వారా విరాళాలు తీసుకుంది. 2018-2019 సంవత్సరాల్లో పార్టీలకు వచ్చిన విరాళాలన్ని కూడా ఎన్నికల బాండ్లద్వారానే సమకూరాయి. భారతీయ జనతాపార్టీకి అత్యధికంగా 6986.5 కోట్లు విరాళాలు వచ్చాయి. వీటిలో 2555 కోట్లు కేవలం 2019-20లోనే వచ్చాయి. టిఎంసికి 1397 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి 1334 కోట్లు, భారత రాష్ట్రసమితికి 1322 కోట్లు, బిజుజనతాదళ్ 944 కోట్లు, డిఎంకెకు 656 కోట్లు వచ్చాయి. డిఎంకె విరాళాల్లో లాటరీకింగ్ శాంటియాగో మార్టిన్ ఒక్కడే 509 కోట్లు ఇచ్చాడు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 442.8 కోట్లు, తెలుగుదేశం పార్టీకి 181.35 కోట్లు, సమాజ్‌వాది పార్టీకి 14.5 కోట్లు, అకాలిదళ్‌కు 7.26 కోట్లు, ఎఐఎడిఎంకెకు 6.05 కోట్లు, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 50 లక్షలరూపాయలు మాత్రమే బాండ్లరూపంలో విరాళాలు వచ్చాయని తాజా వివరాలను అప్‌లోడ్‌చేసింది.

# రాజ్యాంగాన్ని మార్చే సత్తా బిజెపికి లేదు!

## భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ముగింపు సభలో రాహుల్



**ముంబయి, మార్చి 17:** రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం బిజెపికి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత్‌ఝోడో న్యాయయాత్ర ముగింపు సందర్భంగా ముంబయిలోనిర్వహించిన భారీ బహిరంగసభలో ఆయనప్రసంగించారు. రాజ్యాంగసవరణ చేయాలంటే పార్లమెంటు ఉభయసభల్లో ఆపార్టీకి మూడోంతుల మెజార్టీ అవసరమని ఆపార్టీ ఎంపి అనంత్‌కుమార్ హెగ్గేచేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ బిజెపిపై ధ్వజమెత్తారు. సత్యం ప్రజలమద్దతు మనవైపే ఉన్నాయని, ప్రస్తుతం జరుగుతున్న పోరు బిజెపి, కాంగ్రెస్‌పార్టీలమధ్య కాదని, రెండు సిద్ధాంతాలమధ్య పోటీ అన్నారు. అధికారం మొత్తం ఒక్కచోటనే ఉండాలని వారు అనుకుంటే అధికార వికేంద్రీకరణ ఉండాలని మేం భావిస్తామని, రైతులు కార్మికులు నిరుద్యోగులకు జ్ఞానం ఉండదని కాషాయశ్రేణులు విశ్వసిస్తాయని, ఓ వ్యక్తి ఐఐటి డిగ్రీ పొందినంతమాత్రాన ఆతడు రైతుకంటే ఎక్కువ తెలివైనవాడనికాదన్నారు. ఎఐసిసి నాయకుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ మణిపూర్‌నుంచి 63 రోజులపాటు నిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఆదివారంముంబయిలో ముగిసింది. ముంబయిలోని శివాజీపార్క్‌లో నిర్వహించిన ముగింపు మహాసభకు విపక్ష కూటమి నాయకులు అందరూ హాజరుకావడంతో కూటమిలో ఉత్సాహం పెరిగింది. తేజస్వియాదవ్, ఎంకెస్టాలిన్, సోనియాగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గే, శరద్‌పవార్, ప్రియాంకగాంధీవాద్రా, ఉద్ధవ్‌థాకరే, మెహబూబా ముఫ్తీ వంటి సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఇండియా బ్లాక్ కూటమి ఎన్నికలుప్రకటించిన తర్వాత నిర్వహించిన అతిపెద్ద ర్యాలీ అనే చెప్పాలి. రాజ్యాంగాన్ని మార్చుకునేందుకే బిజెపి ఈసారి 500 లోక్‌సభ స్థానాలు గెలిచితీరుతామని చెపుతోందని జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. బిజెపిలోనినేతలు రాహుల్‌గాంధీపేరులో గాంధీని చూస్తే భయపడిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇదే సభలో ఆర్జేడి నాయకుడు తేజస్వియాదవ్‌మాట్లాడుతూ మా పోరాటం మోడీపైనో లేక అమిత్‌షాపైనో కాదని, విద్వేషపూరిత సిద్ధాంతాలపైనే అని అన్నారు. ముంబయినుంచే మహాత్మాగాంధీ క్విట్ ఇండియా పిలుపు ఇచ్చారని, ఇపుడు ఇండియా బ్లాక్ నాయకులు కూడా అదేపిలుపును ఇస్తున్నారని, బిజెపిని అధికారంనుంచి క్విట్‌చేయాలని పిలుపు ఇస్తున్నారన్నారు. ప్రజలు సమిష్టిగా పోరాడితే నియంతృత్వం అంతమవుతుందన్నారు.

# మాజీమంత్రి మల్లారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భేటీ

## మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు గులాబి నేతల చర్చలు?

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసం (క్యాంపుఆఫీస్)లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్సీలు, కీలక నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్.లక్ష్మారెడ్డి గెలుపు కోసం వారు చర్చించినట్లు సమాచారం. అయితే ఆదివారం నగరంలోని బోయినిపల్లిలోని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో వారు భేటి అయ్యారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ కీలక నాయకులు పాల్గొని చర్చించి నట్లు సమాచారం. ఇటీవల చర్చనీయాంశంగ మారిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసంలో గులాబి శ్రేణులు సమావేశం కావటం చర్చనీయాంశంగ మారింది. మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్.లక్ష్మారెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, దయానంద్‌రావు, కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ కీలక నాయకులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రచారం విషయంలో తీసుకోవాల్సిన వాటిపై చర్చించినట్లు సమాచారం. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు సమావేశం కావటం ప్రాధాన్యత చోటు చేసుకుంది. తెలంగాణలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సమీకరణల విషయంపై చర్చలు జరిగినట్లు సమాచారం. బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ సిఎం కెసిఆర్ సూచనల మేరకు మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని గులాబి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశం అయినట్లు తెలుస్తుంది.



మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసంలో సమావేశమైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఎంపి అభ్యర్థి దృశ్యం

# తెలంగాణలో అకాల వర్షాల ఆగమాగం

**పిడుగులు, ఉరుములు, వడగళ్ల వానలు**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**పలుచోట్ల నిలిచిపోయిన విద్యుత్**

**వివిధ జిల్లాల్లో దెబ్బతిన్న పంటలు, పశువులు మృతి**

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా అకాల వర్షాలు పడ్డాయి. కొన్ని చోట్ల ఈదురు గాలలు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్లు పడ్డాయి. మరికొన్ని చోట్ల పిడుగులు సైతం పడ్డాయి. అక్కడక్కడా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్ని చోట్ల ఆస్థి, యాసంగి పంటలు దెబ్బతిన్నాయి. పిడుగు పాటుకు తాడ్వాయి మండలంలో పలు పశువులు మృతి చెందాయి. ఆదివారం తెల్లవారు జాము నుండి కురిసిన అకాల వర్షాలతో పంటలు ఆగమాగం అయ్యాయి. వరి, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తోటలు వంటి పంటలు దెబ్బతిన్నాయి. అంతే కాకుండా పలు చోట్ల ఆస్థి నష్టం సంభవించింది. దీంతో పలువురు రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. రాష్ట్రంలోని సిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో అర్థరాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. సిరిసిల్ల జిల్లాలో కురిసిన వర్షంతో చేతికందివచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. కోత దశలో ఉన్న వరి పొలాలకు వడగండ్ల వానతో నష్టం జరిగింది. ఈ అకాల వర్షానికి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట్‌లో కోతకు వచ్చిన వరి చేలు నేల వాలడంతో ధాన్యం నీటి పాలైంది. జిల్లాలోని గంభీరావుపేట్ మండలంలో ఉరుములతో కూడిన జోరు వాన పడింది. అక్కడక్కడా వడగళ్లు పడ్డాయి. పొట్ట దశలో ఉండి మరో పక్షం రోజుల్లో చేతికి అందివచ్చే వరి పంట వాన పాలయింది. వడగళ్లతో మామిడి కాయలు దెబ్బతిన్నాయి. అలాగే మెదక్‌లో కురిసిన భారీ వర్షానికి రాకపోకలు స్థంభించాయి. లోతట్టు ప్రాంతాలు జమయం అయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు పలు ఏరియాలోలన విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురు గాలులకు చెట్లు పడిపోయాయి. జిల్లాలో కూడా అకాల వర్షాలు, వడగండ్లతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. జిల్లాల్లోని పలు చోట్ల భారీగా కురిసిన వర్షానికి ప్రధానంగా వరి చేలు, మొక్కజొన్న, కూరగాయల తోటలు దెబ్బతిని రైతాంగానికి నష్టాన్ని మిగిల్చాయి. ఈ భారీ వర్షానికి పలు చోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్లు సైతం దెబ్బతిన్నాయి. తాడ్వాయి మండలంలోని బ్రహ్మజీవాడి గ్రామంలో పిడుగు పాటుకు రెండు పాలిచ్చే పశువులు, బర్రెలు మృతి చెందాయి. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం రైతాంగానికి అనుకోని నష్టాన్ని మిగిల్చింది. మరికొద్దిరోజుల్లో పంట చేతికొస్తుం దనుకునే తరుణంలో మామిడి తోటల్లో కాయలు రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపో యారు. జిల్లాలోని గన్నేరువరం మండలంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. ఈ క్రమంలో పిడుగు పడి పాడి గేతె చనిపోయింది. జిల్లాలోని కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్ తదితర మండలాల్లోని మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. పలుగ్రామాల్లోని తోటల్లోన 30 నుండి 50 శాతం వరకూ మామిడి కాయలు దెబ్బతిన్నాయి.

# వరుస హిమపాతాలతో బండిపోరా సతమతం

**శ్రీనగర్, మార్చి 17:** జమ్ముకాశ్మీర్‌లో వరుస హిమపాతాల కారణంగా బండిపోర జిల్లాలో తీవ్రంగా మంచుకురుస్తోంది. దానితో రహదారులు మొత్తం మూసుకుని పోయాయి. ప్రయాణీకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు.
మొత్తం 120 మందిప్రయాణీకులు మంచులో చిక్కుకోవడంతో వారిని తరలించడంకోసం బండిపోరా జిల్లా అధికారులు ప్రత్యేక హెలికాప్టర్లు ఏర్పాటుచేసారు.
బండిపోరా పట్టంనుంచి కంజల్వాన్ ఏరియాకు 60 మందిని కంజల్వాన్ ఏరియానుంచి బండిపోరకు మరో 60 మందిని తరలించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మంచులో చిక్కుకున్న ప్రయాణీకులను హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్న దృశ్యాలే ఎక్కడచూసినా కనిపిస్తున్నాయి.
ప్రాంతాల్లో ధారాళంగా మంచు కురుస్తుండటంతో రహదా ర్లన్నీ మంచుదుప్పటిలో ముసుగుతన్ని ఉన్నాయి. దీనితో ఎక్కడికక్కడ మంచును తొలగిస్తూ చిన్నపాటి ఎస్కవేటర్లను జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఏర్పాటుచేస్తోంది.

# బిజెపి లోకసభ అభ్యర్థుల మూడో జాబితా ఎప్పుడు?

## పెండింగ్‌లో వరంగల్, ఖమ్మం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** బిజెపి లోకసభ అభ్యర్థుల మూడో జాబితా ఎప్పుడు విడుదల చేస్తుందన్నది ఆసక్తి నెలకొంది. తెలంగాణలో మొత్తం 17 లోకసభ స్థానాలు ఉన్నాయి. ఈ స్థానాలకు గానూ మొదటి జాబితాలో తొమ్మిది మంది అభ్యర్థులను ఖరారు చేసింది.
గత వారం ఆరుగురు అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. మరో రెండు స్థానాలను పెండింగ్‌లో ఉంది. ఖమ్మం, వరంగల్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులు ఖరారు కావాల్సి ఉంది. రెండో జాబితాలో ఇటీవల పార్టీలో చేరిన వారితో పాటు సిట్టింగ్‌లకు అవకాశం కల్పించారు.
మహబూ బాబాద్ నుంచి సీతారాంనాయక్, ఆదిలాబాద్ నుంచి గోడ నగేష్, నల్గొండ నుంచి సైదిరెడ్డిలు ఇటీవలే బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరారు. వీరితో పాటు పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్ కాంగ్రెస్ నుంచి వచ్చి పార్టీలో చేరారు. మొత్తం ఆరుగురు అభ్యర్థులలో నలుగురు అభ్యర్థులు కొత్తగా పార్టీలో చేరిన వారు కాగా ఇద్దరు సిట్టింగ్ అభ్యర్థులు ఉన్నారు. మెదక్ రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ డికె అరుణకు టికెట్‌లు ఇచ్చారు. మొత్తం 17 పార్లమెంటు స్థానాలలో పెండింగ్‌లో ఉన్న వరంగల్, ఖమ్మం అభ్యర్థులను ఖరారు కావాల్సి ఉంది.
అయితే వరంగల్ స్థానం ఆరూరి రమేష్‌కు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ ఖమ్మం స్థానం ఎవరికి అన్నది సస్పెన్స్‌గా నెలకొంది. మరోవైపు ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు పేరును పరిశీలిస్తున్నారు. కానీ ఆయన ఆసక్తి చూపించడం లేదు. ఈ నేపథ్యంలో ఆ స్థానంలో ఎవరికి అన్నది తెలియడం లేదు. ఇప్పటికే ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ప్రచారం పర్వం కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.

# పోలీసు కస్టడీలో మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు

**రహస్య ప్రాంతంలో ఏడు గంటలపాటు విచారణ**

**పైఅధికారి ఆదేశాలతో నేరాలు చేసినట్లు అంగీకారం**

**ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు**

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో ఈ విభాగం మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్ర ణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్‌ను పంజాగుట్ట పోలీసులు ఆదివారం కస్టడీలోకి తీసుకున్నారు. చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న ప్రణీత్‌రావును ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకున్న పోలీసులు అనంతరం అతనికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి పశ్చిమ మండల పరిధిలో ఓ రహస్య ప్రాంతానికి తరలించి విచారణ చేబట్టారు. కాగా మొదటి రోజు విచారణలో ప్రణీత్‌రావు తాను చేసిన నేరాలను అంగీకరించినట్లు సమాచారం. తన పై అధికారి ఆదే శాల మేరకే తాను ఈ నేరాలు చేసినట్లు అతను ఒప్పుకున్నట్లు తెలిసింది.
నిఘా విభాగం పరిధిలో వుండే స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో గత సర్కారు హయాంలో జరిగిన రాజకీయ నేతల అనధికార ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై పోలీసుల విచారణ వేగం పుంజుకుంది. నేతల ఫోన్‌ల అనధికార ట్యాపింగ్‌లో భాగంగా అప్పట్లో ఎస్ఐబి కార్యాలయంలో వున్న ఎస్ఓటికి బాస్‌గా వున్న డిఎస్‌పి ప్రణీత్‌రావు దీనికి సూత్రధారిగా వుండడం తెలిసిందే. గత డిసెంబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కాల్ డేటా, హార్డ్ డిస్క్‌లలోని సమాచా రాన్ని తన వ్యక్తిగత కంప్యూటర్లు, పెన్ డ్రైవ్‌లలో డౌన్‌లోడ్ చేసుకుని, ఆ తరువాత వాటిని ధ్వంసం చేయడం విదితమే. ఇందుకుగానూ ప్రణీత్ రావు ఎలక్ట్రిక్ కట్టర్లు వాడినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా ఈ విధ్వంసం జరిగాక కూడా ప్రణీత్ రావు ఇదే విభాగంలో రెండు నెలల పాటు కొనసాగాడు. ఈ నెల మొదటి వారం లో జరిగిన బదిలీలలో అతనికి సిరిసిల్లాలో నియమించారు. దీని తరువాత ఎస్ఐబిలో ఎస్ఓటి విభాగానికి వచ్చిన కొత్త అధికారి తన కార్యాలయాన్ని తనిఖీ చేసిన స మయంలో ఈ వ్యవహారం బయటపడింది. దీంతో ఎస్ఐబి అధికారులు ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా దీనిని తీవ్రంగా పరిగణించిన వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, రెండు రోజుల తరువాత ప్ర ణీత్ రావును అరెస్టు చేసి ప్రాథమికంగా కొన్ని గంటల పాటు విచారించి కొంత సమాచారం సేకరించి రిమాండుకు తరలించారు. అనంతరం ఈ కేసులో మరింత సమా చారం కోసం ప్రణీత్ రావును వారం రోజుల కస్టడీకి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉత్తర్వులు పొందడంలో పోలీసులు సఫలమయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు ఆదివా రం ఉదయం చంచల్‌గూడ జైల్లో వున్న ప్రణీత్ రావును కస్టడీలోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు అతన్ని మొదటి రోజు ఏడు గంటల పాటు విచారించారు. ఈ విచా రణ పశ్చిమ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌లో రహస్యంగా జరిగినట్లు తెలిసింది. ఈ విచారణను పశ్చిమ మండల డిసిపి విజయ్‌కుమార్ స్వయంగా పర్యవేక్షిం చినట్లు తెలిసింది. ప్రణీత్ రావు నేరాలపై విచారణ చేసేందుకు ఏర్పాటైన కమిటీకి బాస్‌గా వున్న జూబ్లీహిల్స్ ఎసిపి, ఆయన బృందంలోని నలుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా విచారణలో పాల్గొన్నట్లు సమాచారం.

**నేరాలు అంగీకరించిన ప్రణీత్‌రావు**

ఇదిలా వుండగా పోలీసు కస్టడీలో మొదటి రోజు విచారణలో ప్రణీత్‌రావు తాను చేసిన నేరాలను అంగీకరించినట్లుగా సమాచారం. ఎస్ఐబిలో తాను పనిచేసిన సమ యంలో ఎస్ఓటిలో ఎలా చేరింది...? అక్కడ విధులు ఎలా నిర్వహించిందీ...? కూడా అతను పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అప్పట్లో ఎస్ఐబిలో కీలక హోదాలో వున్న పై అధికారి ఆదేశాల మేరకే తాను ఇవన్నీ చేసినట్లు అతను అంగీకరించాడని సమాచారం. తనతో పాటు మరికొందరు ఇందులో పాల్గొన్నట్లు అ తను వెల్లడించినట్లు సమాచారం. మొదటి రోజు విచారణలో భాగంగా మధ్యాహ్నం సమయంలో గంట పాటు భోజన విరామం ఇచ్చిన పోలీసులు ఆ తరువాత మళ్లీ వి చారణను కొనసాగించినట్లుగా తెలిసింది. కాగా పోలీసు కస్టడీలో భాగంగా ప్రణీత్‌రావు వారం రోజుల పాటు పోలీసుల అదుపులోనే వుంటాడు. ఇతన్ని ప్రతీరోజు చంచ ల్‌గూడ జైలు నుంచి తీసుకువచ్చి, విచారణ తరువాత మళ్లీ జైలుకు తరలించడం వల్ల సమయం వృధాగా భావించిన పోలీసులు వారం రోజుల పాటు తమ అదుపులో నే వుంచుకునేలా ఏర్పాట్లు చేశారు. పశ్చిమ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌లో ప్రణీత్‌రావు కోసం విడిది ఏర్పాటు చేసి, భద్రత కోసం కొందరు సిబ్బందిని నియ మించారు. రెండవ రోజు విచారణ సోమవారం జరగనుంది.

# కేజ్రీవాల్‌కు మరో రెండు సమన్లు జారీ

**ఢిల్లీ జలమండలిలో అవకతవకలపై మార్చి 18న, లిక్కర్ స్కాంపై విచారణకు 21న రావాలి : ఇడి**

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ వదలడం లేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎనిమి ది సార్లు నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు తాజాగా ఆదివారం నాడు ఏకంగా రెండు సమన్లు జారీ చేశారు. ఇందులో మొదటిది ఢిల్లీ జలమండలిలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారించేందుకుగానూ ఈ నెల 21వ తేదీన ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు రావాలని తాఖీదులు ఇచ్చారు. దీంతో పాటు లిక్కర్ స్కాంలో వి చారించేందుకు ఈ నెల 21వ తేదీన విచారణకు రావాలని రెండవ సమన్లలో కోరారు. లిక్కర్ స్కాంలో ఈడీ కేసుల నుంచి కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో శనివారం నాడు బెయిల్ లభించడం తెలిసిందే. ఈ కోర్టులో బెయిల్ లభించిన మరుసటి రోజున ఈడీ అధికారులు మళ్లీ రెండు తాఖీదులు జారీ చేసి చేయడం స ంచలనం రేపింది. కాగా లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు ఈడీ ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు నోటీసులు ఇవ్వగా ఒక్కసారి కూడా ఆయన హాజరు కాకపోవడంతో ఈ విభాగ ం అధికారులు కోర్టును ఆశ్రయించారు. దీని తరువాత కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ శనివారం నాడు కోర్టులో హాజరై బెయిల్ పొందారు. కాగా కేజ్రీవాల్‌కు బెయిల్ లభించడానికి ఒకరోజు ముందు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఇదే కేసులో హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఈడీ అధికారులు ఆమెను మరింత విచారించేందుకు వారం రో జుల కస్టడీకి తీసుకోవడం విదితమే. కాగా లిక్కర్ స్కాం కేసు విచారణ కీలక దశకు చేరడంతో కేజ్రీవాల్‌ను కూడా ఈడీ అరెస్టు చేసే అవకాశం వుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి. ఆప్‌కు చెందిన నేత ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, పార్టీ ఎంపి సంజయ్ సింగ్ సహా పలువురు ఇప్పటికే అరెస్టయి చాలా నెల లుగా తీహార్ జైల్లో వున్నారు. కాగా కేజ్రీవాల్‌కు ఈడీ ఒకేసారి రెండు సమన్లు ఇవ్వడంపై ఆప్ నేతలు ఢిల్లీలో మండిపడ్డారు.

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధి కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# ‘పనామా’కు గడ్డుకాలం!

ప్రపంచవాణిజ్యంలో జలరవాణా కూడా అత్యంత కీలకంగా ఉంటుంది. భారీ నౌకలుసైతం ప్రయాణించగలిగే కాలువలల్లో నీరు ఇంకిపోతుం టే ఇక జలరవాణాకు అడ్డుకట్టవేసినట్లే అని భావిం చాల్సి ఉంటుంది. సూయెజ్ కాలువలో ప్రయాణించే నౌకలపై హౌతీ దాడులు ఎక్కువ జరుగుతుండటంతో ఇప్పుడు ప్రధాన రవాణా మొత్తం సూయెజ్ కాలువ మీదుగానే సాగాల్సి వస్తోంది. అలాంటిది ఇప్పుడు భారీనౌకల రవాణాకు వీలుకాకుండా ఈ కాలువలో నీళ్లు ఇంకిపోతున్నాయి. దీనితో వాణిజ్యనౌకలు, రవాణా నౌకలు రాకపోకల కు తీరనినష్టం వాటిల్లుతోంది. లాకులద్వారా నీటిమట్టాన్ని పెంచినౌకలు సాఫీగా సముద్రంలోకి వెళ్లేలా చూస్తున్నా అది తాత్కాలికమే. పసిఫిక్, అట్లాంటిక్ సముద్రాలను కలిపే మరో జలసంధి పనామాకాలువ. ఈకాలువ గుండా వెళ్లడంవల్ల జలరవాణాలోకూడా సమయం కలిసి వస్తుంది. కొలంబియా, ఫ్రాన్స్, అమెరికా దేశాలకు సంబంధించిన నౌకలేకాకుండా ఇతరప్రధాన అగ్రరాజ్యాల నౌకలు కూడా ఈ జలసంధి గుండానే వెళుతుంటాయి. ఈకాలువ గుండా పదేళ్లక్రితం సాలీనా 14వేలకుపైగా నౌకలు వెళ్లాయి. జల రవాణాపరంగా మొత్తం 333.7 మిలియన్ టన్నుల సరుకురవాణా జరిగింది. పదేళ్లక్రితం నాటికి ఈ కాలువలో 8.15లక్షల నౌకలు ప్రయాణించాయని సమాచారం రికార్డయింది. ప్రపంచంలోని ఏడువింతల్లో ఒకటిగా ఇప్పటికీ అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటుంటారు. లాకులద్వారా నీటిమట్టాన్ని పెంచడం ఆ తర్వాత తగ్గించి నౌకలుసాఫీగా సముద్రంలోకి వెళ్లేలా పనామా కాలువను నిర్మించారు. ప్రస్తుతం పనామా కాలువలో81.20అడుగుల నీటి మట్టంచేపుతోంది. ఇంకా ఐదు అడుగులు అయినా ఎక్కువ ఉండాలని జలవనరుల నిపుణులు చెపుతున్నారు. వర్షపాతం తక్కువ కావడంతో పనామా కాలువలో నీళ్లింకిపోతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత ఏడాది అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. సాధారణ సగటుకంటే కాలువ ప్రాంతంలో 41శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఈప్రభావం సాలీనా జరిగే 27వేల కోట్ల డాలర్ల కార్గోరవాణాపై చూపిస్తోంది. ప్రతిరోజూకూడా 36నౌకలు తగ్గకుండా ప్రయాణిస్తుంటాయి. కానీ నీటి మట్టం తగ్గిపోవడంవల్ల 24కు మించి వెళ్లడంలేదు. వచ్చే ఐదేళ్లలో 850కోట్ల డాలర్లపెట్టుబడులతో నీటిమట్టాలు ఇంకిపో కుండా జాగ్రత్తలు తీసుకునే ప్రాజెక్టులు చేపడుతున్నట్లు కాలువ అథారిటీ చెపుతున్నా తక్షణమే అమలు కావాల్సిన ప్రాజెక్టులు చేపట్టే అవసరాన్ని నొక్కిచెపుతున్నాయి. వాస్తవానికి పనామా ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా పడుతుంటాయి. ప్రపంచంలో తగ్గినట్లేఇక్కడకూడా వర్షపాతం తగ్గుతోంది. ఫలితంగా పనామా కాలువపై ఈప్రభావం పడుతోంది. ఇప్పుడు జలవనరుల సంరక్షణ అనేది ముఖ్యం. సముద్ర మట్టానికి ఎగువన నిర్మించిన లాకుల ద్వారా పనామా కాలువలో సరుకురవాణానౌకలు ప్రయాణించి గుటెన్, అలాజ్యూలా సరస్సులను దాటుకుంటూ సముద్రంలోకి వెళతాయి. ఇలా వెళ్లే నౌకలకోసం 50 మిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగించాలి. నీటి వినియోగం తగ్గించే ఆధునిక లాకులను నిర్మించినా ఇవి60శాతం నీటిని ఆదాచేస్తాయి. అయితే ఈ లాకుల రిపేర్లు అతి సంక్లిష్టమైన ప్రాజెక్టు. అందుకు ప్రత్యామ్నాయంగా అధికారులు క్రాస్‌ఫిల్లింగ్ అంటే ఒక లాకులోని నీటిని మరో లాకులో వినియోగించుకునే వ్యవస్థను ఏర్పాటు చేసారు. అయినాకూడా నౌకల రవాణాకు అడ్డంకి ఏర్పడుతోంది. వర్షాకాలంలో నీటినిసంరక్షించి వేసవిరోజుల్లో నీటిసరఫరా సాఫీగా సాగేందుకు ఇండోరివర్‌వద్ద డ్యామ్‌కట్టి పనామా కెనాల్‌కు ప్రధాన రిజర్వాయరుగా ఉన్న గుటెన్ సరస్సులోకి పైపులద్వారా వదలాలని నిర్ణయించారు. దీనివల్ల నౌకల ట్రాఫిక్ రోజుకు 12నుంచి 15కు పెరుగుతుందని అంచనా. అయితే ఈప్రాజెక్టుకు ప్రభుత్వఅనుమతి రాలేదు. ప్రపంచ వాణిజ్యరంగం ఈ ఏడాది మొత్తం అస్థిరంగానే మారింది. ఒక్కొక్క షిప్పింగ్ కంపెనీకి పనామా కాలువ నీటిమట్టం పడిపోయిన కారణంగా కనీసం రెండు మిలియన్ టన్నులుఉత్పత్తుల రవాణా ఆగిపోతోందని తెలుస్తోంది. వాస్తవ రవాణాకంటే 49శాతం పడిపోయిందని షిప్పింగ్ యాజమాన్యాలు సైతం చెపుతున్నాయి. పసిఫిక్ అట్లాంటిక్ సముద్రాల మధ్య జరిగే సరుకు రవాణాకు కీలకంగా ఉన్న ఈ పనామాకాలువలో నీటిమట్టంమరింత ఇంకిపోతే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి ఉంటుంది. మూతపడిందంటే మాత్రం సరుకురవాణాకు మరింత ఎక్కువ సమయం, ఎక్కువ డబ్బుకూడా ఖర్చవుతాయి. రోడ్డు, రైలుమార్గాల ద్వారాచేసే రవాణాతో ఖర్చుపెరుతుంది. అంతిమంగా ఈ భారంమొత్తం వినియోగదారుడిపైనే పడుతుందన్నది నిర్వివాదాంశం. ఈ జలరవాణాను అభివృద్ధిచేయాలంటే ముందు రెబెల్‌దాడులను నివారించాల్సిన అవసరం ఎంతోఉంది. జలరవాణాపై ఎలాంటిప్రభావం పడకుండా ఉండాలంటే భద్రతకు అత్యంత ఎక్కువప్రాధాన్యం ఇవ్వాలి. లేనిపక్షంలో ఇప్పుడు సూయెజ్ కెనాల్‌లో ప్రయాణించే నౌకలపై జరుగుతున్నట్లే రెబెల్‌దాడులు పెరిగిపోతాయి. ఫలితంగా జలరవాణాకు ట్రేడర్లు అంతగా ప్రాధాన్యత ఇవ్వరు. ప్రధాన జలసంధిలపై పడుతున్నఈప్రభావం పైరేట్స్‌వల్ల కొంతయితే, నీటిమట్టాలు ఇంకిపోవడం వల్ల మరికొంత నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లోనే ఈకాలువ గుండా వెళుతున్న రవాణా నౌకలకు పూర్తిస్థాయి భద్రతతోపాటు సజావుగా నౌకలుప్రయాణించే విధంగా నీటిమట్టాలను సరిచూడాల్సిన బాధ్యత ప్రధాన దేశాలపైఉంది. అందుకు కొత్త ప్రాజెక్టులకు అవసరవమైతే నిధులు కూడా దండిగాసమకూర్చాలి. అదే జరగనిపక్షంలో సాలీనా30వేల కోట్లడాలర్లకుపైగా జరిగే సరుకురవాణాకు తీవ్రవిఘాతం కలుగుతుందని వాణిజ్యదేశాలు గుర్తించాలి.



ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.

ఎమర్సన్



ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

ఎడ్వర్డ్స్


# లోక్‌సభ ఎన్నికల్లో ‘గాలి’ మారుతుందా?

**రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఎంపీల చొరవ తో పోరాటంతో ఒత్తిడితో తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుండి ఏమి సాధించలేకపోయిందనేది వాస్తవం. కాబట్టి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంకోసం రాష్ట్ర ప్రయోజనాల సాధ నకోసం పనిచేసేవారిని లోక్‌సభకు పంపిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరి అవలంభించడం వలన రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే చెప్పాలి. కొత్త ప్రభుత్వం కొత్తగా ఎన్నిక కాబోతున్న ఎంపీ లైన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వారధిగా పని చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

లోక్‌సభకి జరగబోయే ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితులలో జరిగే లోక్‌సభ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్, బిజెపిలకు లోక్‌సభ ఎన్నికలలో గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారిన నేపథ్యంలో గెలుపు కోసం మూడు రాజకీయ పార్టీలు సర్వశక్తులు వడ్డబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన సానుకూలతతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా మోడీకి అనుకూలంగా ఉన్న రాజకీయ వాతావరణంతో బిజెపిలు లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతుంటే బిఆర్‌ఎస్ మాత్రం శాసన ఎన్నికలలో ఎదురైన ఓటమినుండి బయటపడి లోక్‌సభ ఎన్నికలలో గెలిచి తన ఉనికిని చాటుకోవాలనే వ్యూహంతో బరిలోకి దిగుతుంది. తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో భారత రాష్ట్రసమితి మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. కానీ ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ ఓటమి తరువాత రాష్ట్రంలో వేగంగా మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ ఆధిపత్యాన్నిప్రదర్శించబోతుంది? ఏ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలువబోతుందనే అంశంపై రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికార కాంగ్రెస్‌పార్టీ 2014 లోక్‌సభ ఎన్నికలలో 2లోక్‌సభ స్థానాలు 2019 లోక్‌సభ ఎన్నికలలో మూడు స్థానాలు మాత్రమే గెలువగలిగింది. కానీ 2023లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి మెజార్టీ లోక్‌సభ స్థానాలను సాధించబోతుందనే అభిప్రాయాలను వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 14లోక్‌సభ స్థానాలలో గెలుపొందుతుందనే ధీమాని వ్యక్తం చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలలో దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాచాటిన విధంగానే లోక్‌సభ ఎన్నికలలో కూడా దక్షిణ తెలంగాణ నుండి ఐదు లోక్‌సభ స్థానాలలో గెలవడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న17లోక్‌సభ స్థానాలలో ఏడు లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా విజయం సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒక్క హైదరాబాద్ లోక్‌సభ స్థానం మినహా 16 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ బలంగానే కనిపిస్తుంది. శాసనభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 39శాతం ఓట్లను సాధించి అధికారంలోకి వచ్చిన ఈ మూడు నెలలు కాలంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలతో పాటు 6 గ్యారంటీలను అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలలో తన ఓటు బ్యాంకును మరింత పెంచుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి. 2004లో, 2009 లోక్‌సభ ఎన్నికలలో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలువడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ తిరుగులేని నేతగా ఎదిగారు. అదే క్రమంలో లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో బలం పెరగటమే కాదు కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఒక బలమైన నేతగా ఎదిగే అవకాశాలు కూడా లేకపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత తొలి ప్రభుత్వంగా దరిదాపు ఒక దశాబ్దంపాటు పాలకపక్షం



గా ఉన్న బిఆర్‌ఎస్ 2023లో మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో పరాజయం పాలైన తరువాత పార్టీ క్రమంగా బలహీనపడుతున్న ఛాయలు కనపడుతున్నాయి. బిఆర్‌ఎస్ పార్టీ ఓటమిపాలన తర్వాత ఎంపీలు, ఎంపీపీలు, జడ్పీచైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ద్వితీయ శ్రేణినేతలు, రాష్ట్రస్థాయి నాయకులు పార్టీ మారటంతోపాటు ఇప్పటికే ఏడుగురు శాసనసభ్యులు అధికార పార్టీకి టచ్‌లోకి వెళ్లిన నేపథ్యం, ప్రధాన ప్రతిపక్ష నేతగా బిఆర్‌ఎస్ పార్టీని ముందుండి నడిపించాల్సిన కెసిఆర్ రాజకీయంగా క్షేత్రంలో ప్రజలలో లేకపోవటం బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందనే విషయాన్ని కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొని గతంలో గెలిచిన 9లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకుని తనఉనికిని కాపాడుకోవటం బిఆర్‌ఎస్‌కి కత్తిమీదసామే. పది సంవత్సరాలు మంత్రిగా పని చేసిన కెటిఆర్ కూడా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి దేశ ప్రధాన మంత్రిరాష్ట్రానికి వస్తే స్వాగతం పలికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లటాన్ని కూడా తప్పుపట్టి ప్రజలలో పలచనైనారు. ప్రభుత్వం మారిన ఈ మూడు నెలలు కాలంలో ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించడంలో బిఆర్‌ఎస్ తప్పటడుగులు వేస్తుందనే చెప్పాలి. బిఆర్‌ఎస్ సైన్యాధ్యక్షుడు లేని సైన్యంలాగా కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎంఐఎం సహకారంతో బిఎస్‌పితో పొత్తుపెట్టుకుని లోక్‌సభ ఎన్నికలను ఎదురుకోవాలనే ప్రయత్నాలు పెద్దగా ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవచ్చు. రెండు లేదా మూడు లోక్‌సభ నియోజకవర్గాలలో మాత్రమే గెలువగలిగే అవకాశాలు కల్పిస్తున్నాయి. మూడోసారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాబోతుందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మోడీ చరిష్మాతో తెలంగాణ రాష్ట్రంలో గత లోక్‌సభ ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలు గెలిచిన విధంగా ఈసారి కూడా గతంలో కంటే మెరుగైనఫలితాలు సాధిస్తామనే ఆశలపల్లకిలో బిజెపి ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రసభ ఎన్నికలలో ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా కామారెడ్డి లాంటి శాసనసభ నియోజకవర్గంలో అటు కెసిఆర్ ఇటు రేవంత్‌రెడ్డిని ఓడించి బిజెపి అభ్యర్థి గెలుపొందటంతో పాటు తన ఓటు బ్యాంకుని ఏడు శాతం నుండి 14శాతానికి పెంచుకోవడంతో బిజెపిశ్రేణులలో ఆత్మవిశ్వాసం పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుతం తనవ్యూహంతో బలమైన అభ్యర్థుల్ని బిజెపి బరిలోకి దింపుతుందనే చెప్పాలి. దక్షిణాదికి గేట్‌వే లాంటి తెలంగాణ రాష్ట్రంలో మరింత బలం పెంచుకొని బిఆర్‌ఎస్‌ని వెనుకకు నెట్టి కాంగ్రెస్‌పార్టీకి బలమైన ప్రత్యర్థిగా ఎదగాలనేదే దీర్ఘకాలిక రాజకీయలక్ష్యంగా కనిపిస్తుంది. తెలంగాణ లాంటి విభజన రాష్ట్రానికి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడగలిగే పనిచేసే ఎంపిలు కావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా క్రియాశీలకంగా పనిచేసిన ఎంపీలు రాష్ట్రం ఏర్పాటైన తరువాత విభజనచట్టంలో పొందుపరిచిన హామీలను రాబట్టడంలో నిధులను ప్రాజెక్టులను తేవటంలో ఎంపీలు అదేస్ఫూర్తితో ఈ దశాబ్దకాలంలో పనిచేయలేదనేది వాస్తవం. తెలంగాణ రాష్ట్రం నుండి 17మందిలోక్ సభ సభ్యులు 8మంది రాజ్యసభ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నా విభజన చట్టంలో పొందుపరిచిన హామీల విషయంలో రైల్వే ప్రాజెక్టుల విషయంలో, నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల సేకరణ విషయంలో జాతీయ విద్యాసంస్థల సాధనలలో వెనబడిన జిల్లాలకు నిధుల సాధనలో పట్టణ అభివృద్ధి ప్రాజెక్టుల సాధానలలో ఎంపీల నిష్క్రియాప్రియాతత్వం వలన రాష్ట్రానికి నష్టం జరిగిందనే చెప్పాలి. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఎంపీల చొరవతో పోరాటంతో ఒత్తిడితో తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుండి ఏమి సాధించలేకపోయిందనేది వాస్తవం. కాబట్టి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంకోసం రాష్ట్ర ప్రయోజనాల సాధనకోసం పనిచేసేవారిని లోక్‌సభకు పంపిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరి అవలంభించడం వలన రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే చెప్పాలి. కొత్త ప్రభుత్వం కొత్తగా ఎన్నిక కాబోతున్న ఎంపీలైన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వారధిగా పని చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారని ఆశిద్దాం. •

# కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

భౌతిక వ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హానిలేదా అసౌకర్యం కలిగించేవిధంగా కిలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు. నిప్పును పుట్టించటాన్ని నేర్చుకున్న శిలాజ సంబంధిత కాలం నుండి కూడా పర్యావరణంపై మానవాళి ప్రభావం కొంతవరకుఉంది. మానవ వ్యర్థాలు నదులు లేదా నీటి వనరులను కొంత మేరకు కలుషితం చేసాయి. మధ్య కాలాల చివరిలో జనాభా పెరిగి, పట్టణాలలో ఎక్కువగా కేంద్రీకృతం అవ్వటం వలన తయారుగా ఉన్న కాలుష్యానికి ఎక్కువగా ఆస్కారం ఇచ్చింది. కొన్ని ప్రాంతాలలో వాయు కాలుష్యం స్థాయిలు ఆరోగ్య సంబంధ విషయాలుగా గుర్తించబడ్డాయి. నివాస ప్రాంతాలలో నీటి కాలుష్యం శుద్ధి చేయని మానవ వ్యర్థాల నుండి వ్యాధుల వ్యాప్తికి ఒక ప్రధాన మధ్యవర్తి. హద్దులు లేని వాతావరణం స్వభావం, మహా సముద్రాల అనివార్యత భూతాపం విషయంతోపాటుగా కాలుష్యాన్ని ఒక గ్రహస్థాయిలో అమలు చేయడానికి కారణం అయింది. వాయుకాలుష్యం ముఖ్యంగాసరైన వెలుతురు కావలసిన, కర్రనుకాల్చటం ప్రక్రియ ద్వారా వచ్చిందే. శుభ్రమైన తాగే నీటి వనరులు విసర్జితాల ద్వారా కలుషితం అవ్వటం లేదా విషపూరితం కావడం చాలా సులువుగా మరణాలకి కారణం అయింది. కలుషితం అయ్యే ప్రక్రియ సరిగా అర్థం చేసుకోబడలేదు. చాలా ఎక్కువగా విసర్జితాల ద్వారా జరిగిన కలుషితం, కాలుష్యం ప్రధాన కారణాలు అయ్యాయి. ఇంగ్లాండుకి చెందిన రాజుఎడ్వర్డ్ 1 లండన్లో 1272లో ఒక చట్టం చేయడం ద్వారా సముద్ర బొగ్గును మండించటాన్ని నిషేధించాడు. ఇంగ్లాండ్‌లో వాయుకాలుష్యం ఒక పెద్దగా సమస్యగా మారిపోయింది. 1858లో థేమ్సా గొప్ప దుర్వాసనతో ఒక ప్రాచీన నీటి నాణ్యత



సమస్యలను నమోదు చేసింది. ఇది తరువాతి కాలంలో లండన్ మురుగునీటి వ్యవస్థ నిర్మించడానికి కారణం అయింది. అణుయుద్ధం పరిణామాలు, పరీక్షలు రేడియో ధార్మికత ప్రభావాన్ని ప్రస్ఫుటం చేయడంతో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కాలుష్యం ఒక ప్రధాన విషయంగా అయింది. తరువాత 1952లో లండన్‌లో ఒక సాంకేతికమైన ఘోర ప్రమాదం అయిన గొప్ప పొగమంచు కనీసం ఎనిమిది వేల మంది ప్రజలను చంపివేసింది. ఈ సామూహిక సంఘటన పరిశుభ్ర వాయుచట్టం 1956వంటి కొన్ని ప్రధాన ఆధునిక పర్యావరణ చట్టాలకు కారణం అయింది. పర్యావరణ కాలుష్యానికి పారిశ్రామిక విప్లవం జన్మను ఇచ్చింది. గొప్పకార్మాగారాల ఉద్భవం, అధిక ప్రమాణాలలో బొగ్గు, ఇతరశిలాజ ఇంధనాల వినియోగం మొదలైనవి ఊహించని విధంగా వాయు కాలుష్యానికి కారణం అయ్యాయి. పెరిగిపోతున్న మానవ వ్యర్థాల భారానికి అధిక మొత్తంలో పారిశ్రామిక రసాయనిక వ్యర్థాలను అదనంగా చేర్చాయి. పర్యావరణంపై మానవ ప్రభావం తగ్గింపునకు ఆశించే పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ ఉద్యమాలను అభివృద్ధి చేస్తాయి. కాలుష్య దుష్ప్రభావాల నుండి పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్తంగా చాలాదేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించడానికి, అదేవిధంగా కాలుష్య దుష్ప్రభావాల తగ్గించడానికి వివిధ చట్టాలను అమలు చేశాయి. కాలుష్య నియంత్రణ అర్థం గాలి, నీరు, మట్టిలోకి విడుదలను, విసర్జనను నియంత్రించడం, కాలుష్య నియంత్రణ లేకపోతే, వ్యవసాయం, గనుల తవ్వకం, తయారీ, రవాణా, ఇతర మానవ క్రియలు మొదలైన వాటి నుండి వచ్చే వ్యర్థ పదార్థాలు పోగైనా లేదా చెల్లాచెదురుగా ఉన్నా అవి పర్యావరణాన్ని నాశనం చేస్తాయి. కాలుష్య నియంనత్రణ కన్నా కాలుష్య నివారణ ఎక్కువగా

# ప్రజావాక్కు



## ఒకే దేశం ఒకే ఎన్నికలు

ఒకే దేశం ఒకే ఎన్నికల విధానంపై మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ తన నివేదికను సమర్పించింది. వేల కొద్దీ పేజీల నివేదిక స్థూలంగా ఈ విధానాన్ని సమర్థించింది. ఈ విధానం వల్ల జరిగే మేళ్లు ఏమిటన్నవి ఇప్పటికే కేంద్రంలో అధికార పార్టీ చెప్తూ వస్తున్నవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. దేశమంతా ఎన్నికలు జరపడం పెద్ద క్రతువు. అదే అన్నిఅంచెల ఎన్నికలు ఒకేసారి జరపడంఅంటే మరీ కష్టం. ముఖ్యంగా శాసనసభలకు, స్థానికసంస్థలకు కూడా ఏక కాలంలో జరపడం వల్ల రాష్ట్ర స్థానిక అంశాలు జాతీయఅంశాల ముందు ప్రాముఖ్యత కోల్పోతాయి. జాతీయ అంశాలే కీలకమైన ప్రాంతీయ పార్టీలు నష్టపోతాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఏక కాలంలో ఎన్నికల వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని, పాలనలో మధ్య మధ్య అవాంతరాలు తగ్గుతాయని అంటున్నారు. ప్రజాభిప్రాయానికిప్రాధాన్యతఇవ్వడం ముఖ్యం అయినప్పుడు అది నాణ్యంగా ఎలా ప్రతి బింబిస్తుంది అన్నది ఏ విధానం ద్వారా ఎక్కువ సాధ్యమన్నది చూడాలి గానీ ఏది సౌలభ్యమో, ఏది ఖర్చు తక్కువో చూడకూడదు.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఈ మేరకు విద్యాశాఖ, ఐబి అధికారుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందంజరిగింది. ఈ ఒప్పందం ప్రకారంవచ్చే విద్యాసంవత్సరంలో ఐబి బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2025 జూన్ నుంచి ఒకటో తరగతిలో ఐబి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. ఏటా ఒక్కో తరగతికి సిలబస్‌విస్తరిస్తారు. రాబోవు తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ఒప్పందం ఉపకరిస్తుంది.

- ఎమ్.శంకర్ శర్మ, హైదరాబాద్

## ఆహార కల్తీని అరికట్టాలి

ఆహారకల్తీలో తెలంగాణరాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్లు జాతీయ నేరగణాంక సంస్థ తాజా నివేదిక స్పష్టం చేసింది. ఇకనైనా యంత్రాంగాలు మేల్కోవాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఆహార కల్తీని అరికట్టాలి.

- ఎన్.రాజేష్, పాల్వంచ

## గిరిజన కుటుంబాలపై అకృత్యాలు

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కొన్నినెలలుగా సందేశ్‌ఖలీ గిరిజనులపై ఆకృత్యాలు జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడందారుణం. ఇందులో అధికారతృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తల ప్రమేయం ఉందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఆకృత్యాలను కనిపెట్టేందుకు వెళ్లిన నిజనిర్ధారణ బృందాన్ని పోలీసులు మధ్యలో ఆపేసి, అరెస్టు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. టిఎంసికి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు పేద గిరిజన కుటుంబాల నుంచి ఉపాధి వేతనాలను బలవంతంగా లాక్కున్నారని, దానిని అడ్డుకున్నందునే గిరిజనులను అధికార పార్టీ కార్యకర్తలు వేధింపులకు పాల్పడుతున్నార్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో వెయ్యి మందికిపైగా గిరిజన, గిరిజనేతరుల భూములను అక్కడి భూకబ్జాదారులు బలవంతంగా లాక్కున్నట్లు ఆరోపణలున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థస్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి.

–కె.రమణారావు, నల్గొండ జిల్లా

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర నరపధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడా లేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు.

-కె. సతీష్‌రెడ్డి, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రపంచ మానవాభివృద్ధిలో మనం మెరుగుపడేదెప్పుడు?

డి.జె.మోహన్‌రావు

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్ మార్చి 13న రీఇమేజినింగ్ కోపరేషన్ ఇన్ ఎ పోలరైజ్డ్ వరల్డ్ 2023-24 నివేదికను విడుదల చేసింది. ఇది 2021-22 మానవ అభివృద్ధి నివేదిక ఫలితాలపై రూపొందించబడింది. ప్రపంచ మానవాభివృద్ధి సూచిక -హెచ్‌డిఐ)లో స్విట్జర్లాండ్ మొదటిస్థానంలో నిలిచింది. సంపన్న దేశాలు రికార్డుస్థాయిలో మానవాభివృద్ధిని సాధించగా పేదలలో సగంమంది కొవిడ్-19 సంక్షోభానికి ముందు ఉన్న ప్రగతిస్థాయి కంటే దిగువనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. గ్లోబల్ ఓవరాల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌విలువ 2019లో కంటే ఎక్కువ ఉందని నివేదిక పేర్కొంది. కానీ ఇతర ప్రపంచసంక్షోభాలతో కలిపిన కొవిడ్-19 మహమ్మారి ప్రభావాల నుండి ప్రపంచంపూర్తిగా కోలుకుందని దీని అర్థంకాదు. ప్రపంచ దేశాలు కొవిడ్ సంక్షోభానికి ముందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు(సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్- యస్.డి.జి) 2030 సంవత్సరం నాటికి సాధించే దిశలో ఉండేవి. కానీ కొవిడ్-19 వంటి సంక్షోభాలు పురోగతిని వెనక్కు నెట్టాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం 2019 సంవత్సరం ముందు అంచనాల కంటే తక్కువ అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. సంపన్న దేశాలు పుంజుకునే సంకేతాలను చూపుతుండగా పేదలుకష్టాల్లో ఉన్నారని నివేదిక సూచిస్తుంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి)లోని అన్ని సభ్య దేశాలు 2019మానవ అభివృద్ధి సూచిక స్థాయిని అధిగమించాయి. కానీ తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం రెండులో ఒక దేశం మాత్రమే సంక్షోభానికి ముందు ఉన్న హెచ్‌డిఐ స్థాయిలను పునరుద్ధరించగలిగాయి. ఈ పాక్షిక అసంపూర్ణ, అసమాన పునరుద్ధరణ పేదలలో వెనుకబాటుతనం అసమానతలను పెంచి ప్రపంచ స్థాయిలో రాజకీయ ధ్రువాన్ని కలిగించింది. దీని మూలాన ప్రమాదకరమైన గ్రిడ్‌లాక్ ఏర్పడింది. ప్రజల అవసరాలను తీర్చేచట్టాలను ఆమోదించడంలో ఇబ్బంది ఉండే పరిస్థితిని గ్రిడ్‌లాక్ అని అంటారు. ఇది సమిష్టి చర్యల ద్వారా అత్యవసరంగా పరిష్కరించ ఏదిఏమైనప్పటికీ ఆసియా-పసిఫిక్ ప్రాంతం మానవ అభివృద్ధి పురోగతికి ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉద్భవించింది. ప్రపంచవ్యాప్తంగా అసమానత మళ్లీ పెరుగుతోందని నివేదిక పేర్కొంది. 20 సంవత్సరాల తర్వాత ధనిక, పేద దేశాల మధ్య అంతరం 2020నుండి విస్తరించడం ప్రారంభమైంది. ఈ ప్రపంచ అసమానతలు అంతరాలను సృష్టించాయి. దాదాపు 40 శాతం ప్రపంచ వస్తువాణిజ్యం మూడు దేశాల అంతకంటే తక్కువ దేశాలలో కేంద్రీకృతమైఉంది. 2021లో ప్రతి మూడు అతిపెద్ద టెక్ కంపెనీల మార్కెట్ క్యాపిటలై




జేషన్ ఆ సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ దేశాల స్థూల జాతీయోత్పత్తిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా పది మందిలో తొమ్మిదిమంది ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్నారు. అయితే ప్రతివాదులు సగానికిపైగా ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రాథమిక నియమాలను దాటవేయడం ద్వారా దానిని అణగదొక్కే నాయకులకు మద్దతు తెలిపారు. అలాగే సర్వేలో పాల్గొన్న వారిలో సగం మంది తమ జీవితాలపై ఎటువంటి నియంత్రణను కలిగి లేరని లేదా పరిమితమైన నియంత్రణను కలిగి ఉన్నారని నివేదించారు. మూడింట రెండు వంతుల మంది తమ ప్రభుత్వ నిర్ణయాలపై తక్కువ ప్రభావం చూపుతారని విశ్వసించారు. మానవాభివృద్ధిలో భారతదేశం కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన పురోగతిని కనబరిచింది. 2021లో మొత్తం 191 దేశాలలో భారత్ 135 వస్థానంలో ఉండగా 2022లో 193దేశాలలో 134వ స్థానానికి చేరుకుందని నివేదిక పేర్కొంది. భారతదేశందక్షిణ పొరుగుదేశం శ్రీలంక 78వస్థానంలోఉంది. చైనా 75వస్థానంలో ఉంది. రెండూ హై హ్యూమన్ డెవల ప్‌మెంట్ కేటగిరి కింద వర్గీకరించబడ్డాయి. భారత్ కూడా 125వ స్థానంలో ఉన్న భూటాన్ కంటే, 129వ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే దిగువన ఉంది. 2021లో మానవ అభివృద్ధి సూచిక విలువ తగ్గిన తర్వాత భారతదేశం మానవాభివృద్ధి సూచిక విలువ 2022లో 0.644గా నమోదయింది. 2022లో భారతదేశం అన్ని హెచ్‌డిఐ సూచికలయిన ఆయుర్దాయం, విద్య, తలసరి జాతీయఆదాయంలో మెరుగుదల కనబరించింది. ఆయుర్దాయం 2021లో 67.2సంవత్సరాల నుండి 67.7 సంవత్సరాలకు కొద్దిగా మెరుగుపడింది. పాఠశాల విద్య అంచనా సంవత్సరాలు 12.6కి చేరింది. పాఠశాల విద్య సగటు సంవత్సరాలు 6.57కి పెరిగింది. తలసరి స్థూల జాతీయ ఆదాయం 6,542 డాలర్ల నుండి 6,951 డాలర్లకి పెరిగిం ది. అంతేకాకుండా లింగ అసమానతలను తగ్గించడంలో మనదేశం పురోగతిని సాధించింది. భారతదేశం లింగ అసమానత సూచిక (జి.ఐ.ఐ)విలువ 0.437గాఉంది. ఇది ప్రపంచ దక్షిణాషియా సగటులకంటే మెరుగ్గా ఉంది. మనదేశం జి.ఐ.ఐ 2022లో 166 దేశాలలో 108వస్థానంలో ఉంది. జి.ఐ.ఐ లింగఅసమానతలను పునరుత్పత్తి ఆరోగ్యం, సాధికారత, కార్మిక మార్కెట్ అనే మూడు కీలక కోణాలను పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తారు. 2021లో 17.1గా ఉన్న కౌమారదశ జననాల రేటు 2022లో 16.3 గా నమోదై మెరుగుదల కనిపించింది. అయినప్పటికీ శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో భారతదేశం కూడా అతిపెద్ద లింగ అంతరాలను కలిగిఉంది. మహిళలు (28.3 శాతం) పురుషులు (76.1శాతం)మధ్య47.8శాతం పాయింట్ల వ్యత్యాసం ఉంది. 1990 నుండి ఇప్పటివరకు పుట్టినప్పుడు ఆయుర్దాయం, పాఠశాల విద్య, అంచనా సంవత్సరాలు, పాఠశాల విద్య, సగటు సంవత్సరాలు వరుసగా 9.1 సంవత్సరాలు, 4.6 సంవత్సరాలు, 3.8 సంవత్సరాలు మేర పెరిగాయి. భారతదేశ జి.ఎన్.ఐ సుమారుగా 287 శాతం పెరిగింది. •

# సిఏఏపై అపోహలు.. వాస్తవాలు

## వివక్షకు తావులేని విధానం

దేశంలో ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం గణనీయమైన వివాదానికి, దురభిప్రాయానికి మూలంగా ఉంది. ఈ చట్టంపై సూక్ష్మమైన, ఖచ్చితమైన అవగాహనను పెంపొందించే ప్రయత్నంలో సిఎఎ చుట్టూ ఉన్న కొన్ని అపోహలను పరిష్కరించడం చాలా కీలకం. ఒక సాధారణ దురభిప్రాయం ఏమిటంటే సిఎఎ స్వాభావికంగా వివక్షతతో కూడుకున్నది. ఇది మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఎంపిక చేసి, ప్రధానంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి పొరుగు దేశాలకు చెందిన ముస్లిమేతర మైనారిటీలకు అనుకూలంగా ఉంటుందని విమర్శకులు వాదించారు. అయితే ఈ దేశాలలో వివక్షను ఎదుర్కొన్న హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్సీలతో సహా హింసించబడిన మతపరమైన మైనారిటీలకు ఆశ్రయం అందించడం సిఎఎ యొక్క స్పష్టమైన లక్ష్యం. ఇది భారతదేశంలోని ముస్లింలపై లేదా దేశంలోని మరే ఇతర మతసమాజంపై వివక్షను సూచించదు. సిఎఎ అనేది నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్‌కి పూర్వగామి, కొన్ని వర్గాలను, ప్రత్యేకించి ముస్లింలను మినహాయించటానికి దారితీస్తుందనే భయం చుట్టూ మరొక దురభిప్రాయం తిరుగుతుంది. సిఎఎ, ఎన్ఆర్‌సి విభిన్నమైన, ప్రత్యేక ప్రక్రియలని స్పష్టం చేయడం చాలా అవసరం. సిఎఎ నిర్దిష్ట హింసకు గురైన సమూహాలకు పౌరసత్వ మార్గాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది. అయితే ఎన్ఆర్‌సి భారతదేశంలో నివసిస్తున్న పౌరులను గుర్తించి, ధృవీకరించడానికి ఉద్దేశించబడింది. మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరుల ప్రస్తుత హక్కులపై సిఎఎ ప్రభావం చూపదు. అంతేకాకుండా ఎన్ఆర్ఎస్, సిఎఎ ఒకే సమయంలో చర్చించడం వలన పౌరసత్వ ధృవీకరణ ప్రక్రియలో వివక్షకు సంబంధించిన భయాలు తలెత్తాయి. సిఎఎ యొక్క చట్టం స్వయంచాలకంగా ఎన్ఆర్‌సిని ప్రేరేపించదని గట్టిగా చెప్పడం చాలా ముఖ్యం. ఎన్ఆర్‌సి అమలు అనేది ఒక ప్రత్యేక నిర్ణయం, ఎన్ఆర్‌సికి సంబంధించిన ఏవైనా సంభావ్య ఆందోళనలు సిఎఎ నుండి స్వతంత్రంగా పరిష్కరించబడాలి. మరొక అపోహ ఏమిటంటే, సిఎఎ భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన లౌకిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని, నిర్దిష్ట మతపరమైన వర్గాలకు అనుకూలంగా ఉండటం ద్వారా, సిఎఎ దేశం యొక్క లౌకిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తుందని విమర్శకులు వాదించారు. ఏది ఏమైనప్పటికీ, కొన్ని మతపరమైన మైనారిటీలు ఎదుర్కొంటున్న చారిత్రక, సమకాలీన హింసను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నందున, సిఎఎ అందరికీ సమాన రక్షణ కల్పించే రాజ్యాంగ ధర్మానికి అనుగుణంగా ఉంది. అస్సాం రాష్ట్రంలో అక్రమ వలసల సమస్యను పరిష్కరించడానికి 1985లో సంతకం చేసిన అస్సాం ఒప్పందాన్ని సిఎఎ బలహీనపరుస్తుందనే అపోహను పరిష్కరించడం కూడా చాలా అవసరం. చట్టవిరుద్ధంగా అస్సాంలోకి ప్రవేశించిన వ్యక్తులకు పౌరసత్వం మంజూరుచేయడం ద్వారా సిఎఎ ఒప్పందానికి విరుద్ధంగా ఉందని కొందరు వాదిస్తున్నారు. అయితే సిఎఎ అస్సాం, ఇతర ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించే నిబంధనలను కలిగి ఉంది. ఇది ప్రభుత్వాన్ని దాని నిబంధనల నుండి మినహాయించబడే ప్రాంతాలు, కమ్యూనిటీలను పేర్కొనడానికి అనుమతిస్తుంది. స్థానిక జనాభాపై ప్రతికూల ప్రభావం పడకుండా చూసుకుంటుంది.

ఇంకా, మయన్మార్ నుండి రోహింగ్యాలు వంటి హింసించబడిన ముస్లిం వర్గాలను సిఎఎ మినహాయించిందనే అపోహ ఉంది. సిఎఎ పొరుగు దేశాలపై దృష్టి సారించడం వల్ల భారత ప్రభుత్వం హింసించబడుతున్న ముస్లింల దుస్థితిని విస్మరించిందని కాదు. ఈ చట్టం పొరుగుదేశాలలోని నిర్దిష్ట పరిస్థితులను పరిష్కరిస్తుంది, ఇతర మానవతా ప్రయత్నాలను లేదా పరిశీలనలను నిరోధించదు. చివరిగా, సమాచార చర్చలను సులభతరం చేయడానికి పౌరసత్వ సవరణ చట్టం చుట్టూ ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరం. సిఎఎ భారతీయ పౌరుల హక్కులపై రాజీ పడకుండా లేదా లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా కాకుండా, పొరుగు దేశాలలో మతపరమైన మైనారిటీలు ఎదుర్కొంటున్న హింసకు మానవతావాద ప్రతిస్పందనను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమస్యపై మరింత నిర్మాణాత్మక, వాస్తవ, ఆధారిత సంభాషణను ప్రోత్సహించడానికి ఈ అపోహలను పరిష్కరించడం చాలా అవసరం.

**న-వీరేందర్ యాదవ్, చీఫ్ ఎడిటర్, ధారా న్యూస్**




## అమెరికా నిఘా నెట్‌వర్క్ నిర్మిస్తున్న స్పేస్‌ఎక్స్?

**వాషింగ్టన్, మార్చి 17:** వందలకొద్దీ ఉపగ్రహాలతో అమెరికా నిఘా నెట్‌వర్క్‌ను నిర్మిస్తోంది. వాటిని కక్ష్యలోకి చేర్చే పని స్పేస్‌ఎక్స్ చేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌షీల్డ్ విభాగం ఈ మేరకు 2021లో ఎన్ఆర్ఓ విభాగంతో ఒప్పందం చేసుకుంది. దీని విలువ 1.8 బిలియన్ డాలర్లు. ఎన్ఆర్ఓ సంస్థ అమెరికా నిఘా ఉపగ్రహాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. ఈ కొత్త ప్రాజెక్టులోని శాటిలైట్లు పదాతి దళానికి సహకరించనున్నాయి.

ఈ ప్రాజెక్టు విజయవంతమైతే అమెరికా ఇంటెలిజెన్స్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రపంచంలో ఏ మూలనైనా తన లక్ష్యాలను వేగంగా గుర్తించే అవకాశం లభిస్తుంది. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. మరోవైపు ఈ కాంట్రాక్ట్‌పై స్పేస్‌ఎక్స్ స్పందించలేదు. ఇక ఎన్ఆర్ఓ మాత్రం తాము ప్రభుత్వ ఏజెన్సీలు, కంపెనీలు, పరిశోధనా సంస్థలతో కలిసి ప్రపంచంలో ఇప్పటి వరకూ ఎవరూ నిర్మించలేని స్థాయిలో శాటిలైట్ వ్యవస్థ ఏర్పాటుపై పనిచేస్తున్నట్లు పేర్కొంది. దీనిలో స్పేస్‌ఎక్స్ పాత్ర ఏమిటనేది మాత్రం స్పష్టంగా చెప్పలేదు.

2020లో దాదాపు డజనుకుపైగా ప్రోటోటైప్ ఉపగ్రహాలను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సాయంతో కక్ష్యలోకి చేర్చారు. అప్పట్లో ఇందుకోసం 200 మిలియన్ డాలర్లు తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత 1.8 బిలియన్ డాలర్ల కాంట్రాక్టు లభించింది. స్పేస్‌ఎక్స్ కొద్దికాలంగా చాలా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించినా.. ప్రభుత్వం లేదా ఆ సంస్థగానీ బహిరంగంగా ప్రస్తావించలేదు. ఉక్రెయిన్ యుద్ధంలో తన స్టార్ లింక్ సేవలను వాడే విషయంలో మస్క్, బైడెన్ మధ్య అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. అయినా, ఆయన కంపెనీకి ఇంటెలిజెన్స్ కాంట్రాక్టు లభించడం గమనార్హం.

## సిక్కిం, అరుణాచల్‌లో జూన్ 2నే ఓట్లలెక్కింపు

### మార్పుచేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, మార్చి 17:** అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలశాసనసభ ఎన్నికల షెడ్యూలులో కీలక మార్పులు జరిగాయి. వాస్తవానికి ఈరెండు రాష్ట్రాల అసెంబ్లీ ఓట్ల లెక్కింపు లోక్‌సభతోపాటే జూన్4న చేపట్టనున్నట్లు ఈసీ శనివారం ప్రకటించింది. అయితే వీటి అసెంబ్లీల గడువు జూన్‌రెండుకే ముగియనుంది. దీనితో జూన్ 4న బదులు జూన్‌రెండునే ఈరాష్ట్రాల్లోకౌంటింగ్ చేపట్టి మొత్తంప్రక్రియను పూర్తిచేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇక్కడి పార్లమెంటు స్థానాల ఓట్లలెక్కింపులో ఎలాంటి మార్పులు లేవని ఇసి తెలిపింది.60 సీట్లు ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏప్రిల్ 19న ఒకేదశలో పోలింగ్ నిర్వహించనున్నారు. బిజెపి, నేషనల్ పీపుల్స్ పార్టీ ఒక స్వతంత్రుడితోకూడిన ఎన్డీయే కూటమి పాలన ఉంది. సరిహద్దుప్రాంత అభివృద్ధిమౌలిక సదుపాయాలు ఎన్నికల్లో ప్రచార అజెండాలుగా ఉన్నాయి. సిక్కింలో అయితే మొత్తం 32 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈరాష్ట్రంలోనూ ఏప్రిల్ 19న ఒకేదశలో పోలింగ్ షెడ్యూలు విడుదలయింది. బిజెపి, సిక్కిం క్రాంతికారి మోర్చాలతోకూడిన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. మహిళా సంక్షేమ పథకాలు, అవినీతి రెండు అంశాలను ప్రచారాస్త్రాలుగా పార్టీలు మలుచుకుంటున్నాయి.

## బీహార్ లోక్‌సభ ఎన్నికలు ఎప్పుడూ ప్రత్యేకమే

### ఏడుదశల్లోను పోలింగ్ నిర్వహణ



**పాట్నా,మార్చి 17:** సార్వత్రిక ఎన్నికలకు నగారో మోగడంతో ఒక్కొక్కరాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రత్యేకతలు బయటికొస్తున్నాయి. బీహార్‌లోని మొత్తం 40 నియోజకవర్గాలకు ఏడుదశల్లోను అంటే 40 రోజులూ పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19నుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఏడు విడత లపోలింగ్‌ను ఎన్నికల సంఘంప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల షెడ్యూలులో బీహార్‌కు ఉన్న ప్రత్యేకతే వేరు. 40 నియోజకవర్గాలకు ఏడుదశల్లోను పోలింగ్ జరుగుతుంది. మొదటి విడత ఏప్రిల్ 19న ఔరంగాబాద్, గయా, నవాడా, జాముయికి జరుగుతుంది. రెండోదశ ఏప్రిల్ 26న కిషన్‌గంజ్, కతిహార్, పూర్నియా, భాగల్పూర్, బంకాల్లో పోలింగ్ ఉంటుంది. మూడోదశ మే ఏడవ తేదీ ఝంఝర్‌పూర్, సుపాల్, అరారియా, మాధేపురా, ఖగారియాల్లో ఉంటే నాలుగోదశ మే 13న దర్బంగా ఉజియార్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్,ముంగేర్‌లలో పోలింగ్ జరుగుతుంది. ఐదోదశ మే 20వ తేదీ సీతామర్హి, మధుబిన, ముజఫరాపూర్, సరన్, హాజీపూర్‌లలో ఉంటే ఆరోదశ మే 25న వాల్మీకినగర్, పశ్చిమ్‌చంపారన్, పూర్వీచంపారన్, షెయోహార్, వైశాలి, గోపాల్‌గంజ్, సివాన్, మహారాజ్‌గంజ్‌లలో జరుగుతుంది. ఇక చివరిగా ఏడోదశలో నలంద, పాట్నాసాహిబ్, పాటలీపుత్ర, అర్రా, బక్సర్, ససారాం, కరకట్, జహనా బాద్‌లలో ఉంటాయి. 2019లో కూడా బీహార్‌లో ఏప్రిల్ 22నుంచి మే 19వరకూ మొత్తం ఏడుదశల్లోను పోలింగ్ జరిగింది. బీహార్ సిఎం యూటర్న్ తీసుకుని మళ్లీ ఎన్డీయేలో చేరడంతో ఈసారి ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్‌కుమారుడు తేజస్వియాదవ్ నాయకత్వంలోని ఆర్జేడీతోపాటు కాంగ్రెస్ పార్టీనుంచి ఈసారి గట్టిసవాల్ ఎదురవుతోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి 22 సీట్లు గెలుచుకోగా జెడియు 16 సీట్లు గెలిచింది. రెండుపార్టీలు కూటమిగా ఆ ఎన్నికల్లో పోటీ చేసాయి. ఎన్నికల ఫలితాల తర్వాత బీజెపి సీనియర్ మిత్రపక్షంగా జెడియు అవతరించింది. ఎన్డీయేలో భాగమైన ఎల్జేపీ ఆరుసీట్లు గెలిచింది. మహాఘటబంధన్‌లో ఉన్న కాంగ్రెస్ బీహార్‌లో ఒక్కసీటు మాత్రమే గెలిచింది. 23.58 శాతం ఓట్లతో బిజెపి ఒకటోస్థానంలో నిలిచింది. ఈసారి నితీష్‌కుమార్ పార్టీతో పొత్తుతో బిజెపి బరిలోకి దిగుతోంది.

## నాలుగు నెలలుగా ఆచూకీలేని బ్రిటన్ యువరాణి!

**లండన్, మార్చి 17:** బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు కలవరం పుట్టిస్తున్నాయి. కొద్దిరోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయటి ప్రపంచానికి కనిపించడంలేదు. ఆమె అదృశ్యంపై రోజుకోప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తికడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్‌ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతిలో ఉన్నారని, త్వరలోనే విధుల్లోకి వస్తారని తెలిపింది. కానీ ఆమె బాహ్యప్రపంచానికి గత నాలుగునెలలుగా కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని రకరకాలుగా పుకార్లు బయలుదేరాయి. కెన్సింగ్టన్ పాలెస్ విడుదలచేసిన ఎడిటెడ్ ఫోటోతో అవి మరింత తీవ్రం అయ్యాయి.

అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ ఒక సంచలన కథనం కూడా వెల్లడించింది. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలామంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడంలేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్‌ప్రకటన వచ్చేవరకూ ఆమె సర్జరీగురించి వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంతమందికి మాత్రమే తెలుసు.



వారుమాత్రం నోరువిప్పడం లేదని దీనితో అంతా అయోమయంగా ఉందని ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్లు న్యూయార్క్‌పోస్టు కథనం ప్రచురించింది. కింగ్ ఛార్లెస్–3, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌నను కలుస్తున్నారని, ఆమె ఆరోగ్యపరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పారు. ఆమె త్వరలోనే ప్రజల ముందుకువస్తారని అధికారిక వర్గాలద్వారా తమకు సమాచారం ఉందని ది సండే టైమ్స్ వెల్లడించింది. ఆసమయంలోనే ఆమె తన ఆరోగ్యపరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రాజకుటుంబం త్వరలో ఆమె ఫోటోను కూడా విడుదలచేయనున్నట్లు తెలుస్తోంది.

## నేను గెలవకపోతే అమెరికాలో 'రక్తపాతమే'

### మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 17:** అమెరికా అధ్యక్ష పీఠం కోసం జో బైడెన్‌తో పోటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబరు 5న జరగబోయే ఎన్నికలకు యుఎస్ చరిత్రలో నిలిచిపోనున్నాయని అన్నారు. తాను తిరిగి అధికారంలోకి రాకపోతే దేశంలో 'రక్త పాతం' మొదలవుతుందని పేర్కొన్నారు. బైడెన్ విధానాలను విమర్శిస్తూ ఒహైయోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**చైనా కార్లను అనుమతించబోం..**

మెక్సికోలో కార్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటున్న చైనా నిర్ణయాన్ని ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే అక్కడ ఉత్పత్తయ్యే కార్లను అమెరికాలో విక్రయించడానికి అనుమతించబోనని తెలిపారు. 100 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని చెప్పారు. పరోక్షంగా బైడెన్ వాహన పరిశ్రమ విధానాలను లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసారి తాను గెలవకపోతే.. బహుశా అమెరికాలో మరోసారి ఎన్నికలు ఉండబోవని అన్నారు.

**ఆయన ఉద్దేశం వేరు.. ట్రంప్ బృందం వివరణ**

ట్రంప్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావటంతో ఆయన ఎన్నికల ప్రచారం బృందం అధికార ప్రతినిధి కారోలిన్ లీవిట్ వివరణ ఇచ్చారు. బైడెన్ విధానాల వల్ల అమెరికా వాహన పరిశ్రమలో 'ఆర్థిక రక్తపాతం' మొదలవుతుందనే కోణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. మరోవైపు ప్రస్తుతం జైలులో ఉన్న తన మద్దతుదారులకు ట్రంప్ సానుభూతి ప్రకటించారు. గత అధ్యక్ష ఎన్నికల సమయంలో క్యాపిటల్ హిల్‌పై దాడి ఘటనలో అరెస్టయిన వారిని ఆయన 'బందీలు'గా, 'దేశభక్తులు'గా అభివర్ణించడం గమనార్హం.

**మరోసారి హింసను ప్రేరేపిస్తున్నారు: బైడెన్ బృందం**

ట్రంప్ వ్యాఖ్యలను బైడెన్ ప్రచార బృందం తప్పుబట్టింది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన ఆయన మరోసారి రాజకీయ హింసకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించింది. ఆయన ప్రతీకారాన్ని, అతివాదాన్ని ఓటర్లు మరోసారి ఓడిస్తారని వ్యాఖ్యానించింది. అధ్యక్ష అభ్యర్థిత్వానికి కావాల్సిన ప్రతినిధుల మద్దతును డెమోక్రాటిక్ పార్టీ తరఫున జో బైడెన్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ సాధించిన విషయం విదితమే. నవంబరులో జరగబోయే ఎన్నికల్లో వీరు తలపడనున్నారు.

**ట్రంప్‌నకు నా మద్దతు లేదు: మైక్‌పెన్స్**

ట్రంప్ అభ్యర్థిత్వానికి తాను మద్దతు ఇవ్వడం లేదని ఆయన సొంత పార్టీ కీలక నేత మైక్ పెన్స్ తెలిపారు. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్ అనేక విషయాల్లో పార్టీ విధానాలకు కట్టుబడలేదని వ్యాఖ్యానించారు. తనకు, ట్రంప్‌నకు మధ్య చాలా వ్యత్యాసముందన్నారు. తాను ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాజ్యాంగానికి లోబడే పనిచేశానన్నారు. ఎక్కడా ఒత్తిళ్లకు తలొగ్గి దారి తప్పలేదని.. అందుకు తాను గర్విస్తున్నానని తెలిపారు.

ట్రంప్ హయాంలో పెన్స్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విషయం విదితమే. ఈసారి అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడ్డ వారిలో ఆయన కూడా ఉన్నారు. కానీ, ప్రైమరీ ఎన్నికలు ప్రారంభం కావడానికే ముందు రేసు నుంచి వైదొలిగారు.

గత ఎన్నికల సమయంలో ఫలితాల తర్వాత ట్రంప్ అనుసరించిన వైఖరి, ఆయన మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడికి దిగడాన్ని పెన్స్ తీవ్రంగా తప్పుబట్టిన విషం తెలిసిందే.

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా హోసబలే!

**నాగ్‌పూర్, మార్చి 17:** బిజెపి సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ కార్యవర్గ సమావేశాలు మూడురోజులపాటు నాగ్‌పూర్‌లో జరిగాయి. ఈ సమావేశంలోనే కార్యవర్గంలోకి ప్రతినిధులను కూడా ఎన్నుకున్నారు. 2021 నుంచి ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న దత్తాత్రేయ హోసబలేను మరో మూడేళ్లకాలానికి ఎన్నుకున్నారు. ఈనెల 15వ తేదీ నాగ్‌పూర్‌లో ప్రారంభించిన అఖిలభారత ప్రతినిధుల సభ 17వ తేదీతో ముగిసింది. ఈ సమావేశాల్లోనే ఆర్ఎస్ఎస్ అఖిలభారతీయ ప్రతినిధులనుంచి కొత్తవారిని ఎంపికచేసారు.అయితే ఇప్పటికే కొనసాగుతున్న దత్తాత్రేయ హోసబలేను సర్‌కార్యవాహ్‌గా ఎంపికచేసారు. ఆర్ఎస్ఎస్ పాలనా పరంగా హెడ్‌గా దత్తాత్రేయ వ్యవహరిస్తారు. సంఘ్ రోజువారి కార్యకలాపాలు అన్నింటినీ ఆయనే పర్యవేక్షిస్తారు. ఇప్పటివరకూ ఏడుగురు సర్‌సంఘ్‌చాలక్‌లు, 14 మంది సర్‌కార్యవాహక్‌లు సంఘ్‌లోపనిచేస్తున్నారు. ప్రస్తుతం డా.మోహన్ భగవత్ ఆర్ఎస్ఎస్ చీఫ్ అంటే సర్‌సంఘ్‌చాలక్‌గా ఉంటే దత్తాత్రేయ సర్‌కార్యవాహ్‌గా కొనసాగుతారు. దత్తాజీగా పిలుచుకునే హోసబలే 1954 డిసెంబరు ఒకటవ తేదీ ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. శివమొగ్గ



జిల్లా సోరబా తాలూకా హోసబలే గ్రామంలో జన్మించిన దత్తాజీ కుటుంబంలో అనేకమంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలుగా ఉన్నారు. ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, తమిళ్, మరాఠి, కన్నడ భాషలను ధారాళంగా మాట్లాడే హోసబలే ఇంగ్లీషులో పిజి చేసారు. 13వ ఏటనే ఆర్ఎస్ఎస్ వలంటీరుగా జీవితం ప్రారంభించారు. ఎబివిపిలో 1972లోఓ చేరారు. జెపి ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. నాగ్‌పూర్ ఎబివిపి అధిపతిగాపనిచేసారు. 2003లో మేధావుల విభాగం ఇన్‌ఛార్జిగా ఉన్న హోసబలే 2004లో మేధావుల విభాగంలో రెండో వ్యక్తిగా నిలిచారు. అప్పటినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడుతున్నారు.

## పాకిస్థాన్ సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి!

### పలువురు సైనికులు మృతి.. ఆరుగురు ఉగ్రవాదులు హతం



**ఇస్లామాబాద్, మార్చి 17:** వాయువ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఏకంగా సైనిక స్థావరంపైనే ఆత్మాహుతి దాడి చేశారు. భారీగా పేలుడు పదార్థాలను అమర్చిన వాహనంతో సైనిక పోస్టును ఢీకొట్టారు. ఈ ఘటనలో పలువురు సైనికులు చనిపోయారు. ఆ తర్వాత భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు. వారిలో కొందరు బాంబులు అమర్చిన ఆత్మాహుతి దాడి జాకెట్లను ధరించినట్లు గుర్తించారు. కొత్తగా ఏర్పాటు చేసిన జైషే ఫునాసనే మహమ్మద్ సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది.

బాంబు పేలుడులో ఐదుగురు సైనికులు.. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఆఫీసర్లు చనిపోయినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. మిలిటరీ పోస్టుకూడా ఒకవైపు పూర్తిగా కూలిపోయిందని తెలిపింది. ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసీఫ్‌అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు.


## అఫ్ఘానిస్థాన్‌లో ఘోర రోడ్డుప్రమాదం

### 21 మందిమృతి

**కాబూల్, మార్చి 17:** ఆఫ్ఘనిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు ఓ ఆయిల్‌ట్యాంకర్‌పైకి దూసుకుపోయింది. ఈఘటనలో 21మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. హెల్మండ్ ప్రావిన్స్‌లోని గెరాష్క్ జిల్లాలో ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఓ బస్సు ప్రయాణీకులతో కాందహార్ నుంచి హీరత్ ప్రావిన్స్‌కు వెళుతోంది. ఈ క్రమంలో గెరాష్క్‌జిల్లాలో జాతీయ రహదారిపైకి రాగానే బస్సును ఓ బైక్ ఢీకొట్టింది. దీనితో బస్సు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న ఆయిల్ ట్యాంకర్‌పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

## గుజరాత్ వర్సిటీలో విదేశీ విద్యార్థులపై దాడి

### ఐదుగురికి తీవ్రగాయాలు



**అహ్మదాబాద్, మార్చి 17:** యూనివర్సిటీ క్యాంపస్‌లో నమాజ్ చేస్తున్నారన్న అక్కసుతో విదేశాలకు చెందిన విద్యార్థులపై మూకదాడి జరిగింది. కాగా ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరంతా కూడా ఆఫ్ఘనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇతర ఆఫ్రికా దేశాలకు చెందిన వారుగా అధికారులు గుర్తించారు. యూనివర్సిటీ హాస్టల్‌లో ఈ విద్యార్థులు రంజాన్ కావడంతో ప్రార్థనలు చేసుకుంటున్నారు. నమాజ్ చేసారన్న అభియోగాలపై గుర్తుతెలీని అల్లరిమూక వీరిపై దాడికి దిగింది. దర్యాప్తును వేగవంతం చేయాలని, నిష్పాక్షిక దర్యాప్తుచేయాలని నిందితులను గుర్తించి వెంటనే వారిని అరెస్టుచేయాలని హోంమంత్రి హర్ష్‌సంఘ్వి పోలీస్ అధికారులను ఆదేశించారు. విదేశాంగశాఖకూడా గుజరాత్ ప్రభుత్వంతో టచ్‌లోకి వచ్చింది. విదేశీ విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని వెల్లడించింది. వర్సిటీ అహ్మదాబాద్ క్యాంపస్‌లో మసీదు లేదని, అందువల్లనే వారంతా హాస్టల్‌వద్దకు చేరి తరావీ నిర్వహించారని రంజాన్ మాసం సందర్భంగా వీరు ఈ నమాజ్‌లు చేసుకోవడం పరిపాటి అని వెంటనే సాయుధ దుండగులు కర్రలు, కత్తులతో హాస్టల్‌పైకి దాడిచేసారని, వారి గదులను ధ్వంసంచేసారని, వారిపై దాడికి దిగారని వారు ఆరోపించారు. ఈ గుంపును హాస్టల్‌సెక్యూరిటీ గార్డు అడ్డుకున్నాడని అయినా విఫలం అయిందని అన్నాడు. అల్లరిమూకలో కొందరు నినాదాలుచేసారని, హాస్టల్‌లో నమాజ్‌కు వీళ్లకు ఎవరు అనుమతిచ్చారని అరిచారని గదుల్లోకి చేరి కూడా మమ్మల్ని కొట్టారని వారు ఆరోపించారు. ల్యాప్‌టాప్‌లు బద్దలు కొట్టారని, ఫోన్లు, బైకులు ధ్వంసంచేసారని అన్నారు. శ్రీలంక, అఫ్ఘనిస్తాన్, తుర్కుమెనిస్తాన్, మరో రెండు ఆఫ్రికా దేశాలనుంచి వచ్చినవారు గాయపడ్డారన్నారు. పోలీసులు వచ్చేసరికి ఈ అల్లరిమూక అక్కడినుంచి పరారయిందన్నారు. హాస్టల్‌లో ఉన్న వీరిపైకి రాళ్లు విసిరి వారిని బూతులు తిట్టడం కూడా కనిపించింది.

మొత్తం 300 మందికిపైగా విదేశీ విద్యార్థులున్నారు. వీరంతా ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఆఫ్రికా దేశాలనుంచి వచ్చినవారేనని రంజాన్‌కోసం హాస్టల్ టెర్రేస్‌పైన నమాజ్ చేసుకుంటున్నారన్నారు. కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి అనుమతులు ఎవరిచ్చారంటూ ఘర్షణకు దిగారు. అక్కడినుంచే వివాదం పెరిగింది. పోలీస్ అధికారులు స్పాట్‌కు వెళ్లి మొత్తంపరిస్థితిని అదుపులోకితెచ్చారు. మొత్తం తొమ్మిదిబృందాలను గాలింపుకోసం నియమించారు. ఒకవ్యక్తిని గుర్తించామని, మొత్తం 25 మందిపై ఫిర్యాదును రిజిస్టరు చేసామన్నారు. విడియోలను కూడా పరిశీలిస్తున్నామని ఈ సంఘటనలో పాల్గొన్నవారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ప్రస్తుతంపరిస్థితి అదుపులోనే ఉందని పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు. గుజరాత్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా.నీర్జా ఎ గుప్తా మాట్లాడుతూ కొందరు గుర్తుతెలీని దుండగులు, విదేశీ విద్యార్థులమధ్య ఘర్షణ జరిగిందని ఈసంఘటనపై మొత్తం పోలీసు దర్యాప్తుజరుగుతోందన్నారు.

## ఆసీస్ విదేశాంగమంత్రి స్వలింగ వివాహం



**కాన్‌బెర్రా, మార్చి 17:** ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ దేశంలోనే తొలి స్వలింగ మహిళా పార్లమెంటేరియన్. ఆమె తన భాగస్వామి సోఫీ లౌఖెటో దాదాపు రెండు దశాబ్దాలుగా కలిసిఉంటోంది. తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. తనకుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో విదేశాంగ మంత్రి వాంగ్ స్వలింగ వివాహంచేసుకున్నారు. ఇలా తమ వివాహం తమ కుటుంబసభ్యుల సమక్షంలో జరగడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని తెలిపింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ జంట దక్షిణ ఆస్ట్రేలియా రాజధాని ఆడిలైడ్‌లోని వైనరీలో గత రెండు దశాబ్దాలుగా కలిసే ఉన్నారని, ఇప్పుడే పెళ్లితో ఒక్కట య్యారని స్థానిక మీడియా వివరించింది. ఇక వాంగ్‌సెనేట్‌లో దక్షిణ ఆస్ట్రేలియా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

2002 నుంచి లేబర్ సెనేటర్‌గా ఆస్ట్రేలియా కేబినెట్‌పదవిని పొంది తొలి ఆసియా వ్యక్తిగా వాంగ్ నిలిచింది. అయితే 2017లోఓ ఆస్ట్రేలియాలో స్వలింగ వివాహం చట్టబద్ధం అయింది. ఈనేపథ్యంలో తమ వివాహాన్ని బహిరంగంగా వెల్లడించింది వాంగ్. ఆస్ట్రేలియాలో దాదాపు 1997వరకూ అన్నిరాష్ట్రాల్లో స్వలింగ సంపర్కంని నేరంగా భావించేంది. ఇపుడు చట్టబద్ధం అయింది.

## రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి సత్తా చూపడానికి వ్యూహరచన చేయడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈనెల 19న న్యూఢిల్లీలో సమావేశం కాబోతున్నది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మేనిఫెస్టోకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడటంతో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికకు తుది మెరుగులు దిద్దుతోంది. 19న జరుగబోయే సిడబ్ల్యుసి సమావేశం లోక్‌సభ ఎన్నికల ముందు జరిగే చివరి సమావేశం కాగలదు. కాంగ్రెస్ అనేక హామీలను లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించేందుకు ఇప్పటికే ప్రకటించింది. పేద మహిళలకు రూ. లక్ష ఇవ్వడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రస్తుత రిజర్వేషన్ గరిష్టపరిమితి పెంచడానికి రాజ్యాంగ సరవణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అసంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక భద్రత కలిప్పండచం వంటి మేనిఫెస్టోలో ఉన్నాయి.

# అధికారం ఉందని అహంకారం తగదు

## సిఎం రేవంత్‌రెడ్డిపై ఈటల ధ్వజం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అభ్యర్థి ఇటల రాజేందర్

**హైదరాబాద్ (నాచారం), మార్చి 17, ప్రభాతవార్త:** సీఎం రేవంత్ రెడ్డిపై బిజెపి మల్కాజి గిరి అభ్యర్థి ఇటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నోరు ద్గర పెట్టు కొని మాట్లాడు మోదిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం నాచారంలో మేడ్చల్ జిల్లా బీజేపి ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అభ్యర్థి ఇటల మాట్లాడుతూ అధికారం ఉందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. బిల్డర్లను, వ్యాపారవెత్తలను బెదిరింపులకు గురి చేస్తూ బ్లాక్ మేయిల్ చేస్తున్నారని ఈయన వసూళ్ల చిట్టా రికార్డు అవుతుందని ఇది ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే తరహాల్లో మాట్లాడితే గత పాలకులకు పట్టిన గదే ఇయనకు పడుతుందని మండిపడ్డారు. ఫోన్ ట్యాంపరింగ్ చేస్తున్నారని మండి పడ్డారు.

నడమంత్రపు సిరిలాగా సీఎం పదవి వచ్చిన రేవంత్ రెడ్డిమోదిపై రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇటీవల నగరానికి వచ్చిన ప్రధాన మంత్రి మోదితో సీఎం కలిసి తమకు మోది పెద్దన్న అన్నారని, ఆయన ఆశీర్వాదం ఉంటే రాష్ట్రం అభివృద్ది చెందుతుందని చెప్పాడం జరిగిందని ఆవెంటనే మోదిని ఎలా విమర్శిస్తారని ఎద్దేవ చేశారు. ఎన్నోఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫైఓవర్ల కోసం 175 ఎరకాల రక్షణ భూమిని మోది కెటాయించాలరని చెప్పిన రేవంత్‌రెడ్డి అదే నోటితో ప్రధానిని తిడుతున్నారని మండిపడ్డారు. గతంలో మాజీ సీఎం కూడా ఇదే రీతిలో మాట్లాడారని మండి పడ్డారు. కేసీఆర్ ఫోన్ ట్యాంపరింగ్ చేశారని విమర్శించిన రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాంపరింగ్ చేస్తున్నట్లు తమకు తెలిసిందని మరో సారి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చినా ఎన్ని డబ్బులు ఖర్చుచేసినా గెలిచేది బీజేపీనే అని ఇటల రాజేందర్ పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు బిజేపీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతి కేవలం మాటలతోనే పబ్బంగడుపుతఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చ అద్యక్షురాలు శిల్పారెడ్డి, ఎస్సీ మోర్చ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, జిల్లా నాయకులు బాలచందర్, ఎంప్లా పద్మారెడ్డి, గోపాల్ గౌడ్, అనితా రెడ్డి, స్థానిక కాలనీవాసులు దత్తారెడ్డి రాగిరిమోహన్ రెడ్డి రమేష్‌వర్మ, వెంకటేశ్వర్ రావు, దామోదర్ రెడ్డి, అశోక్‌రెడ్డి, ఐలేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావున

## కాంగ్రెస్ పార్టీ విధానాలే బిజెపికి బలం

### మళ్లీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు

### సిపిఐ, సిపిఎంకు చెరో సిట్ కేటాయించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

**శంషాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్‌పార్టీ అవలంభిస్తున్న ఏకపక్ష విధానాల వల్లనే బిజెపి బలపడుతుందని బిజెపిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్‌పార్టీ అని న పక్షాలను కలుపుకుని ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూసమనేని సాంబశివరావు పేర్కొన్నారు. శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. దేశలో 400 సీట్లకు పైగా సాధించి అధికారంలోకి వస్తామని చెబుతున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని అడ్డుకోవడానికి సెక్యులర్ పార్టీలన్నీ ఏకం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ముందుకు పోతేనే అది సాధ్యపడుతుందని అన్నారు. దేశంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మతత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించి అధికారంలోకి వస్తుందని అన్నారు. రామమందిర నిర్మాణం పూర్తి కాకుండా దాని ప్రారంభించి అక్షింతలు ప్రతి ఇంటికి చేరేలా చేసి ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని సాంబశివరాము అన్నారు. గతంలో కూడా సర్జికల్ స్ట్రైక్స్ చేసే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుంటున్నారని ఆరోపిం చారు. ప్రజా సమస్యలను అభివృద్ధిని గాలికి వదిలి కేవల సెంటిమెంటును ఆధారంగా చేసుకుని అధికార పిఠా న్ని అధిరోహిస్తున్నదని సెక్యులర్ వాదులందరూ ఏకమై బిజెపిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిపాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఆ పార్టీ నాయకులు సయ్యద్ అప్సర్ యాదగిరి రెడ్డి యాదయ్య నర్రాగిరి రాచమల్ల యాదగిరి రామస్వామి శేఖర్‌రెడ్డి బద్దుల జంగయ్య రామకృష్ణ ప్రభుత లింగం, నీలమ్మ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌ఆర్టీసిలో భారీగా ఉద్యోగాల భర్తీ

### 3,035పైగా పోస్టుల నియామకానికి కసరత్తు

### ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** టీఎస్‌ఆర్టీసీ త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీ చేపట్టనుంది. దాదాపు 3035కు పైగా పోస్టుల నియామకం చేపట్టేందుకు ఆర్టీసీ యాజమాన్యం పంపిన ప్రతిపాదనల పరిశీలన ప్రభుత్వ తుది దశలో ఉంది. కాగా, ప్రభుత్వం భర్తీ చేయనున్న ఖాళీల జాబితాలో అత్యధికంగా 2 వేల డ్రైవర్ పోస్టులు ఉన్నట్లు ఆర్టీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్టీసీలో గత పదేళ్లుగా కారుణ్య నియామకాలు మినహా మరే ఇతర నియామకాలు జరుగలేదు. ఏటా ఉద్యోగుల పదవీ విరమణలతో ఖాళీలు ఏర్పడి ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై పని భారం పెరుగుతోంది. మరోవైపు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల సంఖ్య రోజుకు దాదాపు 15 లక్షలకు పైగా పెరిగింది. దీంతో పాటు ఆక్యుపెన్సీ రేషియో సైతం 65 శాతం నుంచి 100 శాతానికి చేరుకుంది. దీంతో సిబ్బంది అదనంగా మరికొన్ని గంటలు పని చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్టీసీలో మూడు వేల పోస్టుల భర్తీ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ఈ పోస్టుల భర్తీతో ఆర్టీసీపై వేతనాల రూపంలో ప్రతీ నెలా రూ.8.40 కోట్లు, ఏడాదికి రూ.100 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందని సంస్థ లెక్క కట్టింది. అయినప్పటికీ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. మరోవైపు, ఆర్టీసీ కొత్తగా భర్తీ చేయనున్న 3 వేలకు పైగా పోస్టులలో మూడింట రెండొంతులు అంటే 2000కు పైగా డ్రైవర్ పోస్టులే ఉన్నాయి. దీంతో అత్యధికంగా కొత్త డ్రైవర్ల వేతనాల కింద ఏడాదికి రూ.65.29 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు. కాగా, ప్రస్తుతం ఆర్టీసీలో ప్రస్తుతం 42 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో డ్రైవర్లు 14,474 మంది కాగా, కండక్టర్లు 17,410 మంది ఉన్నారు. వీరు కాకుండా సంస్థ ప్రైవేటు వ్యక్తుల నుంచి కాంట్రాక్టు పద్దతిన తీసుకుని నడిపిస్తున్న అద్దె బస్సుల్లో ఆర్టీసీ నుంచి కేవలం కండక్టర్ మాత్రమే ఉంటాడు. ఆ బస్సుల్సిన అద్దెకిచ్చే యజమాని నుంచే ప్రైవేట్ డ్రైవర్ ఉంటారు. ఆర్టీసీ ఇటీవల తీసుకుంటున్న అద్దె బస్సులు సైతం ఎలక్ట్రిక్ బస్సులే కావడం విశేషం.

టీఎస్‌ఆర్టీసీ త్వరలో చేపట్టనున్న ఖాళీగా ఉన్న పోస్టులలో డ్రైవర్ 2000, శ్రామిక్ 743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్) 114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) 84, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 23, మెడికల్ ఆఫీసర్ 14, సెక్షన్ ఆఫీసర్ (సివిల్) 11, ఎకౌంట్స్ ఆఫీసర్ 6 ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు.

అయితే, తాజాగా, పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ ముగిసిన తరువాతనే నియామక ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రూ.79.57 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, మార్చి 17, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం రూ.79.57 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్తర్వులు ఈనెల 15న జారీ అయినట్లు ఆయన పేర్కొనా న్రు. రెండు నియోజకవర్గాల్లో మొత్తం 50 పనులు నిరి ్మంచడం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు, దిర్శించర్ల వరకు ఆర్‌అండ్‌బి తారు రోడ్డు నిర్మాణం కోసం, అలాగే రూ.2.80 కోట్లతో కల్మల్‌చెరువు నుండి గానుగబండ వరకు తారు రోడ్డు నిర్మాణం, అలాగే రూ.2.80 కోట్లతో అలింగాపురం నుండి హనుమంతులగూడెం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రూ.84 లక్షలతో హనుమంతులగూడెం నుంచి సోమ్లతండా వరకు రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు నుండి బొత్తలపాలెం వరకు రహదారి నిర్మాణం, అలాగే రూ.4.20 కోట్లతో కల ్మల్ చెరువు నుండి పాలకీడు సబ్‌స్టేషన్ వరకు తారు రోడ్డు నిర్మాణం, మరో రూ.3.50 కోట్లతో గానుగబండ నుండి హనుమంతులగూడెం వరకు రూ.1.40 కోట్లతో గానుగబండ ఉన్నత పాఠశాల నుండి పరెడ్డిగూడెం వరకు, అలాగే రూ.3.15 కోట్లతో పొనుగోడు నుండి అప్పన్నపేట వరకు రూ.50 లక్షలతో పొనుగోడు పాత బ స్టాండ్ నుండి మెయిన్ రోడ్డు వరకు, అలాగే రూ.70 లక్షలతో మల్లయ ్యగూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు, అలాగే రూ.1.80 కోట్లతో ముసిఓడ్డుసింగారం నుండి రోళ్లవారిగూడెం వరకు తారు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైనట్లు తెలిపారు.

## దేవాదాయ శాఖ అర్చకులు, సిబ్బందికి వేతనాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బందికి ప్రభుత్వం వేతనాలను విడుదల చేసింది. ఈ మేరకు రూ.46,81 కోట్లను మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు విడుదల చేశారు. గత కొన్ని నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని దేవాదాయ శాఖ అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు తమకు రావాల్సిన వేతనాలు సంబంధించిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. కాగా, దేవాదాయ శాఖ కమిషనర్‌గా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ కుమార్ దేవాదాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత విశ్రాంత అధికారులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అనిల్‌కుమార్ సైతం తన పదవికి రాజీనామా సమర్పించారు.

## విస్తరణకు రూ.750 కోట్లతో మదర్ డెయిరీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త** :వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రముఖ పాల సరఫరాదారు మదర్ డెయిరీ కొత్తగా 750 కోట్ల రూపాయల మేర మూలధన వ్యయం కింద పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌లో దాదాపు 525 కోట్ల రూపాయల పెట్టుబడితో పెద్ద డెయిరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

దీంతో రోజుకు 10 లక్షల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేయవచ్చు. డెయిరీకి చెందిన ప్లాంట్ల సామర్థ్యాలను విస్తరించేందుకు 100 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. అలాగే పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ కోసం రెండు కొత్త ప్లాంట్లను సైతం నెలకొల్పనుంది. వినియోగదారులకు చేరువయ్యేందుకు కీలక ప్రాంతాల్లో ఉన్న డెయిరీతో పాటు, పండ్లు, కూరగాయల సామర్థ్యాలను మెరుగు పర్చేందుకు ఈ మొత్తాన్ని వ్యయం చేయనున్నట్లు మదర్ డెయిరీ ఎండి మనీష్ బందిష్ వెల్లడించారు. త్వరలో సఫాల్ బ్రాండ్ కింద 125 కోట్ల రూపాయల పెట్టుబడితో కర్నాటకలో కొత్త పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించాలని ప్రణాళిక వేస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం సంస్థకు డెయిరీకి సంబంధించి 9 సొంత ప్రాసెసింగ్ ప్లాంట్లు ఉన్నాయన్నారు. మొత్తం రోజుకు 50 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాల ప్రాసెసింగ్ సమార్థ్యం ఉందని చెప్పారు. అలాగే నాలుగు హార్టీకల్చర్ ప్లాంట్లు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఏప్రిల్ 3 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

### 19 కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త** :రాష్ట్రంలో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 3వ తేదీ నుంచి జవాబు పత్రాలు మూల్యాకనం ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో 19 కేంద్రాల్లో టెన్త్ మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 3వ తేది నుంచి 11వ తేది వరకు మూల్యాంకనం కొనసాగించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు మూల్యాంకనంతో పూర్తిచేసి మే మొదటి వారంలో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో నకిలీ ఎరువులు

### కంపోస్టు పేరుతో ఇసుక అమ్మకం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త** :రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ ఎరువుల దందా సాగుతోంది. కొన్ని ఫెర్టిలైజర్ షాపుల నయా దందాతో రైతులు నష్టాలపాలవుతున్నారు. వీటిని కొనుగోలు చేస్తున్న కొందరు రైతులు వాటిని పంటలకు వేసినా అవి పని చేయక మోసపోతున్నారు. కొన్ని చోట్ల అయితే గడ్డలు కట్టిన యూరియా, ఇంకొన్ని చోట్ల గుళికలు కలిపి కొందరు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను కూడా విక్రయిస్తూ రైతులను మోసగిస్తున్నారు. ఈవిధంగానే కరీంనగర్ జిల్లాల్లో కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫెర్టిలైజర్ షాప్‌లో కంపోస్ట్ ఎరువు అడిగిన రైతులకు గుళికలతో కూడిన కార్బర్ పేరు గల కంపోస్ట్ ఎరువును అంటగడుతున్నట్లు చెబుతున్నారు. వాటిని పొలంలో చల్లగా అది ఎంతకూ కరగకపోవడాన్ని రైతులు గమనించారు. అనుమానం వచ్చిన రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువును నీళ్లలో కలిపి చూసేసరికి పైన లేయర్ పోయి ఇసుక మిగిలడంతో తాము మోసపోయినట్లు గ్రహించారు. వీటిపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు.

## అభ్యర్థుల ప్రకటనలో వెనకబడిన బిఆర్ఎస్

### కొనసాగుతున్న వలసలు

### రెండు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన బిజెపి

### ప్రచారానికి సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం అవుతున్నాయి. ముందుగా అనుకున్నట్లుగానే మార్చి రెండవ వారంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల అమలు శరవేగంగా చేపట్టింది. షెడ్యూల్ ప్రకటనలో అభివృద్ధి పనులకు ఫుల్‌స్టాప్ పెట్టి ఇక ఎన్నికలపై దృష్టి సారించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభ్యర్థుల ప్రకటనలో బీజేపీ ముందు వరుసలో నిలిచింది. నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి సైదిరెడ్డి, భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ తరుపున పోటీ చేయనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో బీజేపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఒక్క నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన సంగతి తెలిసిందే. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. నల్గొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కే.రఘువీర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. భువనగిరి నుంచి కాంగ్రెస్ అధిష్టానం ఆశావాహుల పేర్లను పరిశీలనకు తీసుకుని ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. బీఆర్ఎస్ మాత్రం రెండు లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను నేటికి ప్రకటించలేదు. అభ్యర్థుల ప్రకటనలో బీఆర్ఎస్ వెనుక పడిందనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది. పలువురు అభ్యర్థులను పరిశీలనలోకి తీసుకున్నప్పటికి పోటీ చేసేందుకు ముందుకు రావడం లేదనేది సమాచారం. నల్గొండ ఎంపీ టిక్కెట్ కోసం గుప్తా అమిత్‌రెడ్డి ప్రయత్నించి చివరి దశలో విరమించుకున్నారు. ఆ తరువాత నల్గొండ ఎంపీ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తేర చినపరెడ్డి, రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి పేర్లు తెరపైకి వచ్చాయి. అదేవిధంగా రాంచంద్రనాయక్ పేరు కూడా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తుంది. తేర చినపరెడ్డి మాత్రం బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.



ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కె.భిక్షమయ్యను సత్కరిస్తున్న అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి

# గ్రామీణ బ్యాంకులన్నిటినీ కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలి

### ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 17, ప్రభాతవార్త :** దేశంలో ఉన్న గ్రామీణ బ్యాంకులను అన్నింటిని కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒక వ్యవసాయానికి సంబంధించిన రుణాలను అందించడానికి ప్రత్యేక బ్యాంక్ ఉండాలని, ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎటువంటి వ్యత్యాసం ఉండకుండా, వాణిజ్యబ్యాంకుల ఉద్యోగులతో వ్యత్యాసం లేకుండా సమర్ధవంతంగా బ్యాంకింగ్ సదుపాయాలు అందించే కార్యక్రమంతో ముందుకు సాగుతున్నాయన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యనిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఎపిజివిబిఈయు పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కె.భిక్షమయ్య పదవీ విరమణ సభ ఎపిటిఆర్ఆర్ఈఎ అధ్యక్షుడు బి.రవికాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన పోరాటాల్లో 35 ఏళ్ళ పాటు పోరాటాల్లో బిక్షమయ్య లాంటి నాయకులు విశేషంగా సేవలందించారన్నారు. ఎపిజివిపి ప్రధానంగా బిక్షమయ్య 32 సంవత్సరాలుగా పనిచేస్తూ సంఘ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తూ విజయవంతంగా సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. భారతదేశంలో ఏర్పాటైనా గ్రామీణ బ్యాంకులు మొదటి నుంచి కూడా పోరాటాల నుంచి వచ్చాయని, ఒక ప్రయోగాత్మకంగా వాణిజ్య బ్యాంకుల పనితనాన్ని సహకార బ్యాంకుల కలుపుకుని ఒక కొత్త బ్యాంకింగ్ రంగాన్ని తెవాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగులకు అడహాక్ వేతనాలను అందస్తూ ప్రారంభమైన గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ నేడు ఇతర బ్యాంకులతో సమానంగా సేవలందిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. అదే విధంగా గ్రామీణ బాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ కండీషన్‌లు, ఉద్యోగభద్రత, దేశంలో కార్మిక చట్టాలు అమలు చేయాలని, వాణిజ్య బ్యాంకులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని చేసిన పోరాటాల ఫలితంగా నేడు ఈ రంగంలో పనిచేస్తున్న వారందరికి వేతనాలు కూడా అందుతున్నాయన్నారు. కాగా నేడు గ్రామీణ బ్యాంకులలో పనిచేస్తూ దాదాపు 65వేల మంది పదవీ విరమణ పొందారని, వారికి కూడా వాణిజ్యబ్యాంకుల ఉద్యోగులకు పదవీ విరమణ సందర్భంగా అందించే పెన్షనరీ బెనిఫిట్స్‌ను అందించాలని గత 25 సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా నేడు వారికి అందుతున్నాయన్నారు. గ్రామీణ బ్యాంకులు అనేక దఫాలుగా పని తీరు బాగాలేదు, అవసరం లేదన్న వివిధ కమిటీల ఆలోచన నుంచి వాటిని తిరిగి నిలబెట్టుకోవాలి, గ్రామీణ ప్రాంతాల్లో ఈ బ్యాంకుల సేవలు అవసరమని పోరాడి ఇంకా విస్తృతం చేయాలని పోరాటం చేశామని, దాని ఫలితంగా నేడు దేశంలో వివిధ గ్రామీణ బ్యాంకుల్లో 40కోట్ల మంది ఖాతాదారులకు ఈ రంగంలో పనిచేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు, 90 శాతం ప్రజలు బ్యాంకులు లేనిచోట కూడా విశేషంగా సేవలను అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో ప్రాధాన్యతరంగాల్లో ప్రజలకు వివిధ అవసరాలకు అనుగుణంగా రుణాలను కూడా అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ గ్రామీణ బ్యాంకుల ద్వారా రూ.11లక్షల కోట్ల వ్యాపారం చేస్తున్నామని, అంటే స్టేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి వరుసలో ఆరవ స్థానంలో గ్రామీణ బ్యాంకులు ఉన్నాయని, ఆయా ప్రధాన వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే గ్రామీణ బ్యాంకులు మంచి లాభాల్లో ఉన్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలు, గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు అందించడం పథకాలు అమలు చేయడంలో గ్రామీణ బ్యాంకులే వాణిజ్య బ్యాంకులకంటే ముందుంటాయన్నారు. ముఖ్యం గా గ్రామీణ బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యాన్ని నూటికి నూరు శాతం అమలుచేసి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ కె.ప్రతాపరెడ్డి, ఎపిజివిబిఈయు అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పి.వేణురావు, కెవిఎస్‌విఎన్.రాజు, ఎపిజివి బిఓప అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెకె.మక్కడ్, జి. అప్పల నాయుడుతోపాటు టిజిబి, ఎపిజిబి, సిజిజిబి, ఎస్‌జిబి, ఎల్ఐసి, ఆర్‌బిఐ, నాబార్డు, బిఈఎఫ్ఐ, పెన్ష నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి పాల్గొని భిక్షమయ్యను ఘనంగా సత్కరించారు.

## భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

### సిఎంకు మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు వినతి



సమావేశంలో మాట్లాడుతున్న గోనె ప్రకాశరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 17, ప్రభాతవార్త:** శామీర్‌పేట మండలంలోని బొమ్మ రాశిపేటలో 920 ఎకరాల భూకుంభకోణం జరుగుతున్నదని, ఇందులో చాలా పలుకుబడికలిగిన రాజకీయ బడా నాయకులు, అధికారులు, వ్యాపారస్తులు ఉన్నారని తక్షణమే వేల కోట్ల రూపాయలు విలువగల ఈ భూ కుంభకోణంపై సమగ్రంగా విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మరాశిపేట పరిధిలోని సర్వేనెంబర్లు 323 నుంచి 409 వరకు ఉన్న వాటిలోని 1,049 ఎకరాల భూమిని పార్లమెంట్ మాజీ సభ్యుడు దుగ్గిరాల బలరామకృష్ణ కొంతమంది వద్ద కొనుగోలు చేశారన్నారు. వీరంతా వివిధ కారణాలరీత్యా విదేశాల్లో వ్యాపారాల్లో నిమగ్నమయ్యారని చెప్పారు. దీంతో ఈ భూములపై కొంతమంది కన్నేశారని, హక్కుదారుల రికార్డులను తారుమారు చేసి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారని భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబసభ్యులకు భూములు, ఫాహౌజ్‌లు ఉన్నాయని చెప్పారు. ధరణిలో లోసుగులు ఉన్నాయని గుర్తించిన రేవంత్‌రెడ్డి ధరణి కమిటిని వేశారని రైతు సంఘాల పేరుతో కొందరు బొమ్మ రాశిపేటలో వందల ఎకరాల భూమిని కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల బొమ్మరాశిపేటకు ధరణి కమిటీ వెళ్లిందని, ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి, నిందితులను శిక్షించాలన్నారు.

# వంద రోజుల్లో.. వంద తప్పులు

## పదేళ్ల తర్వాత రైతులకు తిప్పలు

## మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** కాంగ్రెస్ వంద రోజుల పాలనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక ట్వీట్ చేశారు. వంద రోజుల్లో వంద తప్పులు... పదేళ్ల తర్వాత రైతులకు తిప్పలు.. నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, వంద రోజుల్లో.... అబద్దాల హస్తం' ఆయన ట్వీట్ వేదికగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలన తీరుపై తెలంగాణ సమాజం భగ్గుమంటున్నది పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం ఇస్తే.. తెలంగాణను అంధకారంలోకి నెట్టేస్తారా? ప్రశ్నించారు. . వంద రోజుల పాలనలో పచ్చని తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా మార్చింది మీరు కాదా? అని నిలదీశారు. మేరకు తెలంగాణ సమాజం తరఫున కెటిఆర్ వంద ప్రశ్నలు సంధిస్తూ ప్రశ్నల జాబితాను విడుదల చేశారు. రూ.2లక్షల రుణమాఫీ ఏమైందీ? రైతు భరోసా కింద రూ.15వేలు ఇంకెప్పుడు? రైతుబంధును ఎంతకాలం సాగదీస్తారు? వరి పంటకు రూ.500 బోనస్ ఏమైంది? ప్రతి మహిళకు రూ.2500 హామీ మరిచిపోయారా? మూడు నెలలైనా పెన్షన్లను రూ.4000కు ఎందుకు పెంచలేదు? 200 యూనిట్లు దాటితే మొత్తం కరెంట్ బిల్లు ఎందుకు కట్టాలి? దళితబంధు పథకాన్ని ఎందుకు నిలిపివేశారు? తెలంగాణను కరువుకు కేరాఫ్‌గా ఎందుకు మార్చారు? అని ప్రశ్నలు సంధించారు.

# ధరణి పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తాం

## సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** ధరణి పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తామని, అలా చేస్తేనే అసలు విషయం బయట పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు చేతిలో ఉన్న ధరణిని ప్రభుత్వ సంస్థకు అప్పగించామన్నారు. తప్పులకు కారణమైన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ పండుగను కొందరు వ్యాపార వస్తువుగా, ఆటవస్తువుగా మార్చారని సిఎం రేవంత్ ఫైర్ అయ్యారు. బతుకమ్మ, బోనాలు ఆనాదిగా తెలంగాణలో జరుపు కుంటున్న పండుగలు అని చెప్పారు.

# మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా 'ఆర్సీబి'




**న్యూఢిల్లీ, మార్చి 17:** ఐపిఎల్ మొదలయినప్పటినుంచి పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతున్న ఆర్సీబీ జట్టుకు ఎట్టకేలకు ఛాంపియన్ హోదా లభించింది. మహిళల ప్రీమియర్‌లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చరిత్ర సృష్టించింది. డబ్ల్యుపిఎల్ 2024 ఫైనల్‌లో ఢిల్లీ కేపిటల్స్ జట్టును ఓడించి తొలిసారి ట్రోఫీని చేజిక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత ఢిల్లీని 113 పరుగులకే కట్టడిచేసిన బెంగళూరు అనంతరం లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో ఆర్సీబీబెంగళూరుఫ్రాంచైజీ ఖాతాలో తొలిటైటిల్‌చేరింది. టాస్ గెలిచిన ఢిల్లీకేపిటల్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు చెలరేగడంతో ఓదశలో 64/0తో నిలిచింది. అయితే భారీ స్కోరుచేసేలా కనిపించిన ఢిల్లీ అనూహ్యంగా తడబడింది. వరుసగా వికెట్లు కోల్పోయి కనీసం పూర్తికోటాకూడా బ్యాటింగ్‌చేయలేదు. 18.3 ఓవర్లలో 113 పరుగులకు ఆలౌట్ అయింది. ఆర్సీబీ బౌలర్లలో మోలినెక్స్, శ్రేయాంక పాటిల్‌లు 3, ఆశ శోభన రెండు వికెట్లు తీసారు. తర్వాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆచితూచి బ్యాటింగ్‌చేసింది. కావాల్సిన పరుగులు తక్కువే ఉండటంతో ఆజట్టు బ్యాటర్లు సింగిల్స్ తీస్తూస్ట్రైక్ రొటేట్‌చేస్తూ స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లారు. చివరకు 19.3 ఓవర్లలో ఆర్సీబీ రెండు వికెట్లు నష్టానికి మొత్తం లక్ష్యంఛేదించింది. ఆర్సీబీ బ్యాటర్లలో స్మృతి మంధాన 31, సోఫీ డివైన్32, ఎలీస్ పెర్రీ 35 నాటౌట్, రిచాఘోష్ 17 నాటౌట్‌గా రాణించారు. రాయల్‌ఛాలంజర్స్‌కు ఇదే తొలి టైటిల్. ఐపిఎల్‌లో 2008 నుంచి ఆడుతున్నా ఆ జట్టు ఒక్కసారి కూడా ట్రోఫీని దక్కించుకోలేదు. మూడుసార్లు ఫైనల్‌లో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మహిళల ప్రీమియర్‌లీగ్ గత ఏడాదిప్రారంభం కాగా ప్లే ఆఫ్స్ చేరకుండానే ఆర్సీబీ నిష్క్రమించింది. కానీ ఈ సారి మాత్రం టైటిల్ గెలవాలనే కలను సాకారంచేసుకుంది.

# అధికారం పోవడమే కెసిఆర్‌కు పెద్దశిక్ష

## కాళేశ్వరంపై నిపుణుల సలహా మేరకే చర్యలు ఉంటాయి

## ఆర్ఎస్ ప్రవీణ్‌కు టిఎస్‌పిఎస్సీ చైర్మన్ పోస్ట్ ఆఫర్ ఇచ్చా

## కెసిఆర్ నయా నిజాం అయితే, ఖాసింరిజ్వీ ప్రభాకర్‌రావు

## మీట్‌ది ప్రెస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** కెసిఆర్‌కు పదవి పోవడమే పెద్ద శిక్ష, మేము ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు తీసుకోమని, తప్పులు చేసినట్లు విచారణలో తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారుల అందరిపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టమని, అధికారులు తప్పులు విచారణ జరుపుతామన్నారు. ప్రెస్ క్లబ్‌లో ఆయన మీట్‌ది ప్రెస్‌లో పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం దగ్గర రాళ్లతో కొట్టే సూచన ఏదైనా సూచన చేస్తారా? అని మీడియా ప్రతినిధులను అడిగారు. కాళేశ్వరంపై నిపుణుల సలహా మేరకు చర్యలు ఉంటాయని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రవీణ్‌కుమార్ మీద నాకు గౌరవం ఉందని అన్నారు. ఉద్యోగంలో ఉంటే ప్రవీణ్‌కుమార్ డిజిపి అయ్యేవారు... టిఎస్‌పిఎస్సీ చైర్మన్ పదవిని ప్రవీణ్ ఆఫర్ చేశా, దాని కోసం 15 రోజులు వేయిట్ చేశా, కానీ ఆయన ఒప్పుకోలేదన్నారు. ఆయన కెసిఆర్‌తో చేరుతారని భావించడం లేదని అన్నారు. కెసిఆర్‌తో చేరితే సమాధానం చెప్పుకోవాల్సింది ఆయనే అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాల పేపర్లు అమ్ముకున్నప్పుడు, పేపర్లు లీక్ అయినప్పుడు మాకేం సంబంధం అన్నాడు... ఉద్యోగాలు ఇస్తే... మేమే ఇచ్చాం అంటున్నాడు హరీష్‌రావు... దూలం లెక్క పెరగడం కాదు.... దూడకు ఉన్నంత బుద్ధి అయినా ఉండాలని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుందని, ఎన్నికల సమయంలో ఒడిదుడుకులు ఉంటాయని, ఆ వ్యాపారం చేసే వాళ్లకు తెలుసునని ఓ ప్రశ్నకు సమాధానగా చెప్పారు.

రియల్ ఎస్టేను ప్రోత్సహించేందుకు ఎన్నికల తర్వాత పాలసీని తీసుకొస్తావమన్నారు. గతంలోలా కొందదరికే ప్రోత్సాహకాలు ఉండవని, గత సర్కార్‌లో కొందరూ టి-పాస్. బి-పాస్‌లో కనీసం దరఖాస్తు చేసుకోలేదన్నారు. ఆదాయం పెంచుతాం, పేదలకు పంచుతామని చెబుతూ ఇదే మా ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. పరిపాలనను వచ్చే మూడు నెలల్లో స్పీడ్ చేస్తామన్నారు. ఇవాల్టి నుంచి పీసీసీ చీఫ్‌గా నేనేం చేస్తానో చూస్తారు అంటూ సవాల్ చేశారు. పీసీసీ చీఫ్‌గా పని మొదలు పెట్టిన... గంటలో మీకు సమాచారం ఇస్తుందని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరికలు పెద్ద ఎత్తున ఉంటాయని, బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని పరోక్షంగా తెలిపారు. గేట్లు ఓపెన్ చేశా, ఒక్కటి ఇవాళ చేశానని, అవతల కాళీ అయితే... ఆటోమెటిక్‌గా క్లోస్ అవు తోందని క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం పనికి... పార్టీ పనికి పెట్టొద్దని హెచ్చరించారు. తనను కలిసేందుకు అన్ని పార్టీల నాయకులు వస్తారని, ఎంఐఎం వాళ్లు అధికారిక కార్యక్రమానికి వచ్చారని తెలిపారు. ఉద్యోగాల్లో కొనసాగుతున్న రిటైర్డ్ అధికారుల జాబితా ఉంది, అందులో అవసరం లేని వాళ్లను తొలగిస్తున్నామన్నారు. రైతుబంధుపై ఆందోళన పడొద్దని, అర్హులైన వారందరికీ అందుతాయని పేర్కొన్నారు.

రైతు బందు కావాల్సిన దరఖాస్తు చేసుకోవాలని, కానీ గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములు ఉన్నవారికి ఇవ్వబోమన్నారు. ఇంకా కొందరు వారి భూముల్లో హైవే రోడ్లు ఉన్నా, నాన్ అగ్రికల్చర్ భూములుగా కన్వర్ట్ చేయకపోవడం వల్ల లక్షల రూపాయల రైతుబంధు లబ్దిపొందుతున్నారని పేర్కొన్నారు.

నిధుల దుర్వినియోగం జరగకుండా చర్యలు తీసుకుంటామని, దుర్వినియోగం కాకపోవడం కూడా ఆదాయం పెరగడమేనన్నారు. ఈటల రాజేందర్ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారన్న వార్తలతో సిఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఈటలకు చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్రంతో విచారణకు ఆదేశాలు ఇప్పించాలని, చిల్లరమల్లర ఆరోపణలతో సరికాదన్నారు. మీ మోడీనే కదా ప్రభుత్వంలో ఉన్నది విచారణ చేయించండన్నారు. మాకు ఫోన్లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల ఓ జిల్లాలో డబ్బులు పట్టుకున్నది కూడా ఫోన్ ట్యాపింగ్ వల్ల కాదని, ఫోన్ చేసి చెప్పారని పేర్కొన్నారు.

కెసిఆర్ నయా నిజాం అయితే, కాసిం రిజ్వీ పాత్ర ప్రభాకర్‌రావు పోషించారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# పార్టీ మారే వారిని వదిలిపెట్టం: దాసోజు శ్రవణ్ హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** పార్టీ మారే వారిని వదిలిపెట్టబోమని, వారిపై అనర్హత వేటు వేసి రాజకీయ జీవితాన్ని సమాధి చేస్తామని బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. పార్టీ మారిన నేతలపై సిబిఐ కేసులు పెట్టాలని, పార్టీ ఫిరాయిస్తే రాళ్లతో కొట్టాలని, ఉరి తీయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులను నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను మీడియా ముందు దాసోజు శ్రవణ్ ప్రదర్శించారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని దానం నాగేందర్‌ను పార్టీలో జాయిన్ చేసుకున్నాని సిఎం రేవంత్‌ను ప్రశ్నించారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయండి!

## స్పీకర్‌కు పిటిషన్ సమర్పించేందుకు బిఆర్ఎస్ యత్నం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని పిటీషన్ సమర్పించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో సాయంత్రం ఆరు గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అపాయింట్‌మెంట్ ఇవ్వడంతో ఆయన ఇంటికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్ వెళ్లారు. అయితే స్పీకర్ ఆ సమయానికి లేరు రాత్రి 8-30 గంటల వరకు ఆయన కోసం ఎమ్మెల్యేలు నిరీక్షించారు. ఇంట్లో లేకపోవడంతో స్పీకర్‌కు ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో రెండున్నర గంటలు స్పీకర్ నివాసం వద్ద నిరీక్షించి వెనుదిరిగారు. సోమవారం మరోసారి స్పీకర్‌ను కలిసి దానంపై అనర్హత వేటు వేయాలని పిటీషన్ సమర్పించేందుకు వారు సన్నద్ధమయ్యారు.

# శ్రీవాణితోనే ప్రముఖులకు శ్రీవారి బ్రేక్ దర్శనం

**తిరుమల, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి** :దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నిర్వ హణకు సంబంధించి ఎన్నికలకమిషన్ కోడ్ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ కారణంగా ఇది వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు సిఫార్సులపై తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాలతోపాటు ఆర్జిత సేవల టిక్కెట్లు భక్తులు పొందేవారు. ఇప్పుడు ఎన్నికల కోడ్‌తో ప్రజాప్రతినిధుల సిఫార్సులకు బ్రేక్ పడింది. అయితే ప్రము ఖులు ఎవరైనా రానున్న మూడు నెలల కాలంలో తిరుమలేశుని బ్రేక్ దర్శనాలు కోసం ఇబ్బంది పడే పరిస్థితులు లేవు. ఆ స్థానంలో శ్రీవాణి ట్రస్టు క్రింద విఐపి బ్రేక్ టిక్కెట్లుపొందిశ్రీవారి విఐపి బ్రేక్ దర్శనమ చేసుకునే వెసులుబాటు టిటిడి కల్పించింది. ప్రస్తుతం శ్రీవాణిబ్రేక్ దర్శనాలు రోజువారీగా సుమారు 2వేల వరకు టిక్కెట్లు జారీచేసి ఉదయంవేళ బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. ఇందులో ఆఫ్ లేన్‌లో తిరుమలలో 400టిక్కెట్లు జారీ అవుతున్నాయి. విమానాశ్రయంలో 100టిక్కెట్లు జారీ చేస్తున్నారు. బ్రేక్ దర్శనాలు సుమారు 3గంటలకు పైగా కల్పిస్తున్నారు. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనాలు అపరిమితంగా జారీ చేసేందుకు టిటిడి కసరత్తు చేసింది. నూతన విధానం ఆదివారం నుండి అమలులోకి వచ్చింది.

# నా రాజకీయం చూపిస్తా

>> క్రమంలోనే ఎన్నికల నగారా మోగిందని, నేటి నుంచి తన రాజకీయాన్ని చూపిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత సర్కారు అడ్డగోలుగా జీఎస్టీ మినహాయింపుల ఇచ్చిందని, ఇప్పుడు పన్నుల వసూలు పకడ్బందీగా చేస్తున్నామన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుందన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేస్తామని, దుబారా తగ్గించడమే సంపద సృష్టించడమేనన్నారు. కెసిఆర్ జమానాలో నచ్చితే నజరానా... నచ్చకపోతే జరిమానా అన్నట్లుగా వ్యవహరించారని ఆరోపించారు. తమ పోటీ ఏపీ, కర్ణాటకతో కాదని, తమ పోటీ ప్రపంచంతోనేనని, పెట్టిబడిదారులకు సమాన అవకాశాలు కల్పిస్తామన్న ఆయన స్థూలంగా రూ.8లక్షల కొట్ల రుణభారం తెలంగాణపై ఉందని చెప్పారు. రాష్ట్రం వచ్చిన మొదట్లో ఏడాదికి చెల్లించాల్సిన అప్పులు రూ.6వేల కోట్లు ఉంటే, ఇప్పుడు రాష్ట్రం చెల్లించాల్సిన అప్పులు ఏడాదికి రూ.64వేల కోట్లు ఉన్నాయని వివరించారు. రాష్ట్రానికి నడిపించడానికి ప్రతి నెల రూ.11వేల కోట్లు కావాలని పేర్కొన్నారు. కేంద్రంతో చిల్లర తగాదాలకు వెళ్లమని పునరుద్ఘాటించారు. గవర్నర్ వ్యవస్థతో కూడా వివాదాలు కోరుకోవడం లేదని సిఎం స్పష్టం చేశారు.

1948 సెప్టెంబర్ 17కు ఎంతో ప్రాముఖ్యత ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అలాగే 2023 డిసెంబర్ 3కు చరిత్రలో అంతే ప్రాముఖ్యత ఉందని చెప్పారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం రాచరిక పాలన అంతమైందని. 2023 డిసెంబర్ 3న కెసిఆర్ పాలన అంతమైందని తెలిపారు. తమ వారసులే అధికారంలో ఉండాలని నిజాం నవాబు కోరుకున్నారని, అభివృద్ధి చేశాను కాబట్టి తానే అధికారంలో ఉండాలని కెసిఆర్ కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు 100 రోజుల పూర్తయిన సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీట్ ది మీడియా కార్యక్రమంలో పాల్గొని రేవంత్ మాట్లాడారు. నిజాం లాగే కెసిఆర్ కూడా రాచరికాన్ని తేవాలని చూశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారసులను సిఎం చేయాలని ఆయన అనుకున్నారని విమర్శించారు. వారసత్వాన్ని తలపై రుద్దాలని చూసినప్పుడు తెలంగాణ సమాజం ఏకమైందన్న రేవంత్ వాటికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని ప్రజలు అధికారం నుంచి దించారని వివరించారు. నిజాం నకలునే కెసిఆర్ చూపించారని రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. ప్రజాస్వామ్యంపై కెసిఆర్‌కు నమ్మకం లేదని, ఏనాడూ ప్రజల స్వేచ్ఛను కెసిఆర్ గౌరవించలేదని పేర్కొన్నారు. తాము ధర్నా చౌక్‌లో నిరసనలకు అనుమతులు ఇచ్చామని, ఇప్పుడు బిఆర్ఎస్ వాళ్లు అక్కడ ధర్నాలు చేసుకుంటున్నారన్నారు. నియంత ఎప్పుడూ సంస్కృతిని ధ్వంసం చేయాలని చూస్తారని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కెసిఆర్ నాశనం చేశారన్నారు. తెలంగాణలో టీజీకి బదులు టిఎస్ తీసుకొచ్చారని, టిఆర్ఎస్‌కు నకలుగా టిఎస్ అనేది తీసుకొచ్చారన్నారు. జయ జయ తెలంగాణ పాటను కెసిఆర్ రద్దు చేశారని, తాము తిరిగి అధికారిక పాటను చేశామన్నారు. రాష్ట్రం వచ్చాక కవులు, కళాకారులు నిరాధరణకు గురయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో కూడా మార్పులు చేస్తున్నామని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తల్లి విగ్రహం చేయిస్తామన్నారు. అధికారంలోకి రాగానే ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టామని, ప్రజా భవన్‌కుగా మార్చామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులకు పనిలో స్వేచ్ఛను ఇచ్చామని చెప్పారు. గ్యారంటీల అమలులో భాగంగా మొదటి రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని, ఇప్పటి వరకు 23 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారన్నారు. ఇప్పటి వరకు 8లక్షల కుటుంబాలు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందుకున్నాయన్నారు. 32లక్షల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అందుకున్నాయన్నారు. ఐదు ఎకరాల్లో ఉన్న రైతుల వరకూ రైతుబంధు వారి ఖాతాల్లో పడిందని. 62లక్షల మందికి నగదు జమ చేశామని పేర్కొన్నారు. ఇకపై గుట్టలు, రోడ్లు, బంగళాలు, లేఔట్లకు రైతు భరోసా ఇవ్వబోమన్నారు. ఏ ప్రభుత్వ పథకం అందకపోయినా దరఖాస్తు చేసుకోవాలని, పరిశీలించి అందజేస్తామన్నారు.

కెసిఆర్ నాటిన విత్తనాలు అక్కడక్కడా ఉన్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. డబ్బులు ముందు కట్టి జీరో కరెంట్ బిల్లు తీసుకొండని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్(తన్నీరు శ్రీరంగారావు) అంటున్నారని విమర్శించారు. గత ముఖ్యమంత్రి నాటిన గంజాయి మొక్కలు ఇంకా వాసనలు వెదజల్లుతున్నాయని దుయ్యబట్టారు. ఈఆర్‌సి శనివారం తమకు నోటీసులు ఇచ్చిందని, ముందుగా సబ్సిడీ డబ్బులు కట్టాకే జీరో విద్యుత్ బిల్లు ఇవ్వాలని అందులో పేర్కొందని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఈ ఆదేశం ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ ఇంటి పేరు తన్నీరు ఉన్నంత మాత్రాన నువ్వు పన్నీరు కాలేవన్నారు. ఈ తెలివితేటలు మానాలని చెబుతన్నా, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు తన్నీరుకు ఆ తెలివి లేదా? అని ప్రశ్నించారు. అందుకే ఈ గంజాయి మొక్కలను పీకే పని మీద ఉన్నా, ఇప్పటికే కొన్ని గంజాయి మొక్కలు పీకాను అన్నారు. ఇంకా పీకాల్సినవి ఉన్నాయని, రోజుకు 18 గంటలు పనిచేస్తానని, గంజాయి మొక్క అనేది లేకుండా చేస్తానన్నారు. తన్నీరు గారూ... గుర్తుపెట్టుకోండీ, నువ్వు కూడా ఆ కుర్చీలో ఎక్కువ సేపు ఉండవని హెచ్చరించారు. పదవుల పంపకంలో సామాజిక న్యాయం పాటిస్తున్నామని, సామాజిక న్యాయం విషయంలో మమ్మల్ని వేలెత్తి చూపలేరన్నారు. జీవోలు దాచి పెట్టే అవసరం లేదని, అన్ని ప్రజల ముందు ఉంచుతామన్నారు. గత ప్రభుత్వం కంటగే మేం ఎక్కువ విద్యుత్ ఇస్తున్నామని, రికార్డు స్థాయిలో ఈసారి విద్యుత్‌ను అందించామని పేర్కొన్నారు. కొన్ని చోట్ల కోతలు జరుగుతున్నాయని, కొందరు కావాలనే వీఐపిల ప్రాంతాల్లో విద్యుత్ కోతలు చేయిస్తున్నారని, అక్కడడక్కడ కొన్ని గంజాయి మొక్కలు ఈ పనులు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని కొందరు కరెంట్ బంద్ చేస్తున్నారని, కారణం లేకుండా కరెంట్ కట్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బిఆర్ఎస్‌లో చేరుతున్నా: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** బిఎస్పీకి రాజీనామా చేసిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గులాబీ గూటికి చేరనున్నారు. సోమవారం బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో ఆయన గులాబీ కండువా వేసుకోనున్నారు. నా రాజకీయ భవితవ్యంపై హైదరాబాద్‌లో ఆదివారం వందలాది మంది అభిమానులు, శ్రేయోభిలాషులతో మేధోమధనం జరిపాను.

ఏ నిర్ణయం తీసుకున్నా నా వెంటే నడుస్తానని మాట ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు, తెలంగాణ విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వం, రాజ్యాంగ రక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం సోమవారం కెసిఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరబోతున్నానని పేర్కొన్నారు. ఎక్కడున్నా బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని గుండెల్లో పదిలంగా దాచుకుంటూ. వాళ్ల కలలను నిజం చేసే దిశగా పయనిస్తానని ప్రవీణ్‌కుమార్ ఈ మేరకు ట్వీట్ చేశారు.

# అసంతృప్తిని రాజేస్తున్న అభ్యర్థిత్వాల ఎంపిక తీరు

## ఎమ్మెల్యేలకు, హైకమాండ్‌కు మధ్య భేదాభిప్రాయం

## కొత్తగా వచ్చిన నేతలతో పాతవారికి తలనొప్పులు

## వరంగల్, సికింద్రాబాద్, చేవెళ్ల, పెద్దపల్లి, భువనగిరిలో కుదరని సయోధ్య

## మల్కాజిగిరిలో తన ఇష్టానికి వదిలేయాలని సిఎం రేవంత్ ప్రతిపాదన

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడంతో దేశవ్యాప్తంగా రాజకీయ సందడి మొదలైంది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకొనేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నది. బిఆర్ఎస్ బిజెపిల పార్టీలను సంస్థాగతంగా బలహీనపరచడంతో పాటు కార్యకర్తల శ్రేణుల మానసిక స్థైర్యంను కూడా దెబ్బతీసే చర్యలకు ఉపక్రమిస్తున్నది. మహబూబ్‌నగర్‌లో బిజెపి నాయకుడు జితేందర్‌రెడ్డిని పార్టీలోకి తీసుకొని వచ్చి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. మరోవైపు బిఆర్ఎస్ సిట్టింగ్‌ఎంపిలను పార్టీలోకి తీసుకొంటూ కాంగ్రెస్ సమరోత్సాహన్ని ప్రదర్శిస్తున్నది. కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీ నేతలు వచ్చి చేరుతుండటంతో పాతవారిలో అభద్రత మొదలై అసంతృప్తి కుంటపటి రాజేస్తున్నది. ఎంపి అభ్యర్థుల ఎంపికలో వలసవచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఎమ్మెల్యేలు రాష్ట్రపార్టీ మధ్య దూరం పెరిగిపోతున్నది. పార్లమెంట్ సెగ్మంట్‌లోని ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీలు ఇరత ప్రజాబలం ఉన్న నాయకులు ఎంపి అభ్యర్థిగా ఒకరిని ప్రతిపాదిస్తే టిపిసిసి, ఏఐసిసిసి నేతలు మరో నేతలను ఎంపిక చేసి స్థానికులకు శిరోభారం మోపుతున్నారు,. క్షేత్రస్థాయి నాయకత్వంకు హైకమాండ్‌లకు మధ్య సయోధ్య కుదరక పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని కాంగ్రెస్‌వాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకుల అభిప్రాయాలకు భిన్నంగా అభ్యర్థుల ఎంపిక చేయడం పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఎంపి అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సునీల్ కనుగోలు నేతృత్వంలో ఫ్లాష్ సర్వేలు చేశారు. ఈనెల 18 సోమవారంన వాటిని విశ్లేషించి హైకామండ్‌కు సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మిటింగ్‌లో నివేదించనున్నారు.

సోమవారం లేదా సిడబ్లుసి సమావేశం అనంతరం మంగళవారం అభ్యర్థుల పేర్లు ఖరారు చేసి ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే నాలుగు ఎంపి స్థానాల అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. ఇక 13 లోక్‌సభ స్థానాల నుంచి బరిలో నిలిపే అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. క్షేత్రస్థాయి కేడర్ అభిప్రాయం పరిగణలోకి తీసుకొని అభ్యర్థిని ఎంపిక చేయాలని అప్పడే మంచి ఫలితాలు వస్తాయని సీనియర్ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర పార్టీ ఏఐసిసి కూడా వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాల్సి వుంటుంది. ప్యారాచూట్‌లో అభ్యర్థి దిగిపోతుండటంతో లోక్‌సభ నియోజకవర్గాలలో కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి గురయ్యే అవకాశం ఉంది. పెద్దపల్లి పార్లమెంట్‌లో గడ్డం వంశీకి టికెట్ ఇవ్వాలని మెజార్టీ ఎమ్మెల్యేలు ఇతర శ్రేణులు కోరుకుంటుండగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి వెంకటేశ్ నేతకాని, మాజీ ఎంపి సిహెచ్ సుగుణాకుమారి పేర్లు ఏఐసిసి టిపిసిసి తెరపైకి తీసుకొనివస్తుండటంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులో అనిశ్చితి నెలకొంది. సికిందరాబాద్‌లో మాజీ ప్రొఫెసర్ విద్యాస్రవంతికి ఇవ్వాలని క్షేత్రస్థాయి నాయకులు కోరుకుంటే రాష్ట్రస్థాయి నేతలు, ఏఐసిసి నేతలు బొంతురాంమోహన్ పేరు తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు తాజాగా ఆదివారం కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు టికెట్ ఖరారు చేశారు అని కూడా ప్రచారం జరుగుతోంది. రాంమోహన్, నాగేందర్ ఎవరు బరిలో ఉన్నా పార్టీలో విభేదాలు మొదలయ్యే ప్రమాదం ఉందని క్షేత్రస్థాయి శ్రేణుల మనోగతం. చేవెళ్లలో సునిత మహేందర్‌రెడ్డి పేరును తొలిజాబితాలో చేర్చి అక్కడి కాంగ్రెస్‌శ్రేణుల ఒత్తిడితో ప్రకటన చేయకుండానిలిపి పెట్టారు. ఇప్పుడు ఆమెకు తోడుగా సిట్టింగ్ ఎంపి రంజిత్ రెడ్డి కూడా బిఆర్ఎస్ నుంచి వలసరావడంతో పార్టీ కోసం ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని పనిచేసినందుకు ఇదా గౌరవం అనే అసంతృప్తిని బాహటంగా వ్యక్తీకరణచేస్తున్నారు. మల్కాజిగిరి విషయంలో నా నిర్ణయంకు మాత్రమే వదిలేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేయడం కూడా స్థానికనాయకత్వంకు మింగుడు పడటంలేదు. భువనగిరి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాలలో కూడా స్థానిక నాయకత్వం హైకామాండ్ దించబోయే ప్యారాచూట్ అభ్యర్థి ప్రతిపాదనలపై అసంతృప్తితో ఉంది. 13 పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కోసం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ ఏకాభిప్రాయ సాధన కోసం అసెంబ్లీ సెగ్మంట్లవారిగా నాయకులతో చర్చలు జరిపారు. అదే రోజు రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆమె సమావేశమైనారు. ఏదీ ఏమైనా గెలుపు గుర్రాలకు టికెట్టు ఇచ్చి గరిష్టంగా 14 ఎంపి స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే ఉన్నారు. ఇది క్షేత్రస్థాయి నాయకులకు పాత నాయకులకు మింగుడు పడటంలేదు.

# సిఎం రేవంత్‌రెడ్డి విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఆ సాంకేతిక సమస్య కారణంగా రేవంత్ ముంబాయి ప్రయాణం దాదాపు గంటన్నర ఆలస్యమైనట్లు తెలుస్తోంది. ఇదే విమానంలో సిఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ ఉన్నారు. ముంబాయిలో ఆదివారం సాయంత్రం జరగనున్న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సభకు సిఎం రేవంత్‌రెడ్డి హాజరు కావాల్సి ఉంది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ముంబాయికి బయల్దేరారు. అయితే ఆయన ప్రయాణిస్తున్న ఇండిగో విమానంలో సాంకేతి లోపం తలెత్తింది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా ఇంజిన్ వేడెక్కడం గమనించిన పైలెట్ వెంటనే విమానాన్ని ల్యాండ్ చేశారు. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చాలా సేపటికీ దాకా విమానాశ్రయంలో ఎదురుచూడాల్సి వచ్చింది. దాదాపు గంటన్నర తర్వాత మరమ్మత్తులు పూర్తవ్వడంతో ఇండిగో విమానం బయలుదేరి ముంబాయికి వెళ్లింది.

## గవర్నర్ ముఖ్యకార్యదర్శిగా బుర్రా వెంకటేశం బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారంనాడు గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసి బాధ్యతలు స్వీకరించారు.

# విశాల్ 'రత్నం' కోసం ' డోంట్ వర్రీరా చిచ్చా' బీట్

మాస్ యాక్షన్ హీరో, పురుచ్చి దళపతివిశాల్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు.. కోలీవుడ్, టాలీవుడ్‌లో విశాల్‌కుమంచి డిమాండ్ ఉంటుంది.. విశాల్ అంటే అందరికీ యాక్షన్ చిత్రాలు గుర్తుకొస్తాయి. అలాంటిది యాక్షన్ డైరెక్టర్ హరితో విశాల్ మూవీ అంటే యాక్షన్ మూవీ లవర్స్‌కు ఇక పండుగే.. దానికి తగ్గట్టుగానే. రత్నం అనే మూవీఫుల్ యాక్షన్ మూవీగా రాబోతోంది.. జీ స్టూడియోస్ తోపాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం అనే సినిమాను నిర్మిస్తున్నాయి. రత్నం చిత్రానికి హరి డైరెక్టర్‌గా, కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కోప్రొడ్యూసర్.. ఈ మూవీలో విశాల్ హీరోగా, ప్రియభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్



సంగీతం అందిస్తునాననరు. రత్నం ఫస్ట్‌లుక్, టీజర్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను రిలీజ్ చేశారు.. కాలేజీలో విద్యార్థుల మధ్య రిలీజ్ చేసిన ఈ పాట ఇపుడు వైరల్‌అవుతోంది.. పాటను రిలీజ్ చేసిన అనంతరం విశాల్ మాట్లాడారు.. ఇలా కాలేజీలో మా పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. డోంట్ వర్రీ మచ్చి.. ఎగ్జామ్స్ కోసం డోంట్ వర్రీ మచ్చి. .. కష్టాలు వస్తుంటాయి పోతుంటాయ్.. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు.. ప్రతి హీరోకి దేవిశ్రీ ప్రసాద్ అదిరిపోయే పాట ఒకటి ఇస్తారు.. నాకు కూడ అలాటి పాటను ఇవ్వమని అడిగాను.. హరి నా జీవితాన్ని చూసి ఈ పాటను రాయించాడా... అని అన్పిస్తోందని అన్నారు. శ్రీమణి రాసిన ఈ డోంట్‌వర్రీ రా.. పాటను దేవిశ్రీ ప్రసాద్ ఆలపించారు.. ఆయన ఇచ్చిన బాణీ మంచి ఎనర్జిటిక్‌గా అన్పిస్తోంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తయినట్టుగా మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఏప్రిల్26న ఈచిత్రం విడుదల కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుం పుకుంటోంది

# కార్తికేయ 3 అఫీషియల్ కన్ఫర్మ్



హీరో నిఖిల్ సిద్ధార్థ్ తెలుగు, హిందీ భాషల్లో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన కార్తికేయ2 తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అప్పటినుంచి కార్తికేయ 3కి సంబం ధించిన అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూశారు. తాజాగా నిఖిల్ కార్తికేయ 3ను కన్ఫర్మ్‌చేశారు. దర్శకుడు చందూ మొండేటి అడ్వెంచరస్ థ్రిల్లరన మూడవ ఫ్రాంచైజీకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌పై పనిచేస్తున్నారు.. ఇది త్వరలో ప్రారంభం కానుంది.. డాక్టర్‌కార్తికేయ సరికొత్త సాహసం కోనసం త్వరలోకార్తికేయ 3 రాబోతోంది.. ఇది స్పాన్ , స్కిల్ పరంగా చాలా బిగ్గర్‌గా ఉండబోతుందని, త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'పతంగ్'లో హే ..హలో.. నమస్తే సాంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలోఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులుచూసి ఉంటారు. కానీ తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న చిత్రం పతంగ్.. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్‌సినిమాస్ పతాకాలపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తంటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రణీత్ పత్తిపాటి దర్శకుడు.. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల , జీ సరిగమ రన్నరప్



ప్రణవ్‌కౌశిక్‌తోపాటు వంశీ పూజిత ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులు నటిస్తున్నారు.. నటుడు ఎస్పీ చరణ్ కీలకపాత్రలో కన్పిస్తున్నారు.. ఈచిత్రంషూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. హీరో వంశీ మాట్లాడుతూ, అందరం కొత్తవాళ్లం చేశామన్నారు. ఈసాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ, సాంగ్‌కు అనూహ్యమైన స్పందన వస్తోందని చెప్పారు.. కార్యక్రమంలో శ్రీమణి , సంగీత దర్శకుడు జోస్ జిమ్మి, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌నాని బండ్రెడ్డి, హీరోయిన్ ప్రీతి పగడాల, ఎగ్జిక్యూటివ్‌నిర్మాత నిఖిల్ కోడూరు,

# 'హద్దు లేద్దురా...' ఫ్రెండ్‌షిప్‌తోపాటు మంచి యాక్షన్



ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, ప్రితక హీరో హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం హద్దులేదురా.. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్లపై వీరేష్ గాజులబళ్లారి నిర్మిస్తున్నారు.. రావి రామోహన్‌రావు సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మార్చి 21న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్‌మలినేని ముఖ్యఅతిథిగా ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. హద్దు లేదురా.. దర్శకుడు రాజశేఖర్ తొలిసారి డైరెక్షన్ చేసినట్టు అన్పించలేద న్నారు సినిమా అద్భుతంగా తీశారన్నారు. చాలా మంచిసినిమా అవుతుందని తెలిపారు. మొదటి సినిమా ఫస్ట్‌బర్త్ లాంటి దని అన్నారు. నా మొదటి సినిమా డాన్ శీనును ఇప్పటికీ మర్చిపోలేనని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అనితెలిపారు. కార్యక్రమలో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ నాటకం సినిమా టీజర్ లాంచ్‌కి గోపీచంద్‌గారు వచ్చారని, అదే సెంటిమెంట్ గా ఈసినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇది ఫ్రెండ్‌షిప్ మూవీ అన్నారు. ఈసినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ మూవీ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాజశేఖర్ మాట్లాడుతూ, జీవితాన్ని నచ్చినట్టుబ్రతకాలని చెబుతూ,ఈచిత్రానికి హద్దు లేదురా..అనే టైటిల్ పెట్టటం జరిగిందన్నారు. కార్యక్రమంలో తనికెళ్ళ భరణి, రాధామనోహర్ దాస్, నిర్మాత విరేశ్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: రాశీఖన్నా

# ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు-2024 ప్రదానం

తెలుగు సినిమా అభివృద్ధికి పాటుపడిన ఎంతోమంది గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక, నిర్మాతలను సత్కరించేందుకు ఏర్పాటు చేసిన ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు ప్రదానంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విజన్ వివికె హౌసింగ్ ప్రై.లి. సంస్థ అధినేత వివి విజయ్‌కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. మురళీమోహన్, రోజారమణి, వీకే నరేష్,అచ్చిరెడ్డి, ఎస్వీకృష్ణారెడ్డి, చంద్రబోస్, రాజ్‌కందుకూరి,ప్రవాసాంధ్ర ప్రముఖులు టాక్‌షో ప్రయోక్త కిరణ్ ప్రభ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, గోపీనాదరెడ్డి, ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్, జర్నలిస్టుప్రభు తదితరులు పాల్గొన్నారు.. తెలంగాణ ఎలక్షన్‌కమిషనర్ పార్ధసారధి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ అండ్ టెలివిజన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ నాగబాల సురేష్,. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నటి రోజారమణి, అవార్డు కమిటీ మెంబర్ ప్రభు, విజయ్, మురళీమోహన్, వీకే నరేష్, కిరణ్ ప్రభ తదితరులు ప్రసంగించారు.



# ఒక అసిస్టెంట్ డైరెక్టర్ పడే వేదన నాకు తెలుసు...

కాన్సెప్ట్ ఫిలిమ్స్ బ్యానర్‌పై మార్చి 15న విడుదలైన సినిమా లంబసిరి.. భారత్‌రాజ్, దివి హీరోహీరోయిన్లుగా నటించారు. ఈసినిమాను దర్శకుడుకళ్యాణ్ కృష్ణ నిర్మించంగా, నవీన్ గాంధీ దర్శకత్వం వహించారు. చిత్రం సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు నిర్మాత



కళ్యాణ్ కృష్ణ మాట్లాడారు.. నేను దర్శకుడిగా ఉండి, ఇంకో దర్శకుడితో సినిమా చేయటానికి కారణం టాలెంట్ ఉండి కూడ అవకాశాలు రాక చాలా మంది ఉంటారని అన్నారు.. నేను కూడ అలా అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని తెలిపారు. అందుకేనేను కొందరికి అవకావం ఇద్దామని ఈసినిమా నిర్మాణంలో అడుగుపెట్టానని అన్నారు.. సంగీత దర్శకుడు ఆర్‌ఆర్‌ధ్రువన్ మాట్లాడుతూ, లంబసిరి నాకు చాలాస్పెషల్ అని అన్నారు. సాంగ్స్ బాగున్నాయని తెలిపారు. సినిమా చూసి వచ్చిన ప్రతి ఒక్కరూ ఎమోషనల్ అయ్యారని అన్నారు. కళ్యాణ్ కృష్ణగారు నాకు అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు ఈసినిమా చేస్తున్న టైంలో చాలా నేర్చుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో నటుడు మాధవ్ చిలుకూరి, దర్శకుడు నవీన్ గాంధీ, హీరోయిన్ దివి, హీరో భారత్ రాజ్ తదితరులుమాట్లాడారు.

# 'లవ్ గురు' చూశాక మీ జీవితాల్లోని మహిళల్ని అర్థం చేసుకుంటారు: విజయ్ ఆంటోనీ

విజయ్ అంటోనీ.. వైవిధ్యమైన మూవీస్ చేస్తూ సౌత్‌లో మంచి పేరు తెచ్చుకున్నారు.. ఆయన తొలిసారిగా రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో నటిస్తున్న చిత్రం లవ్ గురు.. ఈసినిమాలో మృణాళిని రవి హీరోయిన్‌గా నటిస్తోంది. లవ్‌గురు సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీ సమర్పణలో ఆయన నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాను రంజాన్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 11న విడుదల చేయనున్నారు. తాజాగా ఆదివారం లవ్ గురు సినిమా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, దాదాపు95 శాతం మందికి లవ్ ప్రాబ్లమ్స్ ఉంటాయని, ముఖ్యంగా అబ్బాయిలకు గర్ల్స్‌ను హ్యాండిల్ చేయటం అనేది అబ్బాయిలకుపెద్ద సమస్య అన్నారు.



ఈ లవ్ గురు సినిమా చూస్తే గర్ల్స్‌ను ఎలా హ్యాండిల్ చేయాలో తెలుస్తుందనితెలిపారు. నేనే లవ్‌గురులా ఆ పరిష్కారాలు చెబుతానని అన్నారు. ఈసినిమాలో లీలా అనే అమ్మాయితోనేను ఎన్నో ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తుటానని, ఆ సమస్యలను ఎలా ఎదుర్కొన్నాను. అనేది ఫన్నీగా దర్శకుడు చూపించారని అన్నారు. ఏప్రిల్11న రంజాన్ సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో సుమారు 500 థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు వినాయక్ మాట్లాడుతూ, శర్వానంద్ హీరోగా నటించిన ఒకే ఒక జీవితం సినిమాకు నేను డైరెక్షన్ టీంలో వర్క్‌చేశానని తెలిపారు. అపుడు ఇక్కడ హైదరాబాద్‌లో మూడు నెలలు ఉన్నానని, ఆ టైమ్‌లో తెలుగు ఇండస్ట్రీ నటులకు ఎంత విలువ ఇస్తుంది అనేది చూశానని అన్నారు.. మా లవ్‌గురు సినిమాతో ఇపుడు మళ్లీ ఇక్కడకు రావటం సంతోషంగా ఉందన్నారు. విజయ్ అంటోనీ గారిసినిమాకు డైరెక్షన్ చేయటం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. కార్యక్రమంలో మృణాళిని రవి, పాటలు, మాటల రచయిత భాష్యశ్రీ తదితరులు మాట్లాడారు.

# అందరినీ అలరించే క్లీన్‌ఎంటర్‌టైనర్

**హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్‌నరామకృష్ణ, శ్రీహర్ష కొనగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ' ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. విసెల్యూలాయిడ్ ,సునీల్ బలుసు కలిసి సినిమాను నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వస్తోంది.. ఈచిత్రం మార్చి 27న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

దర్శకుడు హర్ష హుషారు సినిమా నుంచేపరిచయం... నేను తన గతచిత్రాల్లో పనిచేయాల్సింది కానీ కుదరలేదు..ఓం భీమ్ బుష్... కథ చెప్పినపుడుచాలా నచ్చింది.. శ్రీవిష్ణు, రాహుల్ అనేసరికి ఇంకా ఆసక్తి పెరిగింది.. అలాగే యూవీ లాంటి బలమైన నిర్మాణ సంస్థ ఉండటం, అలా అన్నీకుదిరాయి.. కథలో చాలా ఇంట్రెస్టింగ్ ఐడియా ఉంటుంది.. దానికి ఫాంటసీ, హారర్ ఎలిమెంట్స్ కూడ యాడ్‌చేయటం ఇంకా క్రేజీగా అన్పిం చింది.. అలాగే స్నేహితులతో కలిసి పనిచేయటం చాలా ఆనందాన్ని కల్గించింది.. ఇందులో నా పాత్ర పేరు డాక్టర్ వినయ్ గుమ్మాడి.. మా ఫ్రెండ్స్ అంతా ఉస్మానియా యూనివర్సిటీలో



పిహెచ్‌డిచేయాలని చేరుతాం... కానీ ముఖ్యఉద్దేశ్యం మాత్రం అక్డ వచ్చే స్లయిఫండ్... ఉచిత హాస్టల్ సౌకర్యం కోసం.. నాది సైన్స్ ని బిలివ్‌చేసే పాత్ర.. మిగతా ఇద్దరు మాత్రం మంత్రాలు, తంత్రాలను నమ్ముతారు.. అలా మా ముగ్గురి మధ్య మంచి హ్యూమర్ ఉంటుంది.. సినిమా అంతా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. మధ్యలో మంచి ఎమోషనల్ పాయింట్ ఉంది.. అది యూనిక్‌గా ఉంటుంది. మేం ముగ్గురం కలసి బ్రోచేవారెవరురా.. చేశాం.. దానికి ఓం భీమ్ భుష్.. కి ఎక్కడా పోలిక ఉండదు. .అయేషా ఖాన్ నా జోడీగా కన్పిస్తారు. అలాగని రొమాంటిక్ సాంగ్స్ ఏమీ ఉండవు.. ఇది బడ్డీసినిమా కాదు.. ఎందుకంటే అందులోముగ్గురం కొంచెం మెచ్యూర్డ్ పాత్రలు. అనుకోకుడా ఓసమస్యలో ఇరుక్కుంటాం. కానీ ఓం భీమ్ బుష్ అలా కాదు.. మేం ముగ్గురం తింగరి పనులుచేసి సమస్యల్లో ఇరుక్కుంటాం..దానికీ దీనికి తేడా ఉంది.. సీక్వెల్‌కాదు.. హీరోగా నన్ను నేను నిరూపించుకోవటానికి ఇష్టపడతాను.. హీరో అనగానే ఒక ఇమేజ్ వస్తుంది. నటుడిగా ఉంటేచాలా స్వేచ్ఛగా ఒక నదిలా హాయిగా ప్రవహించవచ్చు.. నటుడిగా ఉంటే ఎక్కువ వైవిధ్యంచూపించవచ్చు. అవకాశాలు కూడ ఎక్కువగా ఉంటాయనేది నా నమ్మకం.. సునీల్, వంశీగార్లుసినిమాను చాలాగ్రాండ్‌గా నిర్మించారు.. అద్భుతమైన ప్రొడక్షన్‌వాల్యూస్ ఇందులోఉంటాయి. లీడ్‌రోల్‌లో ఒక

వ్యాపారం యువతరం జపిస్తోన్న మంత్రం ఈమెదీ అదే కల. దాన్ని నెరవేర్చుకోవడానికి 'కెఫే'ని ఎంచుకుంది. స్థానిక, విదేశీ సంస్థలతో పోటీపడుతూ నెలకు లక్షల్లో ఆర్జించే స్థాయికి ఎదిగింది. కస్తాల దివ్య! ఈ 21 ఏళ్లమ్మాయి ప్రయాణమిది!

అమ్మానాన్నలది వ్యాపార నేపథ్యం. వాళ్లని చూసే దివ్యకీ వ్యాపారంపై ఆసక్తి కలిగింది. వీళ్లది హైదరాబాద్. చదువుతున్నప్పుడే ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించేది. ఐబిఎస్‌లో బిబిఎ చేసిన తను మాస్టర్స్ కోసం యూకె వెళ్లింది. అప్పటికే 'కెఫే' ప్రారంభించాలనుకుంటున్న తనకు అది ఎలా ఉండాలన్న స్పష్టత అక్కడే వచ్చింది.




# కమ్మని కాఫీ కలల వ్యాపారం

'కాఫీ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం. తాగామని అనిపించడం వేరు. ఆస్వాదించడం వేరు. నేను రెండో అనుభూతి కలినపంచాలనుకున్నా. అందుకే 'టేక్ అవే' విధానానికి ప్రాధాన్యమిచ్చా. పేరు దగ్గర్నుంచి.. ఏమేం అందించాలన్న దానపై సొంతంగా పరిశోధన చేశా. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాలని అనుకోలేదు. అందుకే ఎక్కడ పెట్టాలన్న దానిపై చాలా వెదికా. చివరికి ఐబిఎస్ క్యాంపస్‌లో 9 నెలల క్రితం 'హికే కేఫ్' తొలి అవుట్‌లెట్ ప్రారంభించా. అందుబాటు ధర, మార్కెట్‌లో దొరికే బ్రాండ్ తరహా రుచి ఈ రెంటికి ప్రాధాన్యమిచ్చా. నేను చదివిన కాలేజీనే కాబట్టి, జూనియర్లు, స్నేహితుల సాయం తీసుకోవడం.. కాలేజ్ క్లబ్స్‌లో పోస్టర్లు పెట్టడం ద్వారా మార్కెటింగ్ చేయించుకున్నా అంటోన్న దివ్య మరో మూడు నెలల్లోనే నగరంలో మరో అవుట్‌లెట్ ప్రారంభించింది.



ఒక చెమ్చా బైకార్బొనెట్ పొడిపి మరోచెమ్చా సర్ఫ్ పొడిని పావు లీటరు నీటిలో కరిగించుకొని ఆ ద్రవంలో వజ్రాల్ని ముంచి మెత్తని బ్రిజిల్స్ వున్న పాత బ్రష్‌లతో శుభ్రం చేసుకోవచ్చు. అలా శుభ్రపరచిని ఆభరణాల్ని ఎండలో వుంచకుండా కాటన్ క్లాత్‌లో తుడవాలి.

**చెలి చిట్కా**

# అరుదైన స్టాంపుల సేకరణ చేస్తూ..




**రామాయణమంతా రామయ్య గొప్పతనం చెబితే.. సుందరకాండ మాత్రం హనుమ సాహసాల్ని వివరిస్తుంది. సంకల్పం ఉంటే సాగరాలనే జయించ వచ్చని చెబుతుంది. సుందర కాండపై ఇష్టంతో రామాయణాన్ని ప్రేమించి అరుదైన స్టాంపుల సేకరణ మొదలుపెట్టారు కర్ణాటకకు చెందిన శ్రీదేవి. వీటిని ప్రస్తుతం బెంగళూరులో ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ విశేషాలని పంచుకున్నారిలా..**

రామాయణాన్ని అమ్మ నోట వినడం అంటే మహా ఇష్టం. అందులోనూ సుందరకాండ చెబుతుంటే మైమరిచి వినేదాన్ని. తను చనిపోయినా.. ఆ లోటు లేకుండా చేశాయీ స్టాంపులు. అందుకే 20 ఏళ్లుగా వాటినీ ప్రేమించడం మొదలుపెట్టా. చాలామంది రామాయణాన్ని భారతీయ ఇతిహాసాలకే పరిమితం చేస్తారు. కానీ కెనడా, ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పీన్ దేశాల సంస్కృతిలోనూ రామాయణ పాత్రలని పూజిస్తారు. గౌరవిస్తారు. 2004లో మా మేనకోడల్ని పలకరించడానికని కెనడా వెళ్లా. అక్కడ లంకలో బందీ అయిన సీతను హనుమ కలిసిన సందర్భానినన ఓ స్టాంపుగా ముద్రించారు. ఆశ్చర్యపోయాను! చెడుపై మంచి విజయానికి గుర్తుగా కెనడా ప్రభుత్వం ఆ స్టాంపులను ముద్రించిందట. అది కూడా అచ్చంగా భారతీయశైలిలో ఉండటం చూసి ముచ్చటేసింది. వెంటనే అక్కడి పోస్టాఫీసులో రూ.5 నుంచి రూ. 20 వేల విలువైన స్టాంపులను కొన్నా. అలా నా 45వ ఏట నుంచీ స్టాంపుల సేకరణ మొదలు పెట్టా.

**రామాకిన్ వారి పాఠ్యాంశం...** ఇండోనేసియా సంప్రదాయ నృత్యాలు, నాటకాల్లో.. రామాయణానినన కథాంశంగా ప్రదర్శిస్తుంటారు. థాయ్‌లాండ్ జాతీయ పురాణ పుస్తకంగా రామాకిన్ (రామాయణం)ను నేటికీ పాఠ్యపుస్తకాల్లో భోధిస్తుంటారు. ఇలాంటి పుస్తకాలను ఆన్‌లైన్‌లో సేకరించి, వాటిల్లోని చిత్రాలనూ స్టాంపుల సేకరణలో ఉంచా. మరికాస్త వెనక్కి వెళ్లి.. స్వాతంత్ర్యానికి పూర్వ రాచరిక పాలనలోని స్టాంపులూ సేకరించా. రాజస్థాన్‌లోని హనుమగఢ్‌లో గ్రామాలన్నీ తిరిగి హనుమాన్ ఉన్న స్టాంపులను సేకరించా ఇప్పటివరకూ నా వద్ద రూ.5ల నుంచి వేల రూపాయల విలువైన స్టాంపులున్నాయి. ఏ దేశంలో వీటిని వేలం వేసినా కొంటూ ఉంటా. వీటికోసం ప్రతినెల రూ.10వేల వరకూ ఖర్చు చేస్తుంటా. మరో పక్క నాణేలూ సేకరిసునతన్నా. తాజాగా మలేసియా ప్రభుత్వం ముద్రించిన రూ.10 నాణేన్ని రూ12 వేలకు కొన్నా.

**అమ్మ గుర్తుగా...** మా అమ్మ చనిపోయినప్పుడు ఏడుపురాలేదు. ఎందుకంటే ఆమె ఇచ్చిన స్ఫూర్తి నాకు స్టాంపుల రూపంలో కనిపిస్తూనే ఉంది. అశోకవనంలో ఉన్న సీత స్టాంప్‌ని చూస్తే.. ఎంతటి కష్టంలోనైనా విశ్వాసాన్ని కోల్పోని అమ్మే గుర్తుకు వస్తుంది. నేటికీ సంస్కృతులు, సంప్రదాయాలు పాటించే ఏ దేశమైనా రామాయణాన్ని ఓ జీవన సారంగా అనుసరిసూనతనే ఉంది. అలాంటి రామాయణాన్ని స్టాంపుల ద్వారా ప్రచారం చేయటమే నా ఆశయం. ఇప్పటివరకూ దాదాపు 12 వేలకు పైగా స్టాంపులు ప్రదర్శనకు ఉంచా. కేంద్ర తపాలా కార్యాలయం ఇస్కాన్ వంటి సంస్థలూ గౌరవ సభ్యురాలిగా నన్ను గుర్తించడం సంతోషంగా అనిపిస్తోంది.




# ఒత్తిడికి రెండు నిమిషాల వ్యాయామం



**ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం.**

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది.

◆. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.

◆. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.


# సిరిమువ్వల సందడితో..





వర్ణభరితమైన వస్త్రంతో తయారు చేసిన కల్హాపూరి పాదరక్షలకు అదనపు హంగులద్దుతున్నారు డిజైనర్లు. వెండి లాకెట్లకు చివర్లలో మువ్వలద్ది మరీ.. కొత్త సొగసులిస్తున్నారు. వీటిని ధరించిన పాదాల అందం రెట్టింపు అవుతుంటే వేసే ప్రతి అడుగూ.. ఉత్సాహం మోసుకొస్తుంది. ఈ సిరిమువ్వల చప్పుడు మీ మనసునూ, దోచేయడం ఖాయం.









# ఇంటి పనులు చేసి పెట్టే సంస్థలు

**పండుగలకు, వేడుకలకు ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు.. ఇలా ఎన్నో పనులుంటాయి. అన్ని పనులూ మనమే చేసుకునేంత సమయం, ఓపిక ఉండకపోవచ్చు. ఇక ఉద్యోగినుల గురించి చెప్పక్కరలేదు. కానీ ఇప్పుడు ఆ పనులన్నింటినీ సులువుగా చేసిపెట్టే ఆన్‌లైన్ సేవా సంస్థలూ బోలెడు వచ్చేశాయి.**



✸ ఇంటి మొత్తాన్ని డీప్‌క్లీన్ చేయాలంటే కొంచెం కష్టమే. కొందరిని డస్ట్ అలర్జీ వంటి సమస్యలూ వేధిస్తాయి. ఈ ఇబ్బంది లేకుండా 'నో బ్రోకర్', 'అర్బన్ కంపెనీ, 'సఫాయివాలే', క్వాలిటీ వంటి ఆన్‌లైన్ సర్వీసులని బుక్ చేసుకుంటే వారే వచ్చి వంటగది, బాత్‌రూమ్‌లు, బాల్కనీలు లేదా ఇల్లంతా అయినా సరే శుభ్రం చేసేస్తారు. శ్రమ తగ్గుతుంది. పండగ సమయాన్ని పిల్లలతో కలిసి ఆనందించొచ్చు.

✸ పండగంటే బంధువుల రాక తప్పనసరి.. వాళ్లు వచ్చే సమయానికి ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, సోఫాలు, ఎసిలు రిపేర్ అయి ఉంటే బాగుంటుందా? ఆ సమయానికి ఇబ్బంది పడకూడదంటే.. 'హెల్పర్, మిస్టర్ రైట్ వంటి ఆన్‌లైన్ యాప్స్‌లో సర్వీస్ బుక్ చేసుకోవచ్చు. పండగకి ఇంటికి కొత్త పెయింటింగ్ వేయించాలంటే 'పెయింట్ మై వాల్స్', 'నిపాన్ పెయింట్స్', 'డెక్కన్ క్లాప్' వంటి సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇంట్లో చెదలవల్ల ఇబ్బంది పడుతుంటే హాయ్‌కేర్, రెంటోకిల్, జిమ్‌బర్ వంటి పెస్ట్ కంట్రోల్ సర్వీసులని ఆశ్రయించవచ్చు.

✸. ఈ సమయంలో ప్రత్యేకంగా కనిపించాలనుకుంటే, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేషియల్, స్పా, హెయిర్ కట్ వంటి సేవలను అందించే 'యస్ మేడమ్', మేక్ ఓ, గ్లామెరా వంటి యాప్‌లు ఎన్నో అదుబాటులో ఉన్నాయి. అలానే బాల్కనీని అందంగా తయారుచేసే ఆన్‌లైన్ సంస్థలూ అనేకం ఉన్నాయి. కావాలనుకుంటే ఆన్‌లైన్లో వెతికేయండి.

# వంటగదిలో లిడ్ హోల్డర్



కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్యమధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే.. అడుగంటుతుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటుతుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్ హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ

# మూడు పదులు దాటాయా !



మూడు పదుల్లోకి అడుగుపెడితే చాలు.. చాలామంది మహిళలకు జీవితంపై బోలెడు సందేహాలూ, భయాలూ మొదలవుతుంటాయి. అయితే, తమని తాము తెలుసుకోవడానికీ, భవిష్యత్తు ప్రయాణాన్ని మరింత ఆనందంగా గడపడానికీ ఇదే మంచి సమయం అంటారు మానసిక నిపుణులు.

**మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి:** 30లోకి వచ్చారో లేదో జీవితమంతా చూసేశామన్నంత నిరాశ కొందరిలో కనిపిస్తుంది. బరువు పెరగడం, వయసుతో పాటు వచ్చే హార్మోన్ల సమస్యలు, ఇతరత్రా ఆసక్తులను కోల్పోవడం వంటివెన్నో దీనికి కారణం. అలాగని ఇతరులూ అదే దృష్టితో చూస్తున్నారని అనుకోవద్దు. భవిష్యత్తు సంతోషంగా సాగిపోవాలంటే..మిమ్మల్ని మీరు ప్రేమించుకోవాలి. అందుకు ఇదే మంచి సమయం మరి.

**అభిరుచులు అలవరుచుకోండి :** యవ్వనంలో ఏదో సాధించాలన్న తపన. కారణాలేవైనా.. అప్పుడది చేయలేకపోయి ఉండొచ్చు. మూడు పదులు దాటేసరికి వ్యక్తిగతంగానే కాదు, వృత్తినైపుణ్యంలోనూ మంచి స్థాయిలోనే ఉంటాం. కాబట్టి.. తీరిక చేసుకుని మరీ మీదైన అభిరుచిని పెంచుకోవడానికి ప్రయత్నించండి. సంగీతం వినడం, నేర్చుకోవడం, పుస్తకం చదవడం, రాయడం.. ఏదైనా కావొచ్చు. లేదంటే ఒకప్పుడెప్పుడో మిమ్మల్ని ఆకట్టుకునన అంశాలేవైనా ఉంటే వాటిపై పట్టు చేజిక్కించుకుంటే మానసిక సంతృప్తి మిగులుతుంది.

**ఆరోగ్యమూ ముఖ్యమే:** భవిష్యత్తులో ఎముకలు గుల్లబారకుండా కాల్షియంతో గట్టిపడేలా చేయా ల్సిందీ ఇప్పుడే కాబట్టి ఆరునెలలు లేదా ఏడాదికో వైద్య పరీక్షలు చేయించుకోండి. ఏ మాత్రం అనుమానం వచ్చినా నిర్ధరించుకోండి. బరువు మీద ఓ కన్నేసి ఉంచండి. వ్యాయామం మీద దృష్టిపెట్టండి.

# ఉల్లిపొట్టుతోఆరోగ్యం..

**ఇంట్లోవంటచేసేటప్పుడుకచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

◆ కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.

◆. చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు. ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది.

ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు.

# ప్రకృతి

**భూమిరాపోనలో వాయుః ఖం మనోబుద్ధిరేవచ ! అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా !!**

ఇది భగవద్గీత ఏడవ అధ్యాయములోని నాలుగవ శ్లోకం. దీని అర్థం భూమి నీరు, అగ్ని, వాయువు ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగా కలదు దీన్ని అపరా ప్రకృతి అని లేక జడ ప్రకృతి అని అంటారు. ఇది కాక ఈ సంపూర్ణ జగత్తును ధరించునట్టి మరొక ప్రకృతి కలదు అదేయేనా జీవరూప 'పరాప్రకృతి' లే చేతన ప్రకృతి అని తెలిసికో అని శ్రీకృష్ణుడు తదుపరి శ్లోకంలో అర్జుననకు చెబుతాడు. అంటే దేవడిని ఒక నాణెంగా భావిస్తే దాని ఒక వైపు అపరా ప్రకృతి, మరొక్కవైపు పరా ప్రకృతి అపరాప్రకృతిలో భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము ఉన్నాయి. అవి ఉన్నట్లు అందరూ అంగీకరిస్తారు. అంటే దైవం ఉన్నట్టు అందరూ అంగీకరిసూనతన్నట్లే కదా? ఇక రెండవ వైపు అంటే దైవం కున్న పరాప్రకృతిని కొందరు అంగీకరింపకపోవచ్చు. అంత మాత్రాన వారు నాసికులవుతారా? తమకు తాము నాసికులుగా వారు పేర్కొనవచ్చు, కానీ దైవానికి ఉండే రెండు వైపులనూ చూసినవారు వారిని నాస్తికులుగా పేర్కొని వారిని అవహేళన చేయవచ్చా? దైవానికున్న మరోవైపుని కూడా వారు గ్రహించే విధంగా కృషి చేయాలి. భగవద్గీతా సారాన్ని గ్రోలినవారంతా ప్రతి దాన్ని గుడ్డిగా నమ్మటం కన్నా నాస్తికులుగా ఉండటమే మంచిదంటాడు. ప్రపంచ ప్రఖ్యాత హిందూ ప్రబోధకుడు స్వామి వివేకానంత. నాస్తికులపట్ల ఎంతో ఉదారంగా వనయవహరించి ప్రేమను పంచాడు భగవాన్ సత్యసాయి. దేవుడున్నాడని నమ్మే వారిలో ఎంతరో మోసగాళ్ళున్నారు. దేవడు లేడనే నాస్తికుల్లో ఎందరో పరోపకార పరాయణులున్నారు. హేతువాదులు, నాస్తికులు, ఆస్తికులు ఎవరైతే నేమి? అందరూ భగవంతుని పిల్లలే మేము ఆసికులం అంటూ ఇతరులను మోసగిస్తున్న వారిని ఆయన ప్రేమించాడు. మేము నాస్తికులం అంటూ పరోపకారం చేస్తున్న వారిని ఆయన శిక్షించడు. ఎవరి కర్మకు తగిన ఫలం వారికిస్తాడు.



**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# మేలు చేసే మునగాకు !

**మునగాకు తింటే ఎముకలు బలంగా మారతాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. ఇలా ఈ ఆకు వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయంటూన్నరు నిపుణులు.**



◆ మునగాకులో బీటా కెరొటిన్ దండిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని కపాడుతుంది.

◆. ఈ ఆకుల నుంచి ఇనుము పుష్కలంగా లభిస్తుంది. కూర, పప్పు, వేపుడు, పొడి.. ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే రక్తహీనత సమస్య ఎదురుకాదు.

◆. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం ఇందులో అధికంగా ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం అందుతుంది. దీనినన పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు తలెత్తవు.

◆. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా చూస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే ఔషదగుణాలుంటాయి.


◆. దీనిలోని పీచు ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. అంతేకాదు బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ ఆహారంలో దీన్ని చేర్చుకోవచ్చు.

◆ ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా రక్తపోటును తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయులను క్రమబద్ధీకరిస్తుంది. మధుమేహులు ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్య తగ్గుతుంది.

◆. మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను బయటకు పంపించి రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.

# ఐపిఎల్‌కు స్టార్ ప్లేయర్లు నో

## ఇంటర్నేషనల్‌లో పేరున్నా దూరం



**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్స్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒకటిగా పేరొందింది. 2008లో ప్రారంభమైన ఐపీఎల్ శరవేగంగా అభివృద్ధి చెంది ప్రస్తుతం 17వ సీజన్‌లోకి చేరుకోబోతోంది. ఇప్పటి వరకూ ఈ లీగ్‌లో పలువురు స్టార్ పేలయర్లు పాల్గొన్నారు. భారత్‌తో పాటు, విదేశాలకు చెందిన లెజండరీ క్రికెటర్లు చాలా మంది ఐపీఎల్ ఆడారు. వాస్తవానికి ఐపీఎల్ ఛాన్స్ కోసం అత్యధిక మంది క్రికెటర్లు ఎదురు చూస్తుంటారు. కేవలం రెండు నెలల క్రికెట్‌తో ఈ స్థాయి సంపాదన మరెక్కడా లభించదు. అయితే ఇప్పటికీ కొంత మంది స్టార్ క్రికెటర్లు ఐపీఎల్‌కు దూరంగా ఉంటున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లో గొప్ప పేరు సంపాదించినా ఐపీఎల్ మ్యాచ్‌ల్లో మాత్రం ఆడకపోవడం విశేషం. అటువంటి ఆటగాళ్ల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటే జేమ్స్ అండర్సన్ ఆల్ టైమ్ స్వింగ్ బౌలర్లలో ఒకడు. టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన మొట్ట మొదటి పేసర్. అలాగే ఫిట్‌నెస్‌కు మారుపేరైన అండర్సన్ ఇప్పటికీ 40 ఏళ్ల వయస్సులోనూ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్-ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కూడా ఆడాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ స్టార్‌గా పేరున్న ఈ ఆటగాడు ఇప్పటి వరకూ ఒక్క ఇండియన ప్రీమియర్ లీగ్‌లో కూడా ఆడలేదు. ఇక ప్రిన్స్ ఆఫ్ ట్రినిడాడ్ గా గుర్తింపు పొందిన బ్రియాన్ లారా ఆల్ టైమ్ అత్యుత్తమ బ్యాటర్‌లలో ఒకడు. లారా తన కెరీర్‌లో 400కు పైగా టెస్టులు, వన్డేలు వంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ ఫ్రాంచైజీకి హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. కానీ లారా ఏ సీజన్‌లోనూ పేలయర్‌గా ఐపీఎల్‌లో మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లాండ్ టాప్ క్లాస్ పేసర్ స్టువర్ట్ బ్రాండ్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్. టెస్టు క్రికెట్‌లో సుదీర్ఘకాలం రాణించాడు. ఇంగ్లాండ్ టీ 20 టీమ్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. 56 టీ 20లు ఆడిన బ్రాండ్, 4/24 అత్యుత్తమ గణాంకాలతో మొత్తం 65 వికెట్లు పడగొట్టాడు. అయితే బ్రాడ్ 2011లో పంజాబ్ కింగ్స్ ఫ్రాంఛైజీలో భాగంగా ఉన్నా, ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అలాగే బంగ్లాదేశ్‌కు చెందిన అత్యుత్తమ క్రికెటర్లలో ముష్ఫికర్ రహీమ్ ఒకడు. రహీమ్ హిట్టర్, బెస్ట్ వికెట్ కీపర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ టీ 20 ఫార్మాట్ అతనికి పెద్దగా కలిసి రాలేదు. 102 అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌లు ఆడిన రహీమ్, 19.23 యావరేజ్‌తో 1,500 పరుగులు చేశాడు. ఐపీఎల్ వేలంలో ఉన్నా రహీమ్‌ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయ లేదు. దీంతో రహీమ్‌కు ఐపీఎల్ బరిలోకి దిగే ఛాన్స్ రాలేదు. కాగా బాంగ్లాదేశ్ డాషింగ్ లెఫ్ట్ హ్యాండర్, ఓపెనర్ తమీమ్ ఇక్బాల్‌కి ప్రపంచ క్రికెట్‌లో మంచి గుర్తింపు ఉంది. టెస్టు మ్యాచ్‌లో లార్డ్స్‌లో సెంచరీ సాధించిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా రికార్డు సాధించాడు. అంతేకాకుండా 78 ఇంటర్నేషనల్ టీ 20 మ్యాచ్‌లు ఆడాడు. 24.08 యావరేజ్‌తో 1,758 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ కూడా ఉన్నాయి.

# ఐపిఎల్ తొలి విడత మ్యాచ్‌లు ఎక్కడంటే




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024, 17వ సీజనుకు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ తొలి విడత ఏ ఏ జట్ల మధ్య, ఎక్కడెక్క మ్యాచ్‌లు జరుగుతాయనేది తెలుసుకుంటే..

1) మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య చెన్నైలో రాత్రి 7.30 గంటలకు,
2) మార్చి 23న పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు ఢిల్లీ క్యాపిటల్ (డిసి) మధ్య మొహాలీలో మధ్యాహ్నం 3.30 గంటలకు,
3) మార్చి 23న కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు మధ్య కోల్‌కతాలో రాత్రి 7.30 గంటలకు,
4) మార్చి 24న రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జి)కు మధ్య జైపూర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు,
5) మార్చి 24న గుజరాత్ టైటాన్స్ (జిటి)కు ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు మధ్య అహ్మదాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
6) మార్చి 25న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబి)కు పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) మధ్య రాత్రి 7.30 గంటలకు,
7) మార్చి 26న చెన్నై సూపర్ కింగ్స్‌కు (సిఎస్‌కె)కు గుజరాత్ టైటాన్స్ (జిటి)కి మధ్య చెన్నైలో రాత్రి 7.30 గంటలకు,
8) మార్చి 27న సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు మధ్య హైదరాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
9) మార్చి 28న రాజస్తాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి) మధ్య రాత్రి 7.30 గంటలకు,
10) మార్చి 29న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ)కు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు మధ్య బెంగుళూరులో రాత్రి 7.30 గంటలకు,
11) మార్చి 30న లక్నో సూపర్ జెంట్స్ (ఎల్‌ఎస్‌జి)కు పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు మధ్య లక్నోలో రాత్రి 7.30 గంటలకు,
12) మార్చి 31న గుజరాత్ టైటాన్స్ (జిటి)కు సన్ రైజర్స్ హెదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు మధ్య అహ్మదాబాద్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు,
13) మార్చి 31న ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు చెన్నై సూర్ కింగ్స్ (సిఎస్‌కె)కు మధ్య విశాఖపట్నంలో రాత్రి 7.30 గంటలకు,
14) ఎప్రిల్ 1న ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు మధ్య ముంబైలో రాత్రి 7.30 గంటలకు,
15) ఏప్రిల్ 2న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జి)కి మధ్య బెంగుళూరులో రాత్రి 7.30 గంటలకు,
16) ఎప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు మధ్య విశాఖపట్నంలో రాత్రి 7.30 గంటలకు,
17) ఏప్రిల్ 4న గుజరాత్ టైటాన్స్ (జిటి), పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు మధ్య అహ్మదాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
18) ఏప్రిల్ 5న సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు మధ్య హైదరాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
19) ఏప్రిల్ 6న రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్‌సిబి) కు మధ్య జైపూర్‌లో రాత్రి 7.30 గంటలకు,
20) ఏప్రిల్ 7న ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు ఢిల్లీ చాలెంజర్స్ (డిసి)కు మధ్య ముంబైలో మధ్యాహ్నం 3.30 గంటలకు,
21) ఏప్రిల్ 7న లక్నో సూపర్ జెంట్స్ )ఎల్‌ఎస్‌జె)కు గుజరాత్ టైటాన్స్‌కు (జిటి) మధ్య లక్నోలో రాత్రి 7.30 గంటలకు మ్యాచ్‌లు జరగనున్నాయి.

# భారత్‌లోనే ఐపిఎల్ రెండో విడత మ్యాచ్‌లు

## స్పష్టత ఇచ్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ అరుణ్




**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ ప్లేస్ యదావిధిగానే భారత్‌లో జరుగుతుందని ఐపీఎల్ స్పష్టం చేసింది. సాధారణ ఎన్నికల నేపధ్యంలో టోర్నీ రెండో విడత నిర్వహణ విషయంలో దుబాయ్‌కు మార్చే అవకాశాలు ఉన్నాయనే దానిపై ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్పందించారు. అందులో నిజం లేదంటూ తోసిపుచ్చారు. మ్యాచ్ ల జరిగే వేదికలో ఎటువంటి మార్పులు లేదని, దీనికి సంబం ధించిన మిగిలిన షెడ్యూల్‌ను కూడా త్వరలోనే విడుదల చేస్తామని తెలి పారు. అయితే గతంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) 2009, 2014 సంవత్సరాల్లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో టోర్నీని దక్షిణాఫ్రికా, దుబాయ్‌లో నిర్వహించింది. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం పూర్తి టోర్నీని విజయవంతంగా భారత్‌లోనే జరిగాయి. మరోవైపు ఇదే విష యంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషా కూడా స్పందించారు. ఐపీఎల్ రెండో దశ మ్యాచ్‌లను కూడా భారత్‌లోనే జరగనున్నట్లు తేల్చిచె ప్పారు. ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్-2014సీజన్17కు సంబంధించి మొ త్తంమ్యాచ్‌లన్నీ ఇండియాలోనే జరుగుతా యనితెలియచేశారు. ఎన్నికలు జరుగుతు న్నాటోర్నీ నిర్వహణకు ఎటువంటి సమ స్యలు, ఇబ్బందులులేవని, ఈ నేపథ్యం లో విదేశాల్లో నిర్వహించే ఆలోచన ఏదీ లేదని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే తొలి షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 22 నుండి ఈ ప్రతిష్టాత్మక లీగ్ ప్రారంభం కానుంది. అప్పటి నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ ఐపీఎల్ 17వ సీజన్ తొలి విడత టోర్నీ జరగనుంది. చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మధ్య చెన్నైలోని చెపాక్ స్టేడియంలో తొలి మ్యాచ్ జరగనుంది. ఇందులో నాలుగు డబుల్ హెడర్ మ్యాచ్‌లు ఉన్నాయి.



## వాకింగ్‌లో భారత్ అథ్లెటిక్‌కు

# ఒలింపిక్స్‌కు బెర్త్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** అథ్లెటిక్స్‌లో భారత్ ఖాతాలో మరో ఒలింపిక్స్ బెర్తు చేరింది. యువ వాకర్ రామ్ బబూ ప్యారిస్ ఒలింపిక్స్-2024లో బెర్తు దక్కించుకున్నాడు. స్లొవేకియాలో జరిగిన 20 కిలోమీటర్ల రేసు క్వాలిఫికేషన్‌లో రామ్ అత్యుత్తమ టైమింగ్ నమోదు చేశాడు. రామ్ 1:20:00 సమయంలో ఫినిషింగ్ లైన్ చేరుకుని విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. ఈ పోటీలో ఫెరూకు చెందిన సీజర్ రోడ్రిగ్స్, ఈక్వెడార్ అథ్లెట్ బ్రియాన్ పింటాడోలు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. కాగా పేద కుటుంబానికి చెందిన రామ్ చైనాలో గత ఏడాది జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకంతో మెరిశాడు. 35 కిలోమీటరన నడకలో 1:20:10 టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కంచు మోత మోగించాడు. ఈ పోటీల్లో పతకం గెలిచిన మొదటి ఒక భారత్ అథ్లెట్‌గా రామ్ చరిత్ర సృష్టించాడు. మొదట్లో మారథాన్ రన్నర్ అయిన రామ్ 10 వేల, 5 వేల పరుగుల్లో పాల్గొన్నాడు. అయితే కాళ్ల నొప్పుల కారణంగా స్థానిక కోచ్ ప్రమోద్ యాదవ్ సలహాతో వాకర్‌గా మారాడు. ఇక మహిళ విభాగంలో ప్రియాంక గోస్వామి ఒక్కరే క్వాడ్రెన్నియల్ క్వాలిఫై అయింది. అయితే వ్యక్తి గత ట్రాక్ పోటీలకు ముగ్గురిని మాత్రమే ఒలింపిక్స్‌కు పంపాల్సి ఉంటుంది. దాంతో ఎవరిని ఎంపిక చేయాలనేది భారత అథ్లెటిక్ సమాఖ్య (ఎఎఫ్ఐ) నిర్ణయించనుంది. ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే అథ్లెట్ల తుది జాబితాను జూన్‌లో ప్రకటిస్తామని చీఫ్ అథ్లెటిక్స్ కోచ్ రాధాకృష్ణన్ నాయర్ వెల్లడించాడు.

# పసిడిపై పెట్టుబడులు లాభాలే..

**న్యూఢిల్లీ, మార్చి 17:** బంగారంరేటు అంతకంతకూ పెరుగుతూనే ఉంది. సాధారణంగా మార్కెట్లో ఏదైనా రేటు పెరిగితే దాని డిమాండ్ తగ్గుతూ వస్తుంది. అయితే ఒక్క బంగారం విషయంలో మాత్రమే దీనికి విరుద్ధంగా ఉంటుంది. రేటు ఎంత పెరుగుతున్నా డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అందుకు ప్రధాన కారణంగా ఏటేటా గోల్డ్ రేట్లు సరి కొత్త గరిష్టాలను తాకడమే. ఇందులో ఇన్వెస్ట్ చేయ డం ద్వారా లాభాలే తప్ప ఎలాంటి నష్టాలు ఉండ వనే అంచనాకు ప్రజలు వచ్చారు. బంగారం ధరలు




గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 10 గ్రాములకు బంగా రం రూ.67వేలను క్రాస్ చేసింది. గత యేడాదిలో దేశీయంగా బంగారం ధరలు 15శాతం పెరిగాయి. ఇక రెండు, మూడేళ్లలో వరుసగా 25శాతం నుంచి 45శాతం వరకూ పెరిగాయి. ఐదేళ్ల కాలానికి దేశీయ మార్కెట్‌లో బంగారం ధర రెండింతలు పెరిగింది. కనుక బంగారంలో పెట్టుబడి పెట్టడం అనేది ద్రవ్యో ల్బణానికి వ్యతి రేకంగా తీసుకునే రక్షణగా భావించ వచ్చు. ప్రపంచ రాజకీయ, ఆర్థికఅనిశ్చితికి నిరోధంగా కూడా పనిచేస్తుంది. చాలామంది బంగారంపై పెట్టుబ డులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నారు. బంగారంపై పెట్టుబడిపెట్టడం అనేది దీర్ఘకాలంలో ఎక్కువ ప్రయో జనాలను కలుగజేస్తుంది. బంగారంధరలలో ప్రస్తుత అస్థిరతను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడిదారులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. దానిని పోర్ట్‌ఫోలియో డైవర్సి ఫైయర్‌గా పరిగణించాలి. పోర్ట్ ఫోలియోలో 10శాతం నుంచి 15శాతం కేటా యింపును ఉంచడం మార్కెట్ల హెచ్చుతగ్గులను అధిగమించడానికి సహాయపడుతుం ది. యుఎస్ ఆర్థిక విధానం, ఫెడ్‌పై స్పష్టత వెలువడే వరకు భవిష్యత్తులో ధరలలో అస్థిరతను కొనసాగు తుందని భావించవచ్చు. సాధారణంగా బంగారంపై పెట్టుబడులు అంటే భౌతిక బంగారం కొనడం, గోల్డ్ కాయిన్లు కొనడం, గోల్డ్ బాండ్లు తీసుకోవడం, డిజి టల్ గోల్డ్ కొనడం, గోల్ప్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ వంటివి ఎక్కువగా కనిపిస్తాయి. బంగారం కోసం పెట్టుబడి పెట్టడానికి గోల్డ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఇటిఎఫ్)లు అనుకూలంగా ఉం టాయి. పెట్టుబడిదారులు వీటికోసం అన్వేషించాలి. ఇవి 24 క్యారెట్ ఫిజికల్ గోల్డ్ స్కీమ్‌ల ద్వారా మద్దతునిచ్చే ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్. ట్రాకిం గ్ లోపాలకు లోబడి ఫిజి కల్ గోల్డ్‌పై నిజమైన రాబడిపై రిటర్న్‌లు బెంచ్ మార్క్ చేయబడతాయి. గోల్డ్ ఇటిఎఫ్‌ల ద్వారా ఫిబ్రవరిలో రూ.997 కోట్లు పెట్టుబడులుగా వచ్చినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈక్విటీ మార్కెట్లు ఖరీదైనవి కావడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వివిధ మార్గా ల వైపు మళ్లించడం అనివార్య మవుతోంది. ఈ నేపథ్యంలో పారదర్శకత, లిక్విడిటీ, స్టోరేజ్ ఛార్జీలు లేకపోవడం వంటి కారణా లతో గోల్డ్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం మంచిది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి చివరి విడతగా ఫిబ్రవరి 16న ముగిసిన సావరీన్ గోల్డ్ బాండ్లకు సంబంధించి ప్రాథమికవివరాలను తెలుసుకోవాలి. ఈ బాండ్లు తగ్గింపుతో అందు బాటులో ఉంటే పెట్టుబడిదారులు వాటిని సెకండరీ మార్కెట్ నుంచి కొనుగోలుచేయవచ్చు. సెకండరీ మార్కెట్‌లో ఈబాండ్ల కోసం పోటీ తక్కువగా ఉంది. దీంతో కొను గోలుదారలు తక్కువగా ఉన్నందున విక్రేతలు వాటిని తక్కువ ధరకు అందిస్తారు. ఎస్‌జిబిలలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

# ఫ్రీలాన్స్ ఉపాధిపై మహిళల క్రేజ్

**ముంబై, మార్చి 17:** దేశవ్యాప్తంగా మహిళలకు ఉద్యో గావకాశాలు గణనీయంగా పెరుగుతు న్నాయి. ముఖ్యంగా ఖాళీసమయాన్ని వృధా చేయకుండా ఫ్రీలాన్స్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న మహిళల సంఖ్య గడించిన యేడాది కాలంలో భారీగా పెరిగిందని ఓ నివేదిక తెలిపింది. ప్రముఖటాలెంట్ ప్లాట్ ఫామ్ ఫౌండ్ఇట్ డేటా ప్రకారం, గతేడాది కంటే 2024, ఫిబ్రవరిలోమహిళలకు ఉద్యోగావకాశాలు 56శాతం పెరిగాయి. అంతేకాకుండా ఫ్రీలాన్స్ ఉద్యోగాలను ఎంచుకుంటున్న మహిళ లు కూడా గతేడాది కంటే రెండింతలు పెరిగి 8శాతానికి చేరాయి.



మిగిలినరంగాలతో పోలిస్తే 36శాతం ఉద్యోగుల తో మహిళలకు ఎక్కువ అవకాశాలను ఐటి రంగం అందిస్తోంది. ఇది ఈ రంగంలో మారు తున్న పనివిధానం, అందరికీ సమానావకా శాలు లభిస్తున్న ధోరణిని సూచిస్తుందని ఫౌండ్ఇట్అభిప్రాయపడింది. ఐటి తర్వాత రిక్రూట్‌మెంట్ రంగమో 24శాతం అవకాశాలను అందిపుచ్చుకున్నారు. అనంతరం బిఎఫ్ఎస్ఐ రంగంలో 23 శాతం మహిళలు ఉన్నారు. భారీ యంత్రాలతో పని కారణంతో ఇంజినీరింగ్, ఉత్పత్తి విభాగాల్లో మహిళ లకు అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. అయినప్పటికీ, ఈ రంగం లో మహిళా ఉద్యోగుల సంఖ్య ఆరు రెట్లు పెరిగింది. ఇందులో అత్యధికంగా ఈవీ, ఆటో మొబైల్ పరిశ్రమలో అవకాశాలు లభించినట్లు తెలుస్తోంది. కొన్నిరకాల ఉద్యోగాల కోసం మహిళ లను తీసుకునేందుకు వీలుగా కంపెనీలు అవకాశాలను కల్పిస్తున్నాయి. అందులో ఐటి ప్రొఫెషనల్స్ ఉద్యోగాలకు 25శాతం, హెచ్‌ఆర్ 18శాతం, సేల్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ 12శాతం, మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ 10శాతంవంటి ఉద్యోగాల్లో మహిళలు పెరిగారు. ఇదే సమయం లో కస్టమర్ సర్వీస్, బిపిఒల నియామకాల్లో మహిళలకు అవకా శాలు 10శాతం తగ్గాయి. మారుతున్న మార్కెట్ డిమాండ్, ఆటోమేషన్‌కు అను గుణంగా కంపెనీలు అవసరమైన ఎక్కువ మంది మహిళా ఉద్యోగులను నియమించు కునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఫౌండ్ ఇట్ డేటా ప్రకారం, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై,పుణె వంటి మెట్రోనగరాల్లో మహిళా ఉద్యో గులకు అవకాశాలు సానుకూలంగా ఉన్నాయి. ఇది కుటుంబం కోసం అదనపు ఆదాయం సమకూర్చుకోవాలనుకునే ప్రస్తుత తరం ఆలోచనా ధోరణిని సూచిస్తుందని ఫౌండ్ఇట్ అభిప్రాయ పడింది.

## వాణిజ్యం

# పిపిఎఫ్ కస్టమర్లకు అలర్ట్..

**ముంబై, మార్చి 17:** చాలామంది వివిధ పొదుపు పథకాల్లో పొదుపు చేస్తుంటారు. అయితే ఇందులో ఎక్కువ మంది సురక్షితమైన, కచ్చిత మైన రాబడి వచ్చే పథకాల్లో పెట్టుబడి పెడ తారు. అలాంటి ప్రభుత్వ పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) ఒకటి. పిపిఎఫ్ సురక్షితమైన, కచ్చితమైన రాబడి ఇచ్చే పొదుపు పథకం. ఈ దీర్ఘకాలి పెట్టుబడి పథకంలో పెట్టు బడి పెట్టి కచ్చితమైన రాబడిపొందవచ్చు. ఈ పథకం పెద్దలకే కాకుండా పిల్లలకు కూడా ఉపయోగ పడుతుంది. పిపిఎఫ్ మెచ్యూరిటీ 15 సంవత్సరాలు. ఆ తర్వాత 5యేళ్ల చొప్పున మరో 10 సంవ త్సరాల వరకు పొడిగించుకోవచ్చు. ఈ పథకంలో పెద్దలు, పిల్లలు చేరవచ్చు. పిల్లలు అయితే సంరక్షుడితో కలిసి ఖాతా తెరవాలి. పిపిఎఫ్ ఖాతా పోస్టాఫీస్, బ్యాంకుల్లో ఓపెన్ చేయవచ్చు. నెట్ బ్యాంకింగ్‌లో కూడా పిపిఎఫ్‌ఖాతా ఓపెన్‌చేయవచ్చు. పిపిఎఫ్‌లో సంవత్సరానికి కనీసం రూ.500 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఈ రూ.లక్షా 50వేలు సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ప్రస్తుతం పిపిఎఫ్‌లో 7.1 శాతం వడ్డీ అందిస్తున్నారు. పిపిఎఫ్‌లో నెలనెలా పెట్టుబడి పెట్టొచ్చు. రెండు లేదా మూడు ఇలా ఎప్పు డైనా పెట్టుబడి పెట్టొచ్చు. ఒకే సారి కూడా పెట్టుబడిపెట్టొచ్చు. ఉదాహరణకు మీరు నెలకు రూ.12,500 చెల్లిస్తే సంవ త్సరానికి రూ.1,50,000 కడతారు. 15 సంవత్సరాల్లో 22,50,000 చెల్లిస్తారు. మీకు వడ్డీ రూ.18,18,209 కలుపుకుని మొత్తం 40,68,209 వస్తాయి.




మీరు మెచ్యూరిటీ పిరియడ్ 5 సంవత్సరాల చొప్పున 10 యేళ్లు పొడిగించుకోవచ్చు. దీంతో మీరు భారీ మొత్తాన్ని పొందవచ్చు. 15 సంవత్సరాల తర్వాత మీకు రూ.40 లక్షలు కావాలంటే రోజుకు 416 రూపాయలు పొదుపు చేస్తే చాలు. పిపిఎఫ్ ఖాతా తెరిచిన తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.500 పెట్టుబడి పెట్టాలి. లేకుంటే పిపిఎఫ్ ఖాతా ఇన్ యాక్టివ్ అవుతుంది. ఈ ఆర్థిక సంవత్స రంలో మీరు ఒక్క రూపాయి కూడా పిపిఎఫ్‌లో పొదుపు చేయకుంటే, వెంటనే చేయండి. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31లోపు మీరు పిపిఎఫ్‌లో ఖాతాలో కనీసం 500 రూపాయలు జమ చేయకపోతే మీ ఖాతా ఇన్ యాక్టివ్ అవుతుంది సుమా.

# రూ.26 లక్షల కోట్లకు భారత్ హెల్త్‌కేర్ మార్కెట్

**ముంబై, మార్చి 17:** మొత్తంభారత ఆరోగ్య సంరక్షణ మార్కెట్ 2028 నాటికి 320 బిలియన్ డాలర్ల అంటే రూ.26.51 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఒక నివేదిక పేర్కొంది. ఇంతకుముం దు దేశీయ ఆరోగ్య సంరక్షణ మార్కెట్ 2023లో 180 బిలి యన్ డాలర్లు అంటే రూ.14.91 లక్షల కోట్లుగా నమోదైంది. అలాగే ఫార్మా సేవలు, సాంకేతికతతో నడిచే భారత్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మార్కెట్ 2028 నాటికి 60 బిలియన్ డాలర్ల అంటే రూ.4.97 లక్షల కోట్లకు చేరుతుందని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం 30 బిలియన్ డాలర్ల విలువ కలిగిన హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మొత్తం మార్కెట్‌లో 15శాతం వాటాలను కలిగి ఉంది. హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మార్కెట్‌లో ఎక్కువగా ఫార్మాసేవలు, హెల్త్‌టెక్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16 బిలియన్ డాలర్ల విలువ కలిగిన భారతీయ ఫార్మా సేవల మార్కెట్, ఎగుమతుల ద్వారా 85-90 శాతం ఆదాయాన్ని చూసిందని నివేదిక తెలిపింది. హెల్త్‌టెక్ మార్కెట్ మూడేళ్ల వ్యవధిలో రెండింతలు పెరిగి 2023లో 7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ వ్యాక్సిన్ డిమాండ్‌లో దాదాపు 60శాతానికి తీర్చే వాక్సిన్ పవర్‌హౌస్‌గా భారత్ ఎగుమతుల ద్వారా గత మూడు సంవత్సరాల లో వృద్ధిని ఎక్కువగా చూసింది. దేశీయ మెడ్‌టెక్ పరిశ్రమ మొత్తం దాని ఆదాయాలలో దాదాపు 80శాతం దిగుమతుల



నుంచి వచ్చాయి. హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ ల్యాండ్‌స్కేప్ గొప్ప పరి వర్తనను ఎదుర్కొంటోంది. క్వాలిటీ,ఆవిష్కరణలో భారత్ ప్రపం చ వేదికపై తనదైన ముద్రవేస్తోందని ఆ నివేదిక పేర్కొంది.

# బ్యాంకు లాకర్లకు భారీ డిమాండ్..

**న్యూఢిల్లీ, మార్చి 17:** విలువైన వస్తువులు, డాక్యు మెంట్ల వంటివి భద్రపరచుకునేందుకు ఉపయోగ పడేవి బ్యాంకులాకర్లు. వీటిల్లో భద్రత,సౌకర్యం ఉంటు డడంతో ఇటీవలకాలంలో ఎక్కువశాతం మంది ప్రజలు వీటిని వినియోగించుకుంటున్నారు. దీంతో బ్యాంకులు కూడా పెద్దఎత్తున లాకర్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ఇదేపరిస్థితి ఉంది. ఈ క్రమంలో మనదేశంలో బ్యాంకు లాకర్ల లభ్యత తగ్గిపోతోందని ప్రముఖ లాకర్ల స్టార్టప్ ఆర్మ్ ఓ నివేదికను అందించింది. దేశంలో డిమాండ్‌కు అనుగుణంగా లాకర్ల లభ్యత లేదని ఆ నివేదిక స్పష్టం చేసింది. దీనిపై దృష్టి సారించాల్సి న అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి భారతీయ నగరాల్లో సేఫ్ డిపా జిట్ స్టోరేజీ లాకర్లు అవసరమయ్యే ఆరు కోట్ల మంది సంపన్న భారతీయులు ఉంటారని ఆర్మ్ అంచనా వేసింది. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా 60 లక్షల బ్యాంకు లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈవిధంగా, లాకర్ల డిమాండ్, లాకర్ల లభ్యత మధ్య అంతరం సుమారు 5.4కోట్లు ఉంటుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రచురించిన వివిధ నివేదికల నుంచి అనేక మంది బ్యాంకింగ్ అధికారులతో మాట్లాడిన తర్వాత కమిషన్ చేసిన నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. ఆర్మ్ నివేదిక ప్రకారం, అధిక సాంద్రత కలిగిన పట్ట సమూహాలలో డిమాండ్-సరఫరా అంతరం పెరుగుతోంది. ఇక్కడ బ్యాంకులు స్థలం కొరత, అధిక అద్దెలను ఎదుర్కొంటాయి. భారతీయ కుటుంబాలు దాదాపు 22వేల నుంచి 25వేల టన్నుల బంగారాన్ని కలిగి ఉంటాయని అంచనా. దీనికి పూర్తి భిన్నంగా దేశం లో ప్రభుత్వ, ప్రైవేట్‌బ్యాంకుల నుంచి 60లక్షల లాకర్లు మాత్రమే ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్మ్ సహ వ్యవ స్థాపకుడు గణేష్ బాలకృష్ణన్ మాట్లాడుతూ లాకర్ల డిమాండ్, సరఫరా మధ్య అంతరం చాలా ఎక్కువ ఉందన్నారు. భారతీయుల కొనుగోలు శక్తి పెరిగే కొద్దీ ఈ అంతరం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్న ట్లు చెప్పారు. దేశంలో అందుబాటులో ఉండే సురక్షిత మైన, సౌకర్యవంతమైన లాకర్ల తక్షణ అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. భారతీయ కుటుంబాలు తమ ఆస్తులలో 10-15 శాతానికి ఆభరణాల రూపంలో లేదా పెట్టుబడిగా దానికి కేటాయిస్తాయి. అయితే కొంత మందికి మాత్రమే బ్యాంకు లాకర్లు అందుబాటులో



ఉన్నాయి. తద్వారా వారు దొంగతనాలు, చోరీలు, మోసాలకు గురయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబు తున్నారు. బ్యాంకు లాకర్లను యాక్సెస్ చేస్తున్నప్పుడు ప్రధాన ఆందోళన లాకర్లలో భద్రతా ఉల్లంఘనలు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.